ప్రతినిత్యం తాజా సమాచారంతో నిజాలు నిగ్గుతేలుస్తూ సమకాలిన అంశాలను విశ్లేషణతో ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
ADVERSITING HERE
ప్రకటనలకు(అడ్వర్టైస్‌మెంట్స్ ) కొరకు సంప్రదించండి.
Publisher & Editior:9391690609,office:7893003409
aksharamtsnews@gmail.com https://www.facebook.com/aksharamnewspaper/ https://epaper.aksharamtelugudaily.com/

www.aksharamtelugudaily.com
సుఫల
# అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
శుక్రవారం 3 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా
పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 227 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ
CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## శ్రీహరికోటకు 'స్కైరూట్' రాకెట్



16లో

# రాబందులా కాంగ్రెస్..
# రైతుబంధు ఇచ్చిందా?



-మా పదేండ్ల పాలన మీ కండ్ల ముందే కనిపిస్తున్నది
-50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో పైరవీకారులదే రాజ్యం
-మళ్లీ చాన్స్ ఇస్తే.. పంటికి అంటకుండ మింగుతరు
-రాహుల్‌గాంధీకి ఎద్దు ఎరుకా? ఎవుసం ఎరుకా?
-రేవంత్‌రెడ్డికి రైతులు భిక్షగాళ్లలా కనిపిస్తున్నరు
-25వేల కోట్ల నష్టం వచ్చినా మోటర్లకు మీటర్లు పెట్టలే
-నీటి తీరువా లేదు.. నీళ్లు, కరెంటు ఫ్రీగా ఇస్తున్నాం
-4వేల తండాలు, గూడాలను పంచాయతీలుగా చేశాం
-ఏ పార్టీ గెలిస్తే లాభమో గ్రామాల్లో కచ్చితంగా చర్చించాలె
-బీఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించాలి: సీఎం కేసీఆర్

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
ప్రధాని నరేంద్రమోదీకి ప్రైవేటీకరణ పిచ్చిలేసింది. కరెంటు ప్రైవేటీకరణ పేరుతో ప్రతి మోటర్ దగ్గర మీటరు పెట్టి ముక్కుపిండి బిల్లులు వసూలు చేయాలని ఒత్తిడి చేసిండు. మీటర్లు పెట్టాలి.. లేకుంటే మీ పైసలు కట్ చేస్తమని బెదిరిచ్చిండు. అయినాసరే నా తల తెగిపడినా మీటర్లు పెట్టనని స్పష్టంగా చెప్పిన. దీంతో రాష్ట్రానికి ఏటా ఐదువేల కోట్ల చొప్పున ఐదేండ్లలో 25వేల కోట్లు కట్ చేసింద్రు. అయినా మోటర్లకు మీటర్లు పెట్టలె.
బీఆర్ఎస్ పార్టీ పుట్టిందే తెలంగాణ హక్కుల రక్షణకోసమని, పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించి, అన్ని వర్గాలను కలుపుకుంటూ కష్టపడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ ఉద్ఘాటించారు. బీఆర్ఎస్ పార్టీతోనే రాష్ట్రంలో సుస్థిరాభివృద్ధి సాధ్యమని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రాబందులు తప్ప రైతుబంధులు లేవని, 50 ఏండ్లు దేశాన్ని, రాష్ట్రాన్ని ఏలిన ఆ పార్టీ ఎక్కడైనా రైతుబంధు ఇచ్చిందా? అని ప్రశ్నించారు. పొరపాటున ఆ పార్టీ గెలిస్తే కైలాసం ఆటలో పెద్దపాము మింగినట్టే అవుతుందని హెచ్చరించారు. కరెంటు, నీళ్లు ఏవీ ఉండవని, పైరవీకార్ల రాజ్యమొస్తుందని అన్నారు., పార్టీల చరిత్రను చూసి, ఆలోచించి, చర్చించి ఓటు వేయాలని ప్రజలకు సూచించారు. నిర్మల్, బాల్కొండ, ధర్మపురి నియోజకవర్గాల్లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్ నేతల వ్యాఖ్యలపై నిప్పులు చెరిగారు. ప్రజాస్వామ్యంలో

మిగతా 2లో..





## ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

-రాబోయే ఐదేండ్లలో 5వేల మంది ఎస్టీ ఆంత్రప్రెన్యూర్స్ రావాలి
-వారితో మరో 50 వేల మందికి ఉపాధి దొరకాలి
-'హార్లీస్' స్టార్టప్‌ను చూస్తుంటే గర్వంగా ఉంది
-సీఎంఎస్టీఈఐ సక్సెస్‌మీట్‌లో మంత్రి కేటీఆర్
-కేసీఆర్‌కు రుణపడి ఉంటాం: సత్యవతి
-ఎస్టీలను కోటీశ్వరులను చేయాలన్నదే సీఎం లక్ష్యం: సోమేశ్‌కుమార్

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
సీఎం కేసీఆర్ తెలంగాణలో తిరుగులేని పారిశ్రామిక సమాజాన్ని నిర్మించేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని ఐటీ, పరిశ్రమలశాఖల మంత్రి కే తారకరామారావు తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక సహకారంతో ఎంతోమంది ఎస్సీ, ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారని సంతోషం వ్యక్తంచేశారు.రాబోయే ఐదేండ్లలో ఎస్టీ సామాజికవర్గం నుంచి ఐదు వేలకుపైగా ఆంత్రప్రెన్యూర్స్ మార్కెట్‌లో నిలదొక్కుకోవాలని, అందుకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం ఉంటుందని చెప్పారు. ఆ ఐదు వేల మంది ద్వారా మరో 50 వేలమందికి ఉపాధి కల్పించాలని ఆకాంక్షించారు.

మిగతా 2లో..




## అజేయ భారత్.. సగర్వంగా సెమీస్‌కు

-శ్రీలంక డకౌట్
-55 పరుగులకే ఆలౌట్
-టీమ్‌ఇండియా 357/8
-సెమీఫైనల్లో రోహిత్ సేన
-302 పరుగులతో లంక చిత్తు
-మెరిసిన గిల్, కోహ్లీ, శ్రేయస్
-నిప్పులు చెరిగిన షమీ, సిరాజ్
-సాత్ సితారా సెమీస్ హమారా
-టీమ్‌ఇండియా ఏడో విజయం

వన్డే ప్రపంచకప్‌లో భారత్ జైత్ర యాత్ర కొనసాగుతున్నది. పరాజయమన్నది లేకుండా ప్రత్యర్థుల పనిపడుతూ సగ్వరంగా సెమీస్‌కు చేరింది. చరిత్రాత్మక వాంఖడే స్టేడి యంలో భారత్.. శ్రీలంకను మరో మారు చిత్తుచేసింది. గిల్, కోహ్లీ, శ్రేయస్ అయ్యర్ అర్ధసెంచరీలతో భారత్ 357 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లంకేయుల భరతం పట్టింది. షమీ, సిరాజ్, బుమ్రా నిప్పులు చెరిగిన బంతు లకు లంక బ్యాటర్లు పేక మేడలా కుప్పకూలారు. ఐదుగురు బ్యాటర్లు డకౌట్ కాగా, ఇద్దరు ఒక్క పరుగు చొప్పున చేశారు. ఫలితంగా 55 పరుగులకే చాపచుట్టేసిన లంక సెమీస్‌కు దూరమైంది.ఆహా ఏమా బ్యాటింగ్.. ఏమా బౌలింగ్! ఇది కదా సమిష్టి ప్రదర్శన అంటే..



ఇది కదా సంపూర్ణ ఆధిపత్యం అంటే! ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ జయకేతనం ఎగరేసిన టీమ్‌ఇండియా.. తాజా ప్రపంచకప్‌లో సెమీఫైనల్ చేరిన తొలి జట్టుగా నిలిచింది. బ్యాటింగ్‌లో విరాట్ కోహ్లీ, శుభ్‌మన్ గిల్ నిలకడకు శ్రేయస్ అయ్యర్ మెరుపులు తోడవడంతో టీమ్‌ఇండియా కొండంత స్కోరు చేస్తే.. బౌలింగ్‌లో మన పేసర్లు వాంఖడేను వాకాగా మారుస్తూ నిప్పులు కురిపించారు.

మిగతా 2లో..

## నేడు బీఆర్ఎస్‌లోకి
# కాసాని జ్ఞానేశ్వర్

సీఎం కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక



16లో

## బీఆర్ఎస్‌ను ఓడించడం
# ఎవరితరం కాదు



16లో

## గవర్నర్లపై న్యాయపోరాటం

సుప్రీంకోర్టును ఆశ్రయిస్తున్నవిపక్ష పాలిత రాష్ట్రాలు
తెలంగాణ బాటలో తమిళనాడు,పంజాబ్, కేరళ ప్రభుత్వాలు
బిల్లుల ఆమోదంలో గవర్నర్ల అంతులేని జాప్యంపై ఆగ్రహం



12లో

# రాబందులా కాంగ్రెస్.. రైతుబంధు ఇచ్చిందా?

75 ఏండ్ల స్వతంత్ర భారతంలో ప్రజాస్వామ్య పరిణతి ఇప్పటికీ రావాల్సిన స్థాయిలో రాలేదని సీఎం కేసీఆర్ అన్నారు. ప్రజాస్వామ్య పరిణతి సాధించిన దేశాలే అన్ని రంగాల్లో మనకన్నా ముందున్నాయని తెలిపారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులతో పాటు, వారి వెనక ఉన్న పార్టీల చరిత్రను కూడా తెలుసుకోవాలని, ఏ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే లాభం జరుగుతుందో పట్టణాలు, గ్రామాల్లో చర్చించాలని సూచించారు. ఎన్నికలు రాగానే ఆగమాగమై పార్టీల చరిత్రను మరువొద్దని హితవు పలికారు. పరిణతి చెందిన దేశాల్లో భారీ సభలు కాకుండా టీవీల్లోనే ప్రజలు చర్చలు వింటారని, మన దగ్గర ఇంకా ఉల్టా నడుస్తున్నదని అన్నారు. 'ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఉన్న ఒకే ఒక ఆయుధం ఓటు. అది వచ్చే ఐదేండ్ల తలరాతను రాస్తుంది. భవిష్యత్తును కిందమీద చేస్తుంది. కిస్మత్‌ను బదలాయిస్తది. అందుకే ఓటును సరిగా వినియోగించుకోవాలి. ఓటును అలవోకగా వేయకుండా చర్చించుకోవాలి. అప్పుడే నాయకులు కాకుండా ప్రజలు గెలుస్తారు. ప్రజల గెలుపే నిజమైన ప్రజాస్వామ్యం. అటువంటి పరిణతి రావాలి' అని సీఎం కేసీఆర్ ఆకాంక్షించారు.

'ప్రజాస్వామ్య దేశంలో ప్రజలకు ఉన్న ఒకే ఒక ఆయుధం ఓటు. అది వచ్చే ఐదేండ్ల తలరాతను రాస్తుంది. భవిష్యత్తును కిందమీద చేస్తుంది.

తెలంగాణ హక్కుల కోసమే బీఆర్ఎస్

బీఆర్ఎస్ పార్టీ చరిత్ర అంతా ప్రజలకు తెలుసుని సీఎం అన్నారు. పార్టీ పుట్టిందే తెలంగాణ ప్రజల కోసం, వారి హక్కులను కాపాడేందు కోసం, నీళ్లు, నిధులు, నియామకాలను కాపాడటం కోసమని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఎట్టి పరిస్థితుల్లోనూ నష్టం రాకుండా చూసే కాపాలదారే బీఆర్ఎస్ పార్టీ అని అభివర్ణించారు. రాష్ట్రం ఏర్పడిననాడు తలసరి ఆదాయంలో 15, 16 స్థానాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రం, నేడు వ్యవసాయం, పారిశ్రామికరంగం, ఐటీ ఎగుమతుల వృద్ధితో దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకున్నదని చెప్పారు. తలసరి విద్యుత్తు వినియోగంలో కూడా తెలంగాణ రాష్ట్రమే నంబర్-1 అని పేర్కొన్నారు. 'పక్కనే ఉన్న మహారాష్ట్రలో పానీపట్టీ పేరుతో నీటి తీరువా వసూలు చేస్తారు. ఇక్కడ మాత్రం నీటి తీరువా లేదు. నీళ్లు, కరెంటు ఉచితంగా ఇస్తున్నాం. సాగుకు పెట్టుబడి ఇస్తున్నాం. రైతుల ధాన్యం కొంటున్నాం. ధాన్యం డబ్బులు పది రోజుల్లోనే నేరుగా రైతు బ్యాంకు ఖాతాలో వేస్తున్నాం. మధ్యవర్తులు, బ్రోకర్లు ఎవరూ లేరు. రైతు చనిపోతే అతడి కుటుంబానికి రూ.5 లక్షల బీమా ఇస్తున్నాం. రైతుబంధు పథకాన్ని ఎవరూ కోరలేదు. అయినా అమల్లోకి తెచ్చాం. రెండు సార్లు రైతుల రుణమాఫీ చేశాం. ఫలితంగా రైతుల మొఖాలు తెల్లగవుతున్నాయి. రైతుల భూములకు భద్రత కల్పించేందుకు ధరణి పోర్టల్‌ను తీసుకొచ్చాం' అని వివరించారు.

అందరి ముఖాల్లో నవ్వులు చూడాలి

గూడేలను గ్రామపంచాయతీలుగా మార్చాలని గిరిజనులు ఎన్నో ఏండ్లు పోరాడినా గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని, బీఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 4 వేల తండాలను, గూడేలను పంచాయతీలుగా చేసిందని సీఎం కేసీఆర్ తెలిపారు. దీంతో గిరిజనులు స్వయంపాలన సాగిస్తున్నారని చెప్పారు. 4 లక్షల ఎకరాల భూమికి పోడు పట్టాలు పంపిణీ చేయడంతోపాటు త్రీఫేజ్ కరెంటు ఇస్తున్నామని తెలిపారు. తెలంగాణను లౌకిక రాష్ట్రంగా నిలుపుతున్నామని, కులం, మతం లేకుండా అన్ని వర్గాలను కలుపుకుని ముందుకు పోతున్నామని వివరించారు. 'చలేతో సాత్ లేకే చలో.. హయాత్ లేకే చలో.. కాయెనాత్ లేకే చలో.. సారే జమానాకో సాత్‌లేకే చలో' అనేది బీఆర్ఎస్ విధానమని పేర్కొన్నారు. అందరి ముఖాల్లో నవ్వులు చూడాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు. ముస్లింల సంక్షేమానికి కూడా పెద్దపీట వేస్తున్నామని, మైనార్టీ విద్యార్థుల కోసం 204 గురుకులాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. తాను బతికున్నంత వరకు తెలంగాణ లౌకిక రాష్ట్రంగానే ఉంటుందని భరోసా ఇచ్చారు.

దళితులకు కాంగ్రెస్ చేసిందేమీ లేదు

కాంగ్రెస్ ఏం చేసిందో యావత్ తెలంగాణ దళిత సమాజాం ఆలోచించాలని సీఎం కేసీఆర్ కోరారు. తరతరాలుగా అణచివేతకు గురై, అంటరానితనం పేరిట వివక్షతకు గురైన దళిత సమాజం కోసం 75 ఏండ్ల క్రితం నెహ్రూ కాలంలోనే దళితబంధును మొదలు పెడితే ఈ రోజు వారి పరిస్థితి ఈ విధంగా ఉండేదా? అని ప్రశ్నించారు. 'ఎంతసేపూ మిమ్మల్ని ఓటు బ్యాంకు కిందనే వాడుకున్నరు. ఈ అమ్మ బొమ్మ.. ఆ అమ్మ బొమ్మ అని మాట్లాడి లేట్ చేశారు తప్ప మీకేం చేయలే. అందుకే దేశంలోనే మొట్టమొదటిసారి దళితబంధు అనే స్కీమ్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వం పుట్టించింది. దఫదపాఫాలుగా దళిత సమాజాన్ని ఉద్ధరించాలనే లక్ష్యంతో ముందుకు పోతున్నామని గమనించాలని సీఎం కేసీఆర్ కోరారు.

గతంలో ఎంతసేపూ మిమ్మల్ని ఓటు బ్యాంకుకింద వాడుకున్నరు. ఈ అమ్మ బొమ్మ.. ఆ అమ్మ బొమ్మ అని మాట్లాడి లేట్ చేశారు తప్ప మీకేం చేయలే. అందుకే దేశంలో మొట్టమొదటిసారి దళితబంధు అనే పథకాన్ని బీఆర్ఎస్ పార్టీ పుట్టించింది.

ధర్మపురికి పూర్తిస్థాయిలో దళితబంధు

ధర్మపురి ఎమ్మెల్యేగా అక్కడి ప్రజలు కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించుకుంటే.. నియోజకవర్గం మొత్తానికి పూర్తిస్థాయిలో ఒకేసారి దళితబంధును అమలు చేస్తామని సీఎం కేసీఆర్ వెల్లడించారు. కొప్పుల ఈశ్వర్ గెలుపు ఖాయమని, 70 వేల మెజార్టీతో గెలుస్తాడని తెలిపారు. దళితుల తలరాతలను మార్చేందుకు తానే స్వయంగా ఆలోచించి దళితబంధును ప్రవేశపెట్టినట్టు చెప్పారు. సమాజంలోని ప్రతీవర్గాన్ని పైకి తీసుకురావాలనే సదుద్దేశంతో అన్ని పథకాల ఆర్థిక పరిమితులు పెంచుకుంటున్నామని వివరించారు. నిత్య శ్రామికుడిలా పనిచేసే ఈశ్వర్ గెలిస్తే ధర్మపురి మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు.

25 వేల కోట్ల నష్టం వచ్చినా మోటర్లకు మీటర్లు పెట్టలె..

60-65 ఏండ్ల కింద ఏర్పడిన పెద్దపెద్ద రాష్ట్రాలు కూడా నేడు ప్రజలకు 24 గంటల కరెంటు ఇవ్వలేకపోతున్నాయని, ఒక్క తెలంగాణలో మాత్రమే 24 గంటల కరెంటు ఇస్తున్నామని సీఎం కేసీఆర్ తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీకి ప్రైవేటీకరణ పిచ్చి పట్టుకుందని, రైల్వేలు, విమానాశ్రయాలు, ఓడరేవులు ప్రైవేటు, చివరికి కరెంటు కూడా ప్రైవేటుపరం చేస్తున్నారని ధ్వజమెత్తారు. కరెంటు ప్రైవేటీకరణ పేరుతో ప్రతి మోటర్ దగ్గర మీటరు పెట్టి ముక్కుపిండి బిల్లులు వసూలు చేయాలని ఒత్తిడి పెట్టినా వెనక్కు తగ్గలేదని తెలిపారు. తల తెగిపడినా మీటర్లు పెట్టబోనని స్పష్టం చేసినట్టు చెప్పారు. దీంతో రాష్ట్రానికి ఏటా ఐదువేల కోట్ల చొప్పున ఐదేండ్లలో రూ.25 వేల కోట్లు కట్‌చేశారని వివరించారు.

కాంగ్రెస్ పాలనలో రాబందులే, రైతుబంధు లేదు

కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు సీఎం కేసీఆర్ సూచించారు. 'ఇవాళ కాంగ్రెస్ నేతలు పెద్దపెద్ద మాటలు మాట్లాడుతున్నరు. ఆ పార్టీ దేశాన్ని, రాష్ట్రాన్ని ఏకబిగిన 50 ఏండ్లు పాలించింది. వాళ్లు ఏమి చేశారో మనం చూడలేదా? ఒక్క చాన్స్ ఇవ్వాలని ఇప్పుడు కోరుతున్నరు. ఇప్పటికే 11 చాన్స్‌లు ఇచ్చినం. ఇంకో చాన్స్ ఇస్తే ఏం చేస్తారు? పంటికంటకుండ మింగుతరా?' అని ప్రశ్నించారు. గత పదేండ్లలో బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో ఒక్క రోజు కూడా కర్ఫ్యూ లేదని, చాలా శాంతియుతంగా పాలన కొనసాగిస్తున్నామని తెలిపారు. ఇలాంటి పార్టీపై, నాయకులపై కాంగ్రెస్ నేతలు కత్తులతో దాడులు చేస్తున్నారని, దుబ్బాక అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డిపై అలాగే దాడి చేశారని, భగవంతుడి దయవల్ల ప్రాణాపాయం తప్పిందని చెప్పారు. 'రైతులకు కేసీఆర్ భిక్షం వేస్తున్నాడని పీసీసీ అధ్యక్షుడు మాట్లాడుతున్నాడు. రైతులు భిక్షగాళ్లలా కనబడుతున్నారా? రైతు పండించే పంట ఎంత? అందులో తినేదెంత? మిగిలిందంతా దేశానికే కదా ఇచ్చేది. ప్రజలకే కదా. ఈ విధంగా తిరస్కరించి మాట్లాడుతరా?' అని నిప్పులు చెరిగారు. తలకుమాసిన సన్నాసి రాసిచ్చే స్క్రిప్టు చదివే రాహుల్‌గాంధీ సైతం ధరణిని తీసి బంగాళాఖాతంలో కలుపుతామని అంటున్నారని, ఆయనకు ఎద్దు ఎరుకనా? ఎవుసం ఎరుకనా? అని మండిపడ్డారు. పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే మళ్లీ పైరవీకారులు పుట్టుకొస్తారని హెచ్చరించారు.

ఎవడో తలకుమాసిన సన్నాసి రాసిచ్చే స్క్రిప్టు చదువుతూ.. రాహుల్‌గాంధీ సైతం ధరణిని తీసి బంగాళాఖాతంలో కలుపుతామని అంటున్నాడు. ఆయనకు ఎద్దు ఎరుకా? ఎవుసం ఎరుకా? మన రైతులు ఎన్ని బాధలు పడ్డారు. ధరణితో ఆ బాధలన్నీ తీరినయ్.

ఇంద్రకరణ్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి

నిర్మల్ జిల్లాను చేసింది నేనే అయినా, ఎక్కువ తపన పడింది మాత్రం ఇంద్రకరణ్ రెడ్డి అని సీఎం కేసీఆర్ తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో మొదట ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాలను చేద్దామని నిర్ణయించామని, అయితే ఇంద్రకరణ్‌రెడ్డి పట్టుబట్టి నిర్మల్‌తోపాటు ఆసిఫాబాద్, మంచిర్యాలను కలుపుకొని ఆదిలాబాద్‌సహా నాలుగు జిల్లాలను చేయించారని వివరించారు. ఇప్పుడు జిల్లాకు ఒకటి చొప్పున నాలుగు మెడికల్‌కాలుజీలు వచ్చాయని, త్వరలోనే ఇంద్రకరణ్‌రెడ్డి కోరిక మేరకు జేఎన్టీయూ నుంచి ఇంజినీరింగ్ కాలేజీని కూడా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఇంద్రకరణ్‌రెడ్డిని 80 వేల మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. 'బాల్కొండకు ఎప్పుడొచ్చినా ఇక్కడి మోతె గ్రామం గుర్తుకొస్తుంది. అక్కడి మట్టిలో అంత బలం ఉన్నది. తెలంగాణ కావాలని తీర్మానం చేసిన మొదటి గ్రామం మోతె. మోతె గ్రామంలోని మట్టిని ముడుపుగట్టి హైదరాబాద్ తీసుకుపోయాను. తెలంగాణ వచ్చాక ఆ మట్టిని తెచ్చి మళ్లీ అదే ఊరు మట్టిలో కలిపినాం' అన్నారు సీఎం కేసీఆర్.

ప్రతి కుటుంబానికీ బీమా..

ప్రభుత్వం అన్ని వర్గాలను కాపాడుకుంటున్నదని, రాబోయే రోజుల్లోనూ అదే పద్ధతిని కొనసాగిస్తుందని సీఎం కేసీఆర్ వివరించారు. వచ్చే మార్చి తరువాత రాష్ట్రంలోని 93 లక్షల రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం సరఫరా చేస్తామని తెలిపారు. ఆసరా పెన్షన్లను దశలవారీగా రూ. 5000 చేస్తామని భరోసా ఇచ్చారు. 17 రాష్ట్రాల్లో బీడీ కార్మికులున్నా, తెలంగాణలో మాత్రమే వారికి పెన్షన్ ఇస్తున్నదని చెప్పారు. బీడీ కార్మికులకు రూ.5 వేల పెన్షన్ రాబోతున్నదని, ఒక్క ఓటు కూడా ఇతర పార్టీలకు పోకుండా చూడాలని విజ్ఞప్తిచేశారు. రైతుబంధును ఐదేళ్లలో రూ.16 వేలు చేస్తామని వివరించారు. రేషన్‌కార్డులందరికీ రైతుబీమా మాదిరిగా రూ.5 లక్షల బీమా చేయిస్తామని, మహిళలకు నెలకు రూ.3 వేల ఆర్థికసాయం చేయనున్నామని భరోసా ఇచ్చారు. ఆరోగ్యశ్రీ పథకం లిమిట్‌ను రూ.15 లక్షలకు పెంచినట్లు, ఇదికూడా త్వరలోనే అందుబాటులోకి వస్తుందని భరోసా ఇచ్చారు. ఈ విషయాలపై చర్చించి వాస్తవాలు తేల్చి ధర్మంవైపు, న్యాయం వైపు నడవాలని, అప్పుడే లాభం జరుగుతుందని వివరించారు. 'యూపీ సీఎం వచ్చి ఇష్టమొచ్చినట్టు మాట్లాడి పోతాడు. కాంగ్రెస్ ముఖ్యమంత్రులు సైతం ఇట్లాగే మాట్లాడుతున్నారు. ఉత్తరప్రదేశ్ వాళ్లు ఇక్కడికి నాట్లు వేయడానికి వస్తున్నారు. వాళ్లు కూడా వచ్చి మనకి నీతులు చెబితే ఏం చేయాలి. కాంగ్రెస్, బీజేపీ గనక వస్తే రైతుబంధుకు రాం రాం, కరెంటు కాట్ల కలుస్తది. మొదలు తెలంగాణ వచ్చేవరకు, ఇప్పుడు వచ్చిన తరువాత పదేండ్లు నేను కొట్లాడిన. ఇప్పుడు కొట్లాడాల్సింది మీరే' అని ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రశాంత్‌రెడ్డి నా కొడుకులాంటివాడు

ప్రశాంత్‌రెడ్డికంటే ముందు బాల్గొండలో అనేకమంది గెలిచారని, వాళ్లు ఏం చేశారో.. ప్రశాంత్‌రెడ్డి హయాంలో ఏం జరిగిందో మీ కళ్లముందే ఉన్నదని కేసీఆర్ అన్నారు. ఇప్పటికే 18 సబ్‌స్టేషన్లు కట్టిండు, పవర్ ట్రాన్స్‌ఫార్మర్లు 40-45 తెచ్చిండు, మల్ల 3 కావాలని కోరుతున్నాడు అని తెలిపారు. ప్రశాంత్‌రెడ్డి తనకు కొడుకులాండివాడని, క్యాబినెట్‌లో సైతం మంచి బాధ్యతగల పదవిలో ఉన్నారని, రేపు కూడా అలాగే పెద్దమనిషిగా ఉంటాడని హామీ ఇచ్చారు. ప్రశాంత్‌రెడ్డిని బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుస్తారని, అందులో ఎటువంటి సందేహం లేదని ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రం ఏర్పడిననాడు తలసరి ఆదాయంలో 15, 16 స్థానాల్లో ఉన్న తెలంగాణ రాష్ట్రం, నేడు వ్యవసాయం, పారిశ్రామికరంగం, ఐటీ ఎగుమతుల వృద్ధితో దేశంలోనే నంబర్-1 స్థానానికి చేరుకున్నది. తలసరి విద్యుత్తు వినియోగంలో కూడా తెలంగాణ రాష్ట్రమే నంబర్-1.

## అజేయ భారత్.. సగర్వంగా సెమీస్‌కు

షమీ, సిరాజ్ ధాటికి పరుగులు చేయడం పక్కన పెట్టి అసలు క్రీజులో ఎలా నిల్చోవాలో కూడా తెలియక తెల్లమొఖాలేసిన లంకేయులు.. ఆరో పరాజయంతో నాకౌట్ రేసు నుంచి నిష్క్రమించారు!

ముంబై: వన్డే ప్రపంచకప్‌లో టీమ్‌ఇండియా అప్రతిహత విజయాల పరంపర కొనసాగుతున్నది. ప్రత్యర్థితో సంబంధం లేకుండా దూసుకెళ్తున్న రోహిత్ సేన స్వదేశంలో జరుగుతున్న మెగాటోర్నీలో వరుసగా ఏడో విజయం సాధించింది. గురువారం ముంబై వాంఖడే స్టేడియంలో జరిగిన పూర్తి ఏకపక్ష పోరులో భారత్ 302 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తు చేసింది. ఇప్పటి వరకు ఈ టోర్నీలో ఆడిన ఏడు మ్యాచ్‌ల్లోనూ విజయాలు సాధించిన రోహిత్ సేన 14 పాయింట్లతో అందరికంటే ముందు సెమీఫైనల్లో అడుగుపెట్టింది. అదే సమయంలో ఏడు మ్యాచ్‌ల్లో ఐదు పరాజయాలతో శ్రీలంక సెమీస్ రేసుకు దూరమైంది. మొదట భారత్ 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది.

గిల్ (92 బంతుల్లో 92బీ 11 ఫోర్లు, 2 సిక్సర్లు), కోహ్లీ (94 బంతుల్లో 88బీ 11 ఫోర్లు), శ్రేయస్ (56 బంతుల్లో 82బీ 3 ఫోర్లు, 6 సిక్సర్లు) అర్ధశతకాలతో రాణించారు. కెప్టెన్ రోహిత్ శర్మ (4) విఫలం కాగా.. ఆఖర్లో రవీంద్ర జడేజా (24 బంతుల్లో 35బీ ఒక ఫోర్, ఒక సిక్సర్) విలువైన పరుగులు జోడించాడు. లంక బౌలర్లలో మధుషనక 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో శ్రీలంక 19.4 ఓవర్లలో 55 పరుగులకు ఆలౌటైంది. కసున్ రజిత (14), తీక్షణ (12 నాటౌట్), మాథ్యూస్ (12) మాత్రమే రెండంకెల స్కోరు చేయగా.. మిగిలిన వాళ్లంతా సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. అందులో ఐదుగురు డకౌట్ కావడం గమనార్హం. భారత బౌలర్లలో మహమ్మద్ షమీ 5, సిరాజ్ మూడు వికెట్లు పడగొట్టారు. లంక ప్లేయర్లకు నిద్రలేని రాత్రులు మిగిల్చిన షమీకి 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది. భారత్ తదుపరి మ్యాచ్‌లో ఆదివారం దక్షిణాఫ్రికాతో తలపడనుంది.

కోహ్లీ గోల్డెన్ చాన్స్ మిస్

బ్యాటింగ్‌కు సహకరిస్తున్న పిచ్‌పై టాస్ గెలిచిన శ్రీలంక కెప్టెన్ కుషాల్ మెండిస్ టీమ్‌ఇండియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. సొంత మైదానంలో తొలి బంతికే బౌండ్రీ బాది ఖాతా తెరిచిన రోహిత్ రెండో బంతికి క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీంతో లంక సారథి ఆలోచన సరైందే అన్నట్లు అనిపించినా.. ఆ తర్వాత గిల్, కోహ్లీ ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. మంచి బంతులను గౌరవించిన ఈ జోడీ.. చెత్త బంతి పడితే చాలు దాన్ని బౌండ్రీకి తరలించారు. ఈ క్రమంలో లంక ఫీల్డర్ల తప్పిదాలు కూడా టీమ్‌ఇండియాకు కలిసొచ్చాయి.

ఇన్నింగ్స్ ఆరంభంలోనే కోహ్లీ, గిల్ ఇచ్చిన సులువైన క్యాచ్‌లను వదిలేశారు. ఈ క్రమంలో మొదట విరాట్ 50 బంతుల్లో హాఫ్ సెంచరీ చేసుకోగా.. కాసేపటికే గిల్ (55 బంతుల్లో) ఆ మార్క్ దాటాడు. ఇక అక్కడి నుంచి గేర్లు మార్చిన వీరిద్దరూ వేగంగా పరుగులు రాబట్టారు. ముఖ్యంగా గిల్ సిక్సర్లతో రెచ్చిపోయాడు. ఇక ఇద్దరి శతకాలు ఖాయమే అనుకుంటే.. మరోసారి మధుషనక దెబ్బకొట్టాడు. 30వ ఓవర్‌లో గిల్‌ను ఔట్ చేసిన అతడు.. తన తదుపరి ఓవర్‌లో కోహ్లీని బలి తీసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ సమక్షంలో వన్డేల్లో మాస్టర్ అత్యధిక సెంచరీల (49) రికార్డును సమం చేయాలనుకున్న కోహ్లీ.. శతకానికి పన్నెండు పరుగుల దూరంలో నిష్క్రమించాడు. అయినా చివర్లో శ్రేయస్ చెలరేగడంతో భారత్ భారీ స్కోరు చేసింది.

శ్రేయస్ సిక్సర్ల హోరు

జట్టులో చోటు సందిగ్ధంలో పడ్డ సమయంలో శ్రేయస్ అయ్యర్ బ్యాట్ నుంచి ఆణిముత్యంలాంటి ఇన్నింగ్స్ జాలువారింది. మంచి టచ్‌లో ఉన్న బ్యాటర్లు ఔటైన సమయంలో క్రీజులో అడుగుపెట్టిన శ్రేయస్.. వాంఖడేను ఉగ్రూతలూగించాడు. ఫోర్ల కంటే సిక్సర్లు కొట్టడమే తేలిక అన్నట్లు లంకేయులను ఊచకోత కోశాడు. కేఎల్ రాహుల్ (21), సూర్యకుమార్ యాదవ్ (12) ఎక్కువ సేపు నిలువలేకపోయినా.. అందిన బంతిని అందినట్లు స్టాండ్స్‌లో పడేశాడు. కసున్ రజిత వేసిన 36వ ఓవర్‌లో అయ్యర్ కొట్టిన బంతి 106 మీటర్ల దూరం వెళ్లింది. తాజా వరల్డ్‌కప్‌లో ఇదే అతిపెద్ద సిక్స్ కావడం గమనార్హం. ఈ ఊపులో శ్రేయస్ సెంచరీ ఖాయం అనిపించినా.. మరో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో అతడు వికెట్ కోల్పోగా.. ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా ఆఖర్లో తన విలువ చాటుకున్నాడు.

బాల్ బాల్ బచ్‌గయా!

దిన దిన గండం నూరేండ్ల ఆయుష్షు అన్నట్లు.. బంతిని టచ్ చేస్తే క్యాచ్.. వదిలేస్తే బౌల్డ్ ఇలా సాగింది శ్రీలంక ఇన్నింగ్స్! దేన్ని వదిలేయాలో దేన్ని ఆడాలో అని నిర్ణయించుకునేలోపే లంక ప్యాకప్ అయిపోయింది. కొండంత లక్ష్యఛేదనలో ఇన్నింగ్స్ తొలి బంతికే బుమ్రా వికెట్ల పతనానికి నాంది పలికితే.. ఆ తర్వాత సిరాజ్, షమీ రెచ్చిపోయారు. అసలైతే మన పేసర్ల ప్రతాపానికి రెచ్చిపోయారు అనడం చాలా చిన్న పదమే అవుతుంది! మెగాటోర్నీలో స్థాయికి తగ్గ ప్రదర్శన చేయలేకపోతున్నాడనే విమర్శలు ఎదుర్కొంటున్న 'చార్మినార్ ఎక్స్‌ప్రెస్' సిరాజ్.. తన తొలి బంతికే దిముత్ కరుణరత్నెను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. లంక ఓపెనర్ రివ్యూ తీసుకున్నా ఫలితం లేకపోయింది. ఇక అదే ఓవర్ ఐదో బంతికి సదీర సమరవిక్రమ స్లిప్‌లో దొరికిపోయాడు.

అప్పటికే రెండు వికెట్లు పడి ఒత్తిడిలో ఉన్న లంకను.. కెప్టెన్ రోహిత్ మరింత ఒత్తిడిలోకి నెట్టాడు. ఇటు వైపు సిరాజ్ గంటకు 140 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు విసురుతుంటే.. టెస్టు మ్యాచ్ తరహాలో ఏకంగా మూడు స్లిప్‌లు పెట్టాడు. దీంతో తీవ్ర ఒత్తిడికి లోనైన సమరవిక్రమ.. థర్డ్ స్లిప్ చేతికి చిక్కి భారంగా పెవిలియన్ బాట పట్టాడు. ఫలితంగా రెండు ఓవర్లు ముగిసేసరికి లంక బ్యాట్‌తో పరుగులేమీ చేయకుండానే మూడు వికెట్లు కోల్పోయింది. తన తదుపరి ఓవర్ తొలి బంతికి లంక కెప్టెన్ కుషాల్ మెండిస్‌ను సైతం సిరాజ్ బలిగొన్నాడు. హైదరాబాదీ చేతి నుంచి బుల్లెట్ వేగంతో వచ్చిన బంతి కుషాల్ ఆఫ్‌స్టంప్‌ను గిరాటేసింది. అసలు భారత బౌలర్లను ఎలా ఎదుర్కోవాలో తేల్చుకోలేక సతమతమవుతున్న లంకకు అభిమానుల హోరు మరింత ఇబ్బంది పెట్టింది.

మైదానంలో ఉన్న పదకొండు మంది భారత ప్లేయర్లతో పాటు.. వేలాది మంది అభిమానులు ఒక్కో బంతికి అప్పీల్ చేస్తుంటే.. వాంఖడే మోతెక్కిపోయింది. ఆ తర్వాత వికెట్ల పతనానికి కాస్త బ్రేక్ పడగా.. ఈ టోర్నీలో ఆలస్యంగా తుది జట్టులో చోటు దక్కించుకున్న మహమ్మద్ షమీ తన విలువేంటో మరోసారి నిరూపించుకున్నాడు. న్యూజిలాండ్, ఇంగ్లండ్ బ్యాటర్లను చెడుగుడాడుకున్న షమీ ముందు లంక ప్లేయర్లు గల్లీ కుర్రాళ్లలా కనిపించారు. 10వ ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన షమీ వరుస బంతుల్లో అసలంక, హేమంతను ఔట్ చేశాడు. ఫలితంగా లంకేయుల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్లు అయింది. అప్పటి దాక సిరాజ్ ఒక్కడే సతాయిస్తున్నాడనుకుంటే.. అతడికి షమీ తోడవడంతో అగ్నికి ఆజ్యం పోసినట్లైంది. వీరిద్దరి చేతిలో నుంచి బంతి రావడం.. లంక బ్యాటర్లు వణికిపోవడం పరిపాటిగా మారింది.

ఇటీవల ఆసియాకప్, అంతకుముందు వన్డే సిరీస్‌లో లంకను తన బౌలింగ్‌తో బెంబేలెత్తించిన సిరాజ్ ఈ సారి కూడా అదే జోష్ చూపాడు. షమీ వేసిన లెగ్‌సైడ్ బంతిని అనవసరంగా ఆడిన చమీర కీపర్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరగగా.. ఏంజెలో మాథ్యూస్ క్లీన్ బౌల్డయ్యాడు. షమీ వేసిన ఇన్‌స్వింగర్‌కు లంక ఆల్‌రౌండర్ వికెట్లు చెల్లచెదురైన సీన్ చూసి తీరాల్సిందే! దీంతో 29 పరుగులకే ఎనిమిది వికెట్లు కోల్పోయిన లంక వన్డే క్రికెట్ చరిత్రలో అత్యల్ప స్కోరు రికార్డును చెరిపేస్తుందేమో అనిపించినా.. చివర్లో రజిత, తీక్షణ కాసిన్ని పరుగులు చేసి గండం గట్టెక్కించారు. ఈ మ్యాచ్‌లో లంకకు మిగిలిందంటూ ఏదైనా ఉందంటే అది బౌలింగ్‌లో మధుషనక ఐదు వికెట్లు పడగొట్టడం.. బ్యాటింగ్‌లో అత్యల్ప స్కోరును అధిగమించడం అంతే. అంతకుమించి మరేం లేదు!

%--% నమస్తే తెలంగాణ క్రీడావిభాగం

ప్రపంచకప్‌లో భారత్ సెమీస్ చేరడం ఇది ఎనిమిదోసారి.

వరుసగా మూడు మ్యాచ్‌ల్లో నాలుగుకంటే ఎక్కువ వికెట్లు పడగొట్టడం షమీకి ఇది రెండోసారి. 2019 వన్డే ప్రపంచకప్‌లో వరుసగా 4/40, 4/16, 5/69 గణాంకాలు నమోదు చేసుకున్న షమీ.. ఇప్పుడు తాజాగా ఆడిన మూడు మ్యాచ్‌ల్లో 5/54, 4/22, 5/18 ప్రదర్శన కనబర్చాడు. ఇలా వరుసగా మూడు మ్యాచ్‌ల్లో నాలుగుకంటేఎక్కువ వికెట్లు మూడుసార్లు పడగొట్టిన వకార్ యూనిస్ అగ్రస్థానంలో ఉండగా.. షమీ రెండో ప్లేస్‌లో నిలిచాడు.

ప్రపంచకప్‌లో భారత్ తరఫున అత్యధిక (45) వికెట్లు తీసిన బౌలర్‌గా షమీ రికార్డుల్లోకెక్కాడు. జహీర్ ఖాన్, జవగళ్ శ్రీనాథ్ (44) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు.

వన్డే ప్రపంచకప్‌లో అత్యధిక (3) సార్లు ఐదు వికెట్ల ప్రదర్శన చేసిన బౌలర్‌గా స్టార్క్‌ను షమీ సమం చేశాడు. భారత్ తరఫున ఇదే అత్యధికం.

వన్డే ప్రపంచకప్‌లో పరుగుల తేడా పరంగా భారత్‌కు ఇదే (302) అతిపెద్ద విజయం. ఓవరాల్‌గా రెండోది. ఈ ఏడాది త్రివేండ్రం వేదికగా లంకతో జరిగిన పోరులో టీమ్‌ఇండియా 317 పరుగుల తేడాతో గెలిచింది.

వన్డేల్లో భారత్ తరఫున అత్యధిక (4) సార్లు ఐదు వికెట్లు పడగొట్టిన బౌలర్‌గా షమీ నిలిచాడు. జవగళ్ శ్రీనాథ్ (3)ను వెనక్కి నెట్టాడు.

ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక సార్లు (8) వెయ్యి పరుగులు చేసిన ప్లేయర్‌గా విరాట్ కోహ్లీ రికార్డుల్లోకెక్కాడు. సచిన్ (7)ను అధిగమించాడు.

వన్డేల్లో శ్రీలంకకు ఇది (55) మూడో అత్యల్ప స్కోరు. 2012లో దక్షిణాఫ్రికా చేతిలో 43 పరుగులే చేసిన లంక.. ఇటీవల ఆసియాకప్ ఫైనల్లో టీమ్‌ఇండియా చేతిలో 50 పరుగులకు కుప్పకూలింది. వరల్డ్‌కప్‌లో లంకకు ఇదే అత్యల్పం.

సంక్షిప్త స్కోర్లు

భారత్: 50 ఓవర్లలో 357/8 (గిల్ 92, కోహ్లీ 88బీ మధుషనక 5/80),

శ్రీలంక: 19.4 ఓవర్లలో 55 ఆలౌట్ (కసున్ రజిత 14బీ షమీ 5/18, సిరాజ్ 3/16).

## గవర్నర్లపై న్యాయపోరాటం

న్యూఢిల్లీ, నవంబర్ 2: గవర్నర్ల తీరుపై ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు న్యాయపోరాటానికి దిగుతున్నాయి. బిల్లులను ఆమోదించకుండా అంతులేని జాప్యం చేస్తూ, ప్రజలెన్నుకున్న ప్రభుత్వానికి నిత్యం అడ్డంకులు సృష్టిస్తున్న గవర్నర్లకు ముకుతాడు వేయాలని సుప్రీంకోర్టు తలుపు తడుతున్నాయి. గవర్నర్ తమిళిసై తీరుపై తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయగా.. తాజాగా తమిళనాడు, పంజాబ్, కేరళ కూడా తెలంగాణ బాటలోనే నడుస్తున్నాయి.

రాజకీయ ప్రత్యర్థిలా గవర్నర్

గవర్నర్ ఆర్ఎన్ రవి రాజకీయ ప్రత్యర్థిలా వ్యవహరిస్తున్నారని, బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తున్నారని తమిళనాడు ప్రభుత్వం గత మంగళవారమే సుప్రీంకోర్టును ఆశ్రయించింది. బిల్లులు, నియామక ఉత్తర్వులు, రోజువారీ ఫైళ్లపై సంతకం చేయకుండా గవర్నర్ ఇబ్బందులు సృష్టిస్తున్నారని ఆరోపించింది. నిర్దేశిత గడువులోగా బిల్లులను ఆమోదించేలా గవర్నర్‌ను ఆదేశించాలని అభ్యర్థించింది. పంజాబ్ గవర్నర్ బన్వరిలాల్ పురోహిత్‌పై ఆ రాష్ట్ర ప్రభుత్వం కూడా మంగళవారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బిల్లులకు ఆమోదం తెలుపకపోవడంపై కోర్టును ఆశ్రయించింది.

కేరళ ప్రభుత్వం కూడా..

కేరళ ప్రభుత్వం కూడా రాష్ట్ర గవర్నర్ మహమ్మద్ ఆరిఫ్ ఖాన్‌పై గురువారం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ప్రజా ప్రయోజనాలు, సంక్షేమం ఇమిడి ఉన్న ఎనిమిది బిల్లులకు గవర్నర్ ఆమోదం తెలపకుండా పెండింగ్‌లో పెట్టారని కోర్టుకు తెలిపింది. ఇందులో మూడు బిల్లులను రెండేండ్లకు పైగా, మూడు బిల్లులను ఏడాదికిపైగా పెండింగ్‌లో ఉంచారని వివరించింది. 'బిల్లుల ఆమోదం, ఇతర విషయాల్లో తనకు సంపూర్ణ విచక్షణాధికారం ఇచ్చారని గవర్నర్ అనుకుంటున్నారు. ఆయనకు నచ్చినప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇది రాజ్యాంగాన్ని అణచివేయడమే' అని కేరళ ప్రభుత్వం పేర్కొంది.

## ఎస్టీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

గురువారం హైదరాబాద్‌లోని పార్క్‌హయత్‌లో 'చీఫ్ మినిస్టర్ షెడ్యూల్డ్‌ట్రైబ్ ఎంట్రప్రెన్యూర్‌షిప్ అండ్ ఇన్నోవేషన్ స్కీమ్' (సీఎంఎస్టీఈఐ) ద్వారా లబ్ధిపొందిన సుమారు 500 మంది పారిశ్రామికవేత్తలు సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. తెలివి ఒకరిసొత్తు కాదని, జీవితంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా ఎదురొడ్డి నిలబడాలని, ప్రతిక్షణం తెలివితో ఆలోచించి ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. కులమతాలకు అతీతంగా పారిశ్రామికవేత్తలు బయటికి రావాల్సిన ఆవశ్యకత ఉన్నదని చెప్పారు. చింతమడక గ్రామంలో సింగిల్ విండో చైర్మన్ పదవికి పోటీ చేసి ఓటమి పాలైన సీఎం కేసీఆర్ రాజకీయ ప్రస్థానాన్ని మంత్రి కేటీఆర్ ఈ సందర్భంగా వివరించారు. ఆ తర్వాత ఎమ్మెల్యేగా పోటీ చేసిన కేసీఆర్.. 750 ఓట్ల తేడాతో ఓటమి పాలైనా పట్టువదలని విక్రమార్కుడిలా రాజకీయాలను అవపోసనపట్టి, ముఖ్యమంత్రిగా ఎదిగిన తీరును వివరించారు. సీఎం కేసీఆర్ తండ్రి ముంబైలో షాపూర్జీ పల్లోంజి కంపెనీలో సబ్‌కాంట్రాక్టర్‌గా పనిచేసి విజయం సాధించారని చెప్పారు. జీవితంలో ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా వెనకడుగు వెయ్యొద్దని, అందరిలోనూ సమానమైన తెలివితేటలు ఉంటాయని, వాటిని సద్వినియోగం చేసుకొని విజయం సాధించాలని ఉద్బోధించారు. సీఎంఎస్టీఈఐ ద్వారా లబ్ధిపొందిన స్టార్టప్ కంపెనీ 'హర్లీస్' అంతర్జాతీయ ఖ్యాతి సంపాదించిందని కొనియాడారు. హరిలాల్, లీల పేర్ల నుంచి 'హర్లీస్' స్టార్టప్‌ను తెలివిగా తీర్చిదిద్దారని సురేశ్‌నాయక్, లక్ష్మీ దంపతులను అభినందించారు.

రాష్ట్రంలో తిరుగులేని పారిశ్రామిక సమాజం

సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు 2018లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎంఎస్టీఈఐ పథకం ద్వారా 500 మంది పారిశ్రామికవేత్తలు వివిధ రంగాల్లో తమ ప్రతిభచూపడం ఆనందంగా ఉన్నదని మంత్రి కేటీఆర్ చెప్పారు. విజయం సాధించిన వారు ప్రభుత్వ పెద్దలను పిలిచి ఓ ఫైవ్‌స్టార్ హోటల్‌లో సక్సెస్‌మీట్ పెట్టి, తమ కృతజ్ఞత చూపించడం గొప్ప విషయమని అన్నారు. దళితబంధుతో ఎందరో దళిత యువకులు పారిశ్రామికవేత్తలుగా అవతరించారని చెప్పారు. ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక భరోసాతో నెలకు రూ.60-70 వేలు సంపాదిస్తున్నారని, అదేస్థాయిలో ఎస్టీ యువత పయనించాలని ఆకాంక్షించారు. 2040 నాటికి ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన దేశంగా ఇండియా అవతరించనున్నదని చెప్పారు.

స్వతంత్ర భారతంలో తెలంగాణకు సంబంధించి 65 ఏండ్లు ఒక లెక్క. బీఆర్ఎస్ పాలనలో ఈ పదేండ్లు మరో లెక్క అని మంత్రి సత్యవతి రాథోడ్ చెప్పారు. సమాజంలో అణగారిన అన్ని వర్గాలకు సీఎం కేసీఆర్ ఆర్థిక చేయూతనందించడం గొప్ప విషయమని కొనియాడారు. సీఎం కేసీఆర్ తండాలను పంచాయతీగా చేశారని, గిరిజనులకు రిజర్వేషన్లు ఇచ్చారని, మెడికల్ కాలేజీల్లో సీట్లు ఇచ్చారని, ఎస్టీ గురుకులాలను అప్‌గ్రేడ్ చేయడం వంటి ఎన్నో పనులు చేశారని వివరించారు. సీఎం కేసీఆర్‌కు గిరిజన సమాజం రుణపడి ఉంటుందని, ఆయనకు కృతజ్ఞత చెప్పే సమయం ఆసన్నమైందని అన్నారు. ప్రభుత్వ సలహాదారు సోమేశ్‌కుమార్ మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలను, గిరిజన బిడ్డలను కోటీశ్వరులుగా చేయాలన్నదే సీఎం కేసీఆర్ సంకల్పమని చెప్పారు. సీఎం కేసీఆర్ ఆలోచనల నుంచి పుట్టిందే సీఎంఎస్టీఈఐ పథకమని, ముఖ్యమంత్రి సూచన మేరకు తానే డ్రాఫ్ట్ తయారు చేశానని వెల్లడించారు. రానున్న ఐదేండ్లలో వీరంతా రూ.2 వేల కోట్ల మార్కెట్‌ను చేరతారన్న ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ సీతారాంనాయక్, ప్రముఖ పారిశ్రామికవేత్త సురేశ్‌నాయక్ దంపతులు, పలువురు ఎస్టీ పారిశ్రామికవేత్తలు పాల్గొన్నారు.

# నవంబర్ 3 నుండి నవంబర్ 10 వరకు నామినేషన్‌లు స్వీకరణ

- పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్
- నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ప్రక్రియ మొదలు
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ
- నామినేషన్ పత్రాలు సమర్పణ సమయంలో అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలి
- రిటర్నింగ్ అధికారి కార్యాలయం 100 మీటర్ల పరిధిలో ర్యాలీలు, ప్రచారం నిషేధం
- నామినేషన్ ప్రక్రియపై మీడియా సమావేశం నిర్వహించిన పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్ -2 అక్షరం న్యూస్**

నవంబర్ 3 న ఎన్నికల నోటిఫికేషన్ విడుదలతో నామినేషన్ల ప్రక్రియ మొదలైనవంబర్ 10 వరకు నామినేషన్ లు స్వీకరించనున్నట్లు, నామినేషన్ పత్రాలు సమర్పణ సమయంలో అభ్యర్థులు జాగ్రత్తలు పాటించాలని పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ అన్నారు.గురువారం పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణపై పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ మీడియా సమావేశం నిర్వహించి చేసిన ఏర్పాట్లను వివరించారు. పెద్దపల్లి రిటర్నింగ్ అధికారి మధుమోహన్ మాట్లాడుతూ,లి భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ 9న విడుదల చేసిందని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టు దిట్టంగా అమలు చేస్తున్నామని, సజావుగా ఎన్నికలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకుంటున్నామని అన్నారు. ఎన్నికల పరిశీలన కోసం నియోజకవర్గం పరిధిలో కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వేలెన్సు, వీడియో సర్వేలెన్స్ , వీడియో వీవింగ్ బృందాలు అకౌంటింగ్ బృందాలను ఏర్పాటు చేశామని, అక్టోబర్ 31 వరకు నూతన ఓటరు దరఖాస్తుకు అవకాశం కల్పించామని, పోలింగ్ శాతం పెరిగే విధంగా విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు.రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నవంబర్ 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, నామినేషన్ పత్రాలను నవంబర్ 3 నుంచి 10 వరకు పని దినాలలో ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయంలో స్వీకరిస్తామని అన్నారు.నవంబర్ 13న నామినేషన్ల స్క్రూటిని కార్యక్రమం ఉంటుందని , నవంబర్ 15 వరకు నామినేషన్ పత్రాలు ఉపసంహరణ గడువు ఉంటుందని, నవంబర్ 15న సాయంత్రం స్వతంత్ర అభ్యర్థులకు, గుర్తింపు లేని పార్టీల అభ్యర్థులకు గుర్తులు కేటాయించి పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటిస్తామని అన్నారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సమర్పించే సమయంలో నామినేషన్ ఫారం నిర్ణిత నమూనా 2బి లో ఉండాలని, గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులకు వారి అభ్యర్థిత్వాన్ని ఒకరు బలపరచాలని, గుర్తింపు పొందని పార్టీలు స్వతంత్ర అభ్యర్థులు అయితే పది మంది అభ్యర్థిత్వాన్ని బలపరచాలని, పెద్దపల్లి నియోజకవర్గం ఓటర్లు మాత్రమే అభ్యర్థులను బలపరచాల్సి ఉంటుందని తెలిపారు. అభ్యర్థి పెద్దపల్లి నియోజకవర్గానికి చెందిన వారు కానప్పుడు,నామినేషన్ వేసే సమయంలో పేరు నమోదై ఉన్న నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి నుంచి ఎలక్టోరల్ సర్టిఫైడ్ ప్రతిని సమర్పించాలని, స్పష్టంగా గుర్తించగలిగే రెండు ఫోటోలు (2ఐ2.5సెం.మీ) అందించాలని, స్వతంత్ర అభ్యర్థులు, గుర్తింపు పొందని పార్టీల అభ్యర్థులు ఫ్రీ గుర్తుల నుంచి 3 గుర్తులను ప్రాధాన్యత క్రమంలో పేర్కొనాలని రిటర్నింగ్ అధికారి తెలిపారు.గుర్తింపు పొందిన పార్టీ అభ్యర్థులు తప్పనిసరిగా ఫారం %ూ% , ఫారం %దీ% లను తప్పనిసరిగా సమర్పించాలని, నామినేషన్ తో పాటు విధిగా చెల్లించాల్సిన ధరావత్ ఎస్సీ, ఎస్టీ వారు 5 వేల రూపాయలు, ఇతరులు పదివేల రూపాయలు చెల్లించాలని, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు తమ కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని, రిటర్నింగ్ అధికారి సమక్షంలో ప్రమాణం చేయాలని, నామినేషన్ పత్రాన్ని ప్రతిపాదకులచే సమర్పిస్తే స్క్రూటీని కంటే ముందు ప్రమాణం చేసినట్లు ధృవీకరణ పత్రం పొందాలని తెలిపారు.ఎన్నికల జమ ఖర్చుల నమోదు నిమిత్తం నామినేషన్ వేసే రోజు కన్నా ఒకరోజు ముందు విధిగా బ్యాంక్ ఖాతా ప్రారంభించా లని, అట్టి పత్రాన్ని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్ర సమర్పణ సమయంలో అందించాలని, అఫిడవిట్ లో ఖాళీలన్నింటినీ విధిగా పూరించాలని, 10 రూపాయల స్టాంపు పై నోటరీ చేయించాలని, ప్రతి పేజీపై నోటరీ ముద్ర సంతకం ఉండాలని, ప్రతి పేజీపై సంతకం చేయాలని , అసంపూర్తి ప్రమాణ పత్రం, నామినేషన్ తిరస్కరణకు కారణం కావచ్చని తెలిపారు.అభ్యర్థి గరిష్టంగా నాలుగు నామినేషన్ పత్రాలు సమర్పించవచ్చని, 2 కంటే ఎక్కువ నియోజకవర్గాలలో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయడానికి వీలులేదని, నామినేషన్ వేయదల్చిన వారు, వారి అనుచరులు మూడు వాహనాలకు మించి వాడకూడదని, రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల దూరంలో ఆపి, నామినేషన్ సమర్పించడానికి రిటర్నింగ్ అధికారి చాంబర్లో ప్రవేశించాలని అభ్యర్థితో సహా ఐదుగురికి మాత్రమే రిటర్నింగ్ అధికారి చాంబర్లో అనుమతి ఉంటుందని తెలిపారు.నామినేషన్ ఫారంతో పాటు భారత ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మిగతా పత్రాలు విధిగా సమర్పించాలని, పత్రాలు సమర్పించలేని స్థితిలో ఉంటే వాటిని సమర్పించడానికి రిటర్నింగ్ అధికారిచే నోటీసు పొందాలని, నోటీసులో పేర్కొన్న తేదీ సమయానికి వాటిని విధిగా సమర్పించాలని, నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఎన్నికల ఖర్చు అభ్యర్థి ఖాతాలో జమ కావడం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నడికూడ గడ్డ కాంగ్రెస్ అడ్డా..

**బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు..**

**పార్టీలోకి ఆహ్వానించిన పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి.**



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.**

హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు నడికూడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా పరకాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాష్ రెడ్డి,మహారాష్ట్ర కాంగ్రెస్ కమిటీ నేత ప్రకాష్ రాథోడ్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గ గడ్డమీద కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని, రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.దొంగ హామీలతో, మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేసి సీఎం కేసిఆర్ గద్దెక్కారనీ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అవినీతి పాలన నచ్చక కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన గ్యారంటీలకు, డిక్లరేషన్లకు ఆకర్షితులై, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుసుకొని బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరారన్నారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ ప్రకటించినటువంటి 6 గ్యారంటీలను, మహాలక్ష్మి స్కీం, రైతు భరోసా, గృహజ్యోతి,ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం,చేయూత, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ లలో ప్రవేశపెట్టిన పథకాలను క్లుప్తంగా వివరించారు.కాంగ్రెస్ పార్టీతోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజల న్యాయం జరుగుతుందని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఎంతోమంది కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ అన్నారు.ప్రతి పేదవాడి గుండెల్లో హస్తం గుర్తు నిలిచిపోయిందని, దానిని తుడిచి పెట్టడం ఎవరికి సాధ్యం కాదని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు.పార్టీ లో చేరిన వారు కోడెపాక రాజయ్య, కోడెపాక సమ్మయ్య, కోడెపాక రామస్వామి, కోడెపాక స్వామి, కోడెపాక ప్రమోద్, కోడెపాక భరత్, కోడెపాక విక్రమ్, తగురాపు సన్నీ, కేతపాక రాకేష్, మామిడిపల్లి శివ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధానకార్యదర్శి దొమ్మటి సాంబయ్య, నడికూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, నడికూడ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అప్పం కుమార్, కోడెపాక సదయ్య, మండల మీడియా కోఆర్డినేటర్ కోడెపాక ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పరకాల ప్రజలే నా బలం..బలగం....

**గత 10 ఏండ్లగా నేను మీ కష్ట నష్టాల్లో తోడుగా ఉన్నాను.**
**ఎన్నికలగానే ఫ్యారాచూట్ నాయకులు వస్తుంటరు పోతుంటరు.**
**నర్సంపేటలో..వరంగల్ వెస్ట్ లో చెల్లని**
**రూపాయి పరకాలలో చెల్లుతుందా-చల్లా ధర్మారెడ్డి.**





**హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.**

పరకాల ప్రజలే నా ధైర్యం, నా బలం, బలగమని పరకాల నియోజకవర్గ బి.ఆర్.ఎస్. పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం నడికూడ మండలం వెంకటేశ్వరపల్లి ,నార్లపూర్, చర్లపల్లి, పరకాల మండలంలో కామరెడ్డిపల్లి ,అలియాబాద్, పోచారం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో భాగంగా వాడవాడలా తిరుగుతూ కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూగత పదేండ్లకి ముందు పరకాల నియోజకవర్గం ఎలా ఉంది.ఇప్పుడు ఎలా ఉంది అని ఆలోచించుకోవాలి.పరకాల నియోజకవర్గంలో హన్మంతుడి గుడి లేని ఊరు లేదు బీఆర్ఎస్ సంక్షేమాభివృద్ధి ఫలాలు అందని గడప లేదు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాను.ఆసరా మొదలు కళ్యాణ లక్ష్మీ వరకు, రైతుబంధు నుండి కాళేశ్వరం ప్రాజెక్టు వరకు ,టెక్స్ టైల్ పార్కు ఇలా ఒక్కటేమిటి కొన్ని వందల పథకాల ఫలాలను పరకాల నియోజకవర్గ ప్రజలందరికి అందించి మళ్లీ ఎన్నికల్లో మీ ఓటు అడగటానికి మీముందుకు వస్తున్నాను.ఎన్నికలనగానే సంక్రాంతి పండక్కి గంగిరెద్దులు వచ్చే మాదిరి కాంగ్రెస్ పార్టీ.బీజేపీ పార్టీవాల్లు మీముందుకు వస్తున్నారు. గత పదేండ్లలో మీతో మీ మధ్య ఉన్నది ఎవరనేది ఆలోచించుకోవాలి. కంటి ముందు అభివృద్ధి ఇంటి ముందు అభ్యర్థిగా నేను కన్పిస్తున్నాను. ఎవరో కాంగ్రెస్ పార్టీ నుండి పరకాలలో పోటి చేస్తున్నారంట. ఎన్నికల్లో ఎవరైన ఎక్కడైన పోటి చేయచ్చు అయితే నర్సంపేటలో రెండు సార్లు నువ్వు మాకొద్దు అని ప్రజలు ఛీదరించుకున్న ,వరంగల్ వెస్ట్ ప్రజలు మీరు వేస్ట్ అని తరిమికొడితే పరకాల వస్తున్నాడు. ఫ్యారాచూట్ నాయకులకు మనం ఓట్లు వేస్తామా..?..రాకెట్ కంటే వేగంగా స్పందించే బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేస్తామా అనేది అందరూ ఆలోచించుకోవాలి. గత పదేండ్లలో ఏ రాష్ట్రంలో అమలు కానీ పథకాలను కేవలం తెలంగాణలోనే అమలవుతున్నాయి . తెలంగాణ ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణను దేశంలోనే నంబరు వన్ స్థానంలో నిలిపింది బీఆర్ఎస్ ప్రభుత్వం.కాంగ్రెస్ పాలన అంటే కరెంటు కష్టాలు, కాంగ్రెస్ పాలన అంటే ఆడబిడ్డలు తాగునీటి కోసం ఖాళీ బిందెలతో ధర్నాలు,ఎరువుల కోసం రైతన్నలు క్యూలైన్లు, రైతన్నల ఆత్మహత్యలు, నేతన్నల ఆత్మహత్యలు అప్పట్లో కరెంటు ఉంటే వార్త. కానీ ఇప్పుడు కరెంటు పోతే వార్త అన్నట్లు కరెంటు సమస్యలను తీర్చాడు ముఖ్యమంత్రి కేసీఆర్ . మళ్లీ అధికారంలోకి వస్తే మహిళలందరికి నెలకు రూ.3000ల భృతి,రైతుబంధును రూ.16000లకు పెంచుతాం.గ్యాసి సిలిండర్ నాలుగు వందలకే అందిస్తాము.ప్రతి ఇంటికి కేసీఆర్ బీమా కింద రూ.500000 ధీమా, సన్నబియ్యం పంపిణీ,ఆరోగ్య శ్రీని పదిహేను లక్షలకు పెంచుతాం. పని చేసే ప్రభుత్వాన్ని దీవించండి. మీతో ఉంటా.మీ మధ్యలో ఉంటా "అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్. నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన ముదిరాజులు.

**రాజుపేట ,పోచారం నుండి బిజెపిలో చేరిన ముదిరాజులు.**

**హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.**

పరకాల నియోజకవర్గంలో గురువారం రోజు బిజెపిలో చేరిన ముదిరాజులు.రాజుపేట, పోచారం గ్రామాల నుండి యువత పరకాల బిజెపి పట్టణ కార్యాలయంలో రూరల్ అధ్యక్షుడు పుట్ట రవీందర్ ఆధ్వర్యంలో పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సమక్షంలో ముదిరాజు యువతకు బిజెపి ఖండావాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ముఖ్యమంత్రిని ప్రకటించిన బిజెపి పార్టీని బలపరిచేందుకు తెలంగాణ సబండ వర్గాలు బిజెపి గెలుపే లక్ష్యంగా కృషి చేస్తున్నరని, అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో రాజుపేట, పోచారం గ్రామల నుండి చేరిన ముదిరాజు కులస్తులందరికీ స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో పరకాల ఎమ్మెల్యే గెలుపు కై , తెలంగాణ ముఖ్యమంత్రి సీటు సాధించేందుకు బిజెపి జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరు సైనికులా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మార్త బిక్షపతి, దేవునురి మేఘనధ్, కొలనుపాక భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ నై బీఆర్ఎస్ కే జై అంటున్న పట్టణ వార్డు ప్రజలు

**ఇంటింటా ప్రచారంలో మున్సిపల్ చైర్ పర్సన్ కౌన్సిలర్ గాదె మాధవి**



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 02 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం ఊపందుకుంది పెద్దపల్లి మున్సిపల్ 10వ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించగా ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ దాసరి మమతా రెడ్డి హజరై ప్రచారం నిర్వహించారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న మ్యానిఫెస్టో పై ప్రజలకు వివరించి తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అందించబోయే సంక్షేమ పలాలపై తెలియజెప్పారు స్వాతంత్ర్యం ఏర్పాటు జరిగిన 60 ఏండ్లలో లేని సంక్షేమ అభివృద్ధి పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి రెండు పర్యాయాలు గెలిచి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు ప్రియతమ నేత దాసరి మనోహర్ రెడ్డిని మూడో సారి గెలిపించి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్లేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు10వ వార్డు లో ప్రచారానికి వచ్చిన దాసరి మమతా రెడ్డి కి 10వ వార్డు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు వార్డు లోని ప్రజలంతా ఒక్కతాటిపై వచ్చి ప్రచారంలో పాల్గొనడంపై మున్సిపల్ చైర్మన్ సంతృప్తి వ్యక్తం చేస్తూ వార్డు కౌన్సిలర్ గాదె మాధవి ని అభినందించడం జరిగింది కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు.



**సుల్తానాబాద్, (పెద్దపల్లి జిల్లా), నవంబరు 2,అక్షరం న్యూస్.**

సుల్తానాబాద్ మండలం మంచిరామి గ్రామానికీ చెందిన వార్డు మెంబర్లు,కురుమ సామాజిక వర్గానికే చెందిన యువకులు భారీ సంఖ్య లో మాజి ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కుమార్ కిషోర్, చెలిమెల సతీష్, సాయిరి మహేందర్,ప్రకాష్ రావు, సినిగిరి శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలోని పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసిన సీఈవో




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 2 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**

గురువారం రోజున సుజాతనగర్ మండలంలోని ఉన్నటువంటి 24 పోలింగ్ కేంద్రాలను వాటికి కావలసిన సౌకర్యాల నిమిత్తం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సీఈవో విద్యులత తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఈ నెల 30 జరగబోయే సాధారణ పోలింగ్ కార్యక్రమం దృష్టిలో పెట్టుకొని పోలింగ్ కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలను పరిశీలించడానికి వచ్చారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టీ వెంకటలక్ష్మి ఎంపిఓ కాజా మొహిని ఖాన్ ఏ ఈ పి ఆర్ శివలాల్ గ్రామపంచాయతీ కార్యదర్శులు మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు

## కొత్త వింత... పాత రోత

**గులాబీ గూటిలో ముదురుతున్న వర్గ పోరు ?**

**భద్రాద్రి కొత్తగూడెం చర్ల అక్షరం న్యూస్ నవంబరు 2:**

మేడిపండు చూడు మేలిమై ఉండు..., పొట్ట విప్పి చూడు పురుగులుండు అన్న చందంగా ఉంది బిఆర్ఎస్ పరిస్థితి. అంతా ఐక్యంగానే ఉన్నామని చెప్పుకుంటున్నప్పటికీ పార్టీలో అనైక్యత ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మొదటి నుండిమండలం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య అంతర్గతంగా వర్గ పోరు ముదురుతూనే ఉంది. పైకి మాత్రం అంతా ఒకటే అన్నట్లుగా ఉన్నప్పటికీ అనైక్యత చాప కింద నీరులా పారుతూనే ఉంది. ముదిరి ముదిరి పాకాన పడ్డినట్టుగా ఈ ఎన్నికల్లో కూడా దాని ప్రభావం బయటపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. మొదట నుంచి పార్టీ జెండా మోసి పార్టీ కోసం కష్టపడిన యువ నాయకులను కాదని తమ స్వలాభం కోసం పార్టీలోకి వచ్చిన కొత్తవారికి మండల నాయకులు అధిక ప్రాధాన్యత ఇస్తూ కొత్త ఒక వింత... పాత ఒక రోత అన్న చందంగా మొదటి నుండి జెండా మోసిన వారిని విస్మరిస్తూ వారిపట్ల చిన్న చూపు చూస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మండల నాయకత్వం ఒంటెద్దు పోకడతో కొందరికే ప్రాధాన్యత ఇస్తూ మొదటి నుంచి పార్టీ కోసం పనిచేసిన వారికి తగిన ప్రాధాన్యత ఇవ్వడం లేదనేది స్పష్టంగా కనిపిస్తుందని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇది ఇలాగే కొనసాగినట్లయితే మండలంలో బిఆర్ఎస్ పార్టీ గడ్డు పరిస్థితిని ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఎదురవుతుందని కొందరు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇట్టి విషయంలో భద్రాచలం నియోజకవర్గ నుంచి శాసనసభ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు వీరిని ఏ విధంగా సమన్వయం చేస్తారో చూడాలి మరి.

## మండలంలో పెట్రేగిపోతున్న ఇసుక మట్టి దందా

**- రక్షించు వారే బక్షిస్తుంటే ఎలా**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/నవంబర్ 2 సుజాతనగర్ మండలం అక్షరం న్యూస్ :**

సుజాతనగర్ మండలంలోని అర్ధరాత్రి వేళల్లో అక్రమ ఇసుక దందా మరియు మధ్యాహ్నం వేళ మట్టి దందా కు తెరలేపిన ఇసుక మట్టి అక్రమ దారులు ముఖ్యంగా సుజాత నగర్ సీతంపేట మధ్యలో ఉన్నటువంటి ఏదులవాగు నుండి ఇసుక దంద కొనసాగుతుంది ఈ ఈ అక్రమాకు అరికట్టాల్సిన పోలీస్ శాఖ రెవెన్యూ శాఖ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడంలో అంతర్యేందో ప్రజలకు అర్థం గాక గుసగుసలు ఆడుకుంటున్నారు పక్క మండలాలలో ఈ ఇసుక దందా చేసే వారిపై ప్రజలు ఫిర్యాదు చేస్తే వారి ప్రాణాలను కూడా పోగొట్టుకునే పరిస్థితి నెలకొన్నది అంటే ఇసుక అక్రమార్కులు ఎంతగా తెగించారో అర్థం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఇప్పటికైనా ఉన్నతాధికారులు మండలంలోని జరుగుతున్న అక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి నిఘాను ఏర్పాటు చేసి వారి యొక్క భరతం పట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

# ఇండిపెండెంట్ గా గెలిచిన చరిత్ర ఉన్న కోరుకంటి చందర్‌కి ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ తోడుంది

**-ఆయన గెలుపు నల్లేరు మీద నడకే**

**-కారు జోరు మీదుంది.**

**లక్ష మెజారిటీతో చందర్ గెలుపు తథ్యం.**

**-రాసి పెట్టుకోండి..రామగుండంలో చందర్ గెలుపు ఖాయం.**

**రాష్ట్రంలో కేసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయం.**

**-విలేకరుల సమావేశంలో పోలీస్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్.**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 2/అక్షరం న్యూస్:**
ఇండిపెండెంట్ గా గెలిచిన చరిత్ర ఉన్న కోరుకంటి చందర్ కి ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ తోడుందని, లక్ష మెజారిటీతో కోరుకంటి చందర్ గెలుపు తధ్యమని రాసి పెట్టుకోండి..ఇప్పుడు ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనని,రామగుండంలో చందర్ గెలవడం ఖాయం,రాష్ట్రంలో కేసీఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ గారు అన్నారు.స్థానిక ఖని చౌరస్తాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో రామగుండం నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే కోరుకంటి చందర్ తో కలిసి ఆయన మాట్లాడారు.రామగుండం నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి వైపా..టైంపాస్ వైపా అని ఆలోచించుకోవా ల్సిన సమయమొచ్చిందన్నారు.రెండేళ్ళ కాలం కరోనాతో పోను,రెండున్నరేళ్ల కాలంలోనే ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మెడికల్ కళాశాల,ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, సబ్ రిజిస్టర్ కార్యాలయం అదనపు న్యాయస్థానాల భవనాలు, కుర్జ్ కమ్మీ భూములకు పట్టాలవంటి అసాధ్యం అనుకున్న పనులను అభివృద్ధిని నియోజకవర్గంలో చేసి చూపారన్నారు.రామగుండం అభివృద్ధిని గురించి చెప్పుకోవాలంటే చందర్ కి ముందు, చందర్ తర్వాత అని చెప్పుకోవాల్సి ఉంటుందన్నారు.చందర్, కేటీఆర్ కి అత్యంత సన్నిహితులని,చందర్ ని గెలిపిస్తే కేటీఆర్ రే స్వయంగా నియోజకవర్గాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారన్నారు. కేసిఆర్ తన పదవికి రాజీనామా చేసి,మృత్యువు నోట్లో తలపెట్టి సాధించిన తెలంగాణ కొత్త రాష్ట్రం కావడం, కరోనాతో రెండు సంవత్సరాలు, ఐఏఎస్, ఐపీఎస్ ల బదిలీలు, సర్దుబాట్లతో సంవత్సరం పోను, ఆరున్నర సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,అమలు చేసిన ఘనత కేసిఆర్ దేనన్నారు.పది జిల్లాలను 33 జిల్లాలుగా విభజన చేసి, రెవెన్యూ డివిజన్లు,తండాలను గ్రామపంచాయతీ లుగా, కార్యాలయాలు, అధికారులతో ప్రజల వద్దకే పాలనను తీసుకువచ్చారన్నారు.జిల్లాలలో నిర్మించిన సమీకృత కలెక్టరేట్లు,కమిషనరేట్ కార్యాలయాలు, పలు రాష్ట్రాలలోని సెక్రటేరియట్ ల కన్నా మిన్నగా ఉన్నాయన్నారు.తెలంగాణలో కృష్ణా, గోదావరి జీవ నదులని, మూడున్నర సంవత్సరాల కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టు, రంగనాయక సాగర్, సీతారామ ప్రాజెక్టు నిర్మాణంతోపాటు, శ్రీరామ్ సాగర్ ను ఆధునీకరించి ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తున్నారన్నారు. 2018లో మేనిఫెస్టోలో ప్రకటించిన 99 శాతం పథకాలను అమలుపర్చిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. వైద్య రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావడం తో పాటు జిల్లాకో మెడికల్ కళాశాలను మంజూరు చేసి కార్పొరేట్ వైద్యాన్ని పేద ప్రజలకు చేరువ చేసారన్నారు. నిమ్స్ లాంటి హాస్పిటల్స్ హైదరాబాదులో 4, వరంగల్ లో ఒకటి నిర్మిస్తున్నారన్నారు. పెట్టుబడి పెట్టే సంస్థలు ప్రశాంత వాతావరణం, ప్రభుత్వ ప్రోత్సాహాన్ని ,సాయాన్ని, అన్నిక మౌళిక సదుపాయాలను కోరుకుంటాయని, అటువంటి అనుకూల వాతావరణం హైదరాబాదులోనే ఉందని, అమెరికా తర్వాత గూగుల్, అమెజాన్ లాంటి సంస్థలు హైదరాబాద్ లో తమ శాఖలను ఏర్పాటు చేసుకోవడానికి ముందుకు వచ్చాయన్నారు. కేసిఆర్ అగ్రవర్ణ, బీసీ, ఎస్సీ, మైనారిటీ, అన్ని వర్గాల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, అమలు చేస్తున్నారన్నారు. కెసిఆర్ రంటేనే ఒక చరిత్ర అన్నారు. కారు శరవేగంతో దూసుకు పోతోందని, 80కి పైగా సీట్లతో రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ ఇచ్చే 5 గంటల కరెంటు కావాలా..బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చే 24 గంటల కరెంటు కావాలా! తేల్చుకోవాలన్నారు. అభివృద్ధి ఇలాగే కొనసాగాలంటే కారు గుర్తుకే ఓటు వేసి బిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, రాష్ట్ర నాయకురాలు మూల విజయ రెడ్డి, నాయకులు నడిపెల్లి మురళీధర్ రావు,తానిపర్తి గోపాలరావు, రామమూర్తి,మొగిళి,సింహచలం రత్నాకర్, జక్కుల తిరుపతి, దాసరి ఎల్లయ్య, రవీందర్, అనుముల కళావతి, పిల్లి రమేష్, గోవర్ధన్, ఈదునూరి శంకర్, కాంపెల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా రామగుండం కి మెడికల్ కళాశాల తీసుకువచ్చింది మున్నూరు కాపు ముద్దుబిడ్డ కోరుకంటి చందర్.

**మున్నూరు కాపు ల వెల్ఫేర్సొసైటీ ఏర్పాటు చెద్దాం.**

**మీ బిడ్డ నేను దివించండి మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించండి.**

**మున్నూరు కాపు ఆత్మగౌరవ భవన నిర్మాణానికి**

**5 కోట్ల రూపాయలు మంజూరు చేసింది రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్.**

**రామగుండం ఎమ్మెల్యే టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**





**గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 2/ అక్షరం న్యూస్**
రామగుండం చరిత్రలో నిలిచిపోయేలా రామగుండం నియోజకవర్గంలో మెడికల్ కళాశాలలో తీసుకువచ్చింది మున్నూరు కాపు ముద్దుబిడ్డ కోరుకంటి చందర్.. మున్నూరు కాపు ల సంక్షేమానికి సొసైటీ నిర్మాణం చేద్దామని మున్నూరు కాపులు అందరు ఐక్యంగా ఉండి ఎన్నికల్లో తనను దీవించి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని రామగుండం శాసనసభ్యులు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ లక్ష్మీ నరసింహ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు ఆత్మీయ మహాసభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ... రామగుండం నియోజకవర్గం లోని పెద మున్నూరు కాపు కుటుంబాలకు సహకారం అందించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని అన్నారు. పేద కుటుంబంలో పెళ్లి కానీ ఏదైనా విషాదం జరిగితే వారికి ఆర్థిక చేయూతను అందించాలన్నారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలో మున్నూరు కాపు భవనం నిర్మాణానికి రాష్ట్ర మంత్రివర్యులు కేటీఆర్ స్థలాన్ని కేటాయించాలని తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలను మంజూరు చేశామని చెప్పారు. మున్నూరు కాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మరో రెండు కోట్లు తాము రెండవ సారి ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. రామగుండం నియోజకవర్గం మున్నూరు కాపు ముద్దుబిడ్డ పాలనలోనే అభివృద్ధి జరిగిందని అన్నారు. రామగుండం నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా గెలిచి తర్వాత మెడికల్ కళాశాలను సాధించామని ఈ ప్రాంత దశాబ్దాల కళ నేరవెర్చి కార్పోరేట్ వైద్యం అందుబాటులోకి తెచ్చామన్నారు. 30 కోట్లతో ఐటీ పార్క్ పౌండేషన్ చేయించామని సీనియర్ సివిల్ జడ్జి కోర్టు నిర్మాణం కుర్సికం భూములకు పట్టాలు, సబ్ రిజిస్టర్ కార్యాలయాలు ఏర్పాటు, అంతర్గాం మండలంలో ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు శంకుస్థాపనచేయుంచామన్నారు. రామగుండం లో జరుగుతున్న అభివృద్ధి చూసి ఒర్వలేక తట్టుకోలేక ప్రతిపక్ష పార్టీలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. మీ బిడ్డను నెను మీరు మళ్లి ఎమ్మెల్యే గా దివించాలని కారు గుర్తు కు ఓటు వేయాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం మున్నూరు కాపు మహాసభ కెసిఆర్ రుణం తీసుకుంటామని ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి రెండవ సారి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ను కేసీఆర్ ని హ్యాట్రిక్ సిఎంగా గెలిపిస్తామని తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కౌశిక హరి కార్పొరేటర్లు బోడ్డు రజిత రవీందర్ దాతు శ్రీనివాస్ కొమ్ము వేణుగోపాల్ కౌశిక లత రాకం లతా దామోదర్ ధరణి స్వరూప జలపతి మున్నూరు కాపు సంఘ నాయకులు ముచ్చకుర్తి చంద్రమౌళి తోట వేణు ఇనుముల సత్యం నాయుని శంకర్ మల్క రామస్వామి తోట అనసూర్య చెలకలపల్లి శ్రీనివాస్ మిట్ట తిరుపతి బానకర్ ఆడప శ్రీనివాస్ మెతుకు దేవరాజ్ గండు శ్రావన్ చెలకలపల్లి సతీశ్ భూరుగు వంశీకృష్ణ నాయుని భాగ్యలక్ష్మి శ్రీనివాస్ పుట్ట రమేష్ స్వామి వివేక్ భూదార్థి శ్రీనివాస్ ఇసంపల్లి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామన ఎమ్మెల్యే షిండేకు ప్రచారంలో స్వాగతాలు

**మద్నూర్ / నవంబర్ 02(అక్షరం న్యూస్ - కామారెడ్డి )**

ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే హన్మంత్ షిండే కు పలు గ్రామాలలో బ్యాండులు పెట్టి స్వాగలతో ప్రచారం నిర్వహించడం జరుగుతుంది. గురువారం రోజున మద్నూర్ మండలంలోని పెద్ద తదుగురు , చిన్న తడుగుర్ , ఖరాగ్ , అంతపూర్ , సోముర్ గ్రామాలలో ఎమ్మెల్యే షిండే స్థానిక కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఆయా గ్రామాలలో ఎమ్మెల్యే షిండే గ్రామ ప్రజలకు అవగాహన కాలుగే విధంగా సంక్షేమ పథకాలు , గ్రామాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు , సౌకర్యాలు , సిసి రోడ్ల వ్యవస్థ , ప్రభుత్వ పథకాలు లబ్దిదారులకు కలుగుతున్నటువంటి ఫలాలు తెలియజేయడం జరిగింది. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక ప్రజలకు ముఖ్యమంత్రి కేసీర్ ప్రజల పాలన అందించడం జరిగిందని తెలిపారు. ఇతర పార్టీల యొక్క మాయ మాటలకూ లోను కాకుండా అభివృద్ధి తొడ్పాటు అందిస్తున్న నాకు కారు గుర్తుకు ఓటు వేసి నన్ను ఆశీర్వదించాలని కోరారు. రాష్ట్రంలో మరో సారి మీ యొక్క ఆశీర్వాదం తో పట్టాలు చేపట్టి ప్రజలకు మేలు కలుగే పాలన అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి రాగానే రైతులకు రైతు బందు ఒక ఎకరానికి రెండు పంటలకు 12వేల రూపాయలు పంట సాగు కోసం అందించడం జరుగుతుందని తెలిపారు. ఏ రాష్ట్రంలో ఇవ్వని 24 గంటల కరెంటును కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీర్ రైతుల జీవితాలు వారి కుటుంబాలు బాగు కోసం 24 గంటల ఉచిత కరెంటు అంధించి సహకారం అందించడం జరుగుతుందని తెలిపారు.ఆయా గ్రామాలలో స్థానిక సర్పంచులు , కార్యకర్తల సహకారం తో గ్రామ గ్రామాలకు ఇప్పటి వరకు చేసినటువంటి అభివృద్ధి పనులు , సంక్షేమ పథకాలు , మిగిలిన పనులు పూర్తి స్థాయిగా అధికారంలోకి రాగనే పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు బి. ఆర్. ఎస్. ప్రభుత్వం ద్వారా సహకారాలు అందించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే ఎన్నికలు ఓటు వేసే నవంబర్ 30 న కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెల్పించి గ్రామ అభివృద్ధిలకు భాగస్వామ్యులు కావాలని కోరారు. ప్రతి ఒక్కరు పెన్షన్ దార్లు, వికలాంగులు , వ్యవసాయ రైతులు ,



వృద్దులు, వితంతులు కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ బీజేపీ పార్టీ నాయకుల యొక్క మాటలను నమ్మకుండా కేవలం కారు గుర్తుకు ఓటు వేసి అసెంబ్లీకి కారులోనే సాగ పంపాలని ఓటర్లను ఎమ్మెల్యే హన్మంత్ షిండే ప్రచార భాగంగా కోరడం జరిగింది. ఆయా గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే షిండే , పార్టీ మండల అధ్యక్షులు బన్సీ పటేల్, మాజీ జడ్పీటీసీ బస్వారాజ్ పటేల్, కాశినాథ్ పటేల్ , పాండురంగ్ పటేల్, శంకర్ పటేల్, సొసైటీ చైర్మన్లు శ్రీనివాస్ పటేల్, రామ్ పటేల్, సర్పంచులు ధరస్వార్ సురేష్, గఫ్ఫార్ పటేల్, యం. కె పటేల్, చాంద్ పటేల్, మొయిన్ పటేల్, శంకర్ పటేల్, భీమ్ రావు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కెసిఆర్ ఫ్యామిలీ స్కామ్‌ల ఫ్యామిలీ



**హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.**
పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్ లో పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐసీసీ స్పోక్ పర్సన్ డాలి శర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణలో కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కల్వకుంట్ల ఫ్యామిలీ కాదు స్కాముల ఫ్యామిలీ అని హెద్దేవ చేశారు. ఫ్యామిలీ మొత్తం ఏటీఎంల వాడుకున్నారని, నిరుద్యోగులను దళితులను బీసీలను గిరిజనులను అన్ని రకాల సామాజిక వర్గాలను మోసం చేశారని, పేపర్ లీక్ లతో వరంగల్ జిల్లాకు చెందిన ప్రవళిక అనే విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఆమె ఆత్మహత్యను కూడా తప్పుదోవ పట్టిస్తూ అవమానించారని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంతోనే ఆరు గ్యారెంటీలను కచ్చితంగా అమలు చేస్తామని తెలిపారు. ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దని జీవితం ముఖ్యమని సూచించారు. బిజెపి బీఆర్ఎస్ రెండు ఒకటేనని, ఇద్దరు కలిసి కాంగ్రెస్ ను ఓడించాలని అనుకుంటున్నారని, తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడానికి మందు, డబ్బులు పంచాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల కోసం బడుగు బలహీన వర్గాల కోసం ఆదివాసుల కోసం దళితుల కోసం పనిచేస్తుందని తెలిపారు. తెలంగాణలో కచ్చితంగా 80 సీట్లకు పైగా వస్తాయని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజేశ్వరరావు, కౌన్సిలర్ జయమ్మ, కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం లో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషి చేయాలి

## రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్



**జ్యోతి నగర్ నవంబర్ 2 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేసేందుకు కృషిచేయాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గురువారం ఎన్టీపీసీ లక్ష్మి నరసింహ గార్డెన్స్ లో మూర్మూర్ మాజీ సర్పంచ్ గోపు కోమురయ్య యాదవ్, యాదాల రాజు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. అధే విధంగా అంతర్గాం కు చెందిన యువకులు నందా సంజీవ్ సాగర్ అనిల్ సాయి వీర్రాజు నాయకులు కొల సంతోష్ గౌడ్ ఆధ్వర్యంలో బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. మన బతుకులు బీఆర్ఎస్ పార్టీతోనే మారుతాయని తెలంగాణ రాష్టం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి వివరించాలని బీ.ఆర్.ఎస్ మ్యానిఫెస్టో ప్రజలకు తెలిపి ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీ గెలుపు కృషి చేయాలన్నారు.

## పరకాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ రావు.

**హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.**
పరకాల నియోజకవర్గం బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ రావు బయోడేటా.
డా. పగడాల కాళీ ప్రసాద్ రావు
వయస్సు: 59 సంవత్సరాలు
పుట్టిన తేదీ: 22 ఫిబ్రవరి 1964
పుట్టిన ఊరు: రేపాక (భూపాలపల్లి జిల్లా)
ఎంబిబిఎస్: కాకతీయ మెడికల్ కాలేజీ
పోస్ట్ గ్రాడ్యుయేషన్: ఆర్థోపెడిక్స్, కేఎంసి (గోల్డ్ మెడల్)
ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు 2023-2024
కుటుంబ చరిత్ర
భార్య: డా. స్వర్ణలత ఎంబిబిఎస్ డీజీవో
కుమార్తెలు: డా.పి.తేజస్వి (ఎమ్మెస్ ఆప్తాల్)బీ
డా.పి.యశస్వి (ఎంబిబిఎస్)
అల్లుడు: డా. అనురాగ్ గుర్రం (ఎంఎస్ ఆర్థో)
- విజయాలు
పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ ఆర్థోపెడిక్స్, కాకతీయ మెడికల్ కాలేజ్ లో గోల్డ్ మెడల్.



తెలంగాణలోని అత్యంత సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్ & ట్రామా కేర్ స్పెషలిస్టలలో ఒకరు.
వరంగల్‌లో మొదటి కార్పొరేట్ ఆసుపత్రి. అనేక అత్యాధునిక శస్త్ర చికిత్సలను ప్రవేశపెట్టింది.
కార్పొరేట్ హాస్పిటల్ & హెల్త్‌కేర్ పేదలకు అందుబాటులోకి వచ్చింది ్ అతని మానవీయ, రోగి కేంద్రీకృత, దయతో కూడిన విధానానికి “బీదోల్ల డాక్టర్” అని పిలుస్తారు. 1000 కేసులకు ఉచిత చికిత్స అందించిన ఉత్తమ డాక్టర్.
బెస్ట్ డాక్టర్, 2008లో వరంగల్ కేఎంసి అలుమ్ని కన్వీనర్
ఐఎంఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, 2023-2024

## కాంగ్రెస్ అంటేనే భోగస్ - భోగస్ అంటేనే కాంగ్రెస్

రాజన్న సిరిసిల్ల టౌన్/ నవంబర్ - 2 (అక్షరం న్యూస్):
కాంగ్రెస్ పథకాలను నమ్మవద్దని బి.ఆర్. ఎస్ టౌన్ యూత్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి. ఆర్.ఎస్ యూత్ అధ్యక్షులు సుంకపాక మనోజ్ కుమార్ మాటాడుతూ కాంగ్రెస్ అంటేనే భోగస్, భోగస్ అంటేనే కాంగ్రెస్ అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు 6 పథకాలు అంటూ ముందుకు వస్తున్నా రని వీటిని నమ్మవద్ద ని అన్నారు. అధికారం కోసం కాంగ్రెస్ నాయకులు వస్తున్నారని అభివృద్ధి కోసం కెసిఆర్ వస్తున్నారని అన్నారు. ప్రజలు ఆలోచిం చండి బి.ఆర్.ఎస్ ప్రభుత్వం అధికారంలో కి రాకపోతే ఇప్పుడు ఉన్న సంక్షేమ పథకాలు ఆగిపోయే ప్రమాదం ఉందని ఆరోపించారు. కాబట్టి ప్రజలు ఆలోచించం డి గతంలో ఉన్న సంక్షేమ పథకాలు మళ్ళీ కొనసాగాలంటే, ఇప్పుడు వచ్చే అద్భుత మైన సంక్షేమ పథకాలు రావాలి అంటే మళ్ళీ బి.ఆర్.ఎస్ ప్రభుత్వంను కెసిఆర్ ని గెలిపించండన్నా రు. ఈ కార్యక్రమంలో మునీర్, వరున్, అంజాద్, షాద, గబ్బర్, అమ్ము, నరేష్, సామలశ్రీనివాస్ పాల్గొన్నారు.



## పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళి ప్రసాద్ రావు.

### పరకాలలో సంబరాలు జరుపుకున్న బిజెపి శ్రేణులు.

హనుమకొండ /పరకాల/ నవంబర్ 02,అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ కాళీ ప్రసాద్ ను ప్రకటించడంతో గురువారం రోజు పరకాల పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో బిజెపి పార్టీ బిసి ముఖ్యమంత్రిని ప్రకటించడంతో తెలంగాణ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టి, బీసీ ప్రజలందరూ ముక్తకంఠంతో రాష్ట్రంలో బిజెపి పార్టీని గెలిపించిన కృషి చేస్తున్నారు. అందులో భాగంగా పరకాల నియోజకవర్గంలో సైతం బీసీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాద్ పేరు ప్రకటించడంతో పరకాల బహుజనులందరూ ఎమ్మెల్యేగా బీసీ అభ్యర్థి డాక్టర్ కాళి ప్రసాద్ ను గెలిపించేందుకు సిద్ధమయ్యారని రాబోయే ఎన్నికల్లో పరకాలలో గెలిచేది బిజెపి పార్టీ అని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు మిడిదొడ్డి నరేష్, మోర్చాల అధ్యక్షులు గోనెల నరసింహ, ఆకుల రాంబాబు, పాలకుర్తి ప్రతాపు, నాయకులు ధర్నా నారాయణదాసు, దుబాసి వెంకటస్వామి, బూత్ అధ్యక్షులు దాసరి వెంకటేశ్వర్లు, పిట్ట కిషోర్, ముత్యాల దేవేందర్, బలభద్ర రాజు,ఒంటేరు వీరేష్, పుల్లట్ల కృపేందర్ రెడ్డి, చెరిపల్లి సునీల్, చెక్క నాగరాజు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జండా ఎగరావేయడం ఖాయం

-సర్వేలన్ని కాంగ్రెస్ వైపే ఉన్నాయి
-అధికార పార్టీ ఎమ్మెల్యే అవినీతికి చరమగీతం పడే సమయం వచ్చింది
-మీ ఉత్సాహం చూస్తుంటే ప్రత్యర్థికి డిపాజిట్ కూడా దక్కేలా లేదు
- ఏఐసీసీ పరిశీలకులు, మహారాష్ట్ర రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ యంగ్ బ్రిగేడ్ సుదీప్ చాకోటే
- పెద్దపల్లి నియోజకవర్గ బూత్ పరిశీలకులు వైద్యుల అంజన్ కుమర్
-బూత్ కోఆర్డినేటర్లకు అవగాహన కార్యక్రమం
-ఎన్ని జన్మలెత్తినా మీ రుణం తీర్చుకోలేను.. జీవితాంతం రుణపడి ఉంట
-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ రమణారావు

పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 2 అక్షరం న్యూస్

రాష్ట్రంలో మరియు పెద్దపల్లి ప్రజలు కొత్త మార్పు కోరుకుంటున్నారని, పెద్దపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి చింతకుంట విజయరమణా రావు గెలుపు ఖాయమని సర్వేలన్నీ ఆయనకు అనుకూలంగా ఉన్నాయని ఎ ఎస్ ఎస్ సి పరిశీలకులు మహారాష్ట్ర కాంగ్రెస్ సేవా దళ్ యంగ్ బ్రిగెడ్ సుదీప్ చాకోటి పేర్కొన్నారు. పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని ఆర్ఆర్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన పెద్దపల్లి నియోకవర్గ ముఖ్య నాయకుల, బూత్, గ్రామ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి విచ్చేసిన పెద్దపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకుల, కార్యకర్తల, బూత్ కమిటీ, సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల ముఖ్య సమావేశానికి విచ్చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలో లేకున్నా



ఎన్నో యేండ్లుగా కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేస్తున్న కార్యకర్తలకు, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ చేసిన ఆరు గ్యారెంటీ పథకాలు రాబోయే రోజుల్లో రాష్ట్రనికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. రానున్న ఎన్నికల్లో 28 రోజులు ప్రతి ఒక్కరు ఒక్క ఉద్యమంలా పని చేయాలనీ పెద్దపల్లి నియోజకవర్గంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజ్జన్న గెలుపు కోసం అహర్నిశలు కృషి చేయాలనీ అన్నారు. రాష్ట్రంలో మరియు పెద్దపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే చేస్తున్న అవినీతికి చరమగీతం పాడాలని, ప్రతి పథకాలలో అవినీతి అడ్డగోలుగా చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, యువకులు మరియు తదితరులు పాల్గొన్నారు..

## కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఝలక్

- బీఎస్పీలో చేరిన పెద్దపల్లి కీలక రాజకీయ నేతలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
- బీఎస్పి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- బీఎస్పీ లోకి కాంగ్రెస్ నేత ఈర్ల, బీఆర్ఎస్ జడ్పిటిసి బండారి, కౌన్సిలర్ పురుషోత్తం



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 2 అక్షరం న్యూస్

బహుజన సమాజ్ పార్టీ బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష ఆధ్వర్యంలో నేడు బీఎస్పీ రాష్ట్ర కార్యాలయం నందు పెద్దపల్లి నియోజకవర్గం నుండి భారీ ఎత్తున బీఎస్పీలో చేరడం జరిగింది. వారిలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పెద్దపల్లి మండల మాజీ జడ్పిటిసి ఈర్ల కొమురయ్య (కాంగ్రెస్ పార్టీ), ప్రస్తుత పెద్దపల్లి జడ్పిటిసి బండారి రామ్మూర్తి (బీఆర్ఎస్), పెద్దపల్లి కౌన్సిలర్ పోతాని పురుషోత్తం (బీఆర్ఎస్), సుల్తానాబాద్ జెడ్పిటిసిగా పోటీ చేసిన ఆరేపల్లి మధు, జూలపల్లి గ్రామ మాజీ ఎంపీటీసీ ఒగ్గు మల్లేశం, వడకాపూర్ గ్రామ 1వ వార్డ్ మెంబర్ జెట్టి కుమార్, ర్యాకల్ దేవ్ పల్లి గ్రామ ప్రస్తుత వార్డ్ మెంబర్లు 1వ వార్డ్ గరికాటి లక్ష్మి, 2వ వార్డ్ పూసల శంకరమ్మ, జూలపల్లి గ్రామ 6వ వార్డ్ నెంబర్ ఒప్పనపల్లి లక్ష్మి వివిధ గ్రామాల వార్డ్ మెంబర్లు మాజీ వార్డ్ మెంబర్లు, పలువురు నేతలు చేరగా, వారికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అగ్రవర్ణాల పార్టీల దోపిడీ జెండాలు మోయలేక, నేడు రాష్ట్రవ్యాప్తంగా ఎంతోమంది బీఎస్పీని ఆదరిస్తున్నారు అన్నారు, గడిలో ఉండి బానిసల బతకడం కన్నా గుడిసెలో ఉండి రాజుగా బతకడం మేలన్నారు, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష గారిని భారీ మెజార్టీతో గెలిపించి పెద్దపల్లి నుండి అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత పెద్దపల్లి వాసుల అందరిపై ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష, అసెంబ్లీ మహిళ కో కన్వీనర్ దేశబోయిన అఖిల, సుల్తానాబాద్ మండల కోశాధికారి అల్లేపు చంద్రశేఖర్, ఓదెల మండల బిఎస్పి నాయకులు మాచర్ల నవీన్, మాటూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## యువత బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ధి ఇంటింటికి వివరించాలి

### బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ



కొడకండ్ల, నవంబర్02(అక్షరం న్యూస్):
బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు,దయన్న గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత,కార్యకర్తలు పార్టీకి సైనికుల వలే పని చేసి,పార్టీ గెలుపుకు,దయన్న గెలుపుకు కృషి చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ,మండల బీఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు భాను కిరణ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో మండల యూత్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సిందె రామోజీ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గాన్ని, కొడకండ్ల మండలాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఎనలేని అభివృద్ధి చేశారని, చేసిన అభివృద్ధిని ఓటు ద్వారా మరోసారి గెలిపించుకోవాలని ఆయన కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం తెచ్చిన సంక్షేమ పథకాలు,చేసిన అభివృద్ధి ఇంటింటికి వివరించి బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి తీగల సందీప్,మండల యూత్ ఉపాధ్యక్షుడు కుంచం హరీష్, మండల యూత్ నాయకులు వీరేశ్,కె.యాకన్న,నక్క అశోక్, తండ ఉపేందర్, మధు,సోమన్న,రాకేష్, రాము,మహేందర్,దేవన్న,శోభన్, సాయి,షన్న,వెంకట్,కరుణాకర్, సాయి,శోభన్, నరేశ్, వెంకటేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు నిష్పక్షపాతంగా, పకడ్బంధీగా నిర్వహించాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల బ్యూరో/నవంబర్-02(అక్షరం న్యూస్)



సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు రేపటి నుండి నామినేషన్ల పక్రియ ప్రారంభమవుతున్న నేపథ్యంలో చెక్ పోస్ట్ ల వద్ద వాహన తనిఖీలుచెక్‌పోస్ట్‌ల వద్ద పటిష్ట నిఘా చర్యలు చేపట్టి విస్తృత తనిఖీలు నిర్వహించాలని, నగదు, మద్యం రవాణాను నియంత్రించాలనినిష్పక్షపాతంగా, పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చెక్ పోస్ట్ ల వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లెల్ల,వెంకట రావు పల్లి-బదనకల్,పెద్దమ్మ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లను తనిఖీ చేశారు. అనంతరం వచ్చే వాహన తనిఖీలు చేశారు. వాహనాలను నమోదు చేసిన రిజిస్టర్ ను పరిశీలించడంతో పాటు, ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యహరించడం తో పాటు, వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే డయల్ 100 కి లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడిన, ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట డీఎస్పీ ఉదయ్ రెడ్డి ,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు..

## ఎన్నికల నేపథ్యంలో సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా...!

### అభ్యంతరకరమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు.

### వేములవాడ పట్టణ సిఐ కరుణాకర్ హెచ్చరిక.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వివాదాస్పదమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ పట్టణ సిఐ పి కరుణాకర్ హెచ్చరించారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల గడువు దగ్గర పడుతున్న తరుణంలో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని, ప్రత్యర్థి రాజకీయ పక్షాలను లక్ష్యంగా చేసుకొని కొన్ని వర్గాల మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఫేస్ బుక్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా ప్లాట్ఫాములపై ఏ రకమైన అభ్యంతరకరమైన పోస్టులు పెట్టినా తక్షణమే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికల సందర్భంగా తప్పుడు ప్రచారాలను చేయవద్దని, శాంతి భద్రతలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేసే వారి పైన కూడా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించి సహకరించాలని సీఐ కరుణాకర్ విజ్ఞప్తి చేశారు.

## ఎక్సైజ్ శాఖ దాడులు. ... 436 కేసులు నమోదు

### .. 137 మంది అరెస్ట్ ....1167 లీటర్ల గుడుంబా ధ్వంసం

### పెద్దపల్లి జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ శాఖ అధికారి మహిపాల్ రెడ్డి



పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 2 అక్షరం న్యూస్

రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా నాలుగు ఎక్సైజ్ స్టేషన్ల పరిధిలో ఎక్సైజ్ అధికారులు దాడులు ముమ్మరం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన తేది : 09.10.2023 నుండి 01.11.2023 వరకు పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ (436) కేసులు నమోదుచేసి, (137) వ్యక్తులనుఅరెస్ట్ చేయడం జరిగింది. (1,167) లీటర్ల గుడుంబా, (1,855) కేజీల బెల్లం, (1,352.28) స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ శాఖ అధికారి మైపాల్ రెడ్డి వెల్లడించారు. (6) ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని, (48,570) లీటర్ల బెల్లం పాణకాన్ని ధ్వంసం చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇట్టి కేసులలో స్వాధీనం చేసుకున్న గుడుంబా, బెల్లం, మద్యం,వాహనాలు మరియు ధ్వంసం చేసిన బెల్లం పాణకం విలువ రూ. 75,15,676౦౦. ఉంటుందని తెలిపారు. మద్యం వినియోగదారులు వారు కొనుగోలు చేసిన మద్యం బాటిల్ యొక్క కచ్చితత్వాన్నితెలుసుకోవడానికి Verit appద్వారా క్యూఆర్ కోడ్ ని స్కాన్ చేసి తెలుసుకోవచ్చును. తెలంగాణ శాసనసభకు జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఎక్సైజ్ కు సంబంధించిన నేరాల సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ "1800-425-2523లిద్వారా ప్రజలు తెలియజేయవచ్చునని సూచించారు. మరియు పెద్దపల్లి జిల్లాకు సంబంధించి ఈ క్రింది నంబర్లకు సంప్రదించవచ్చని కోరారు 1. జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి87126 58814,87126 58817,87126 58818,87126 58819,87126 58820,87126 588162. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, పెద్దపల్లి 3. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, రామగుండం4. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, సుల్తానాబాద్5. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, మంథనిఎక్సైజ్ ఇన్స్పెక్టర్, పెద్దపల్లి టాస్క్ ఫోర్స్6. "(ఆర్. మహిపాల్ రెడ్డి)పెద్దపల్లి ఎక్సైజ్ అధికారి.

## న్యాయవాదులంటే ఎనలేని గౌరవం ఉంది...!

### బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):
తన తండ్రి స్వయానా న్యాయవాది కావడంతో పాటు న్యాయ శాఖ మంత్రిగా సేవలు అందించడంతో న్యాయవాద కుటుంబం నుంచి వచ్చిన తనకు న్యాయవాదులంటే ఎనలేని గౌరవం ఉందని, బి.ఆర్.ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు అన్నారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ బోయినిపల్లి వినోద్ కుమార్ తో కలిసి గురువారం వేములవాడ పట్టణంలోని బార్ అసోసియేషన్ వద్ద అసోసియేషన్ సభ్యులను మర్యాదపూర్వకంగా కలిసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా చల్మెడ మాట్లాడుతూ సమాజంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన న్యాయవాద వృత్తి వల్లనే తమ కుటుంబం ఈనాడు ఇంతటి స్థాయికి ఎదిగిందని అన్నారు. నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న తనకు ఒక్క అవకాశం ఇస్తే, న్యాయవాదుల కష్టాలు తెలిసిన వాడిగా రాబోయే రోజుల్లో వేములవాడ కోర్టులో పెండింగ్ లో ఉన్న అన్ని రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, కార్యదర్శి నక్క దివాకర్, ఉపాధ్యక్షుడు గడ్డం సత్యనారాయణ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రేగుల దేవేందర్, పురుషోత్తం, చెర్ల ఆనంద్ కుమార్, నర్సింగరావు, అనిల్ కుమార్, సుధాకర్ రెడ్డి, సుజీవన్, కిషోర్ రావు, బొడ్డు ప్రశాంత్, రజనీకాంత్, నాగుల సంపత్ గౌడ్, మహిళ న్యాయవాది అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం అవ్వాలి

-కచ్చితంగా బీ ఫామ్ మనకే వస్తుంది.
-ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దు.
-ముఖ్య నాయకులను కలిసి ప్రచారం ప్రారంభించిన.
-అలంపూర్ శాసన సభ్యులు అభ్యర్థి డాక్టర్ వియం అబ్రహం



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్02/అక్షరం న్యూస్:-
మండల పరిధిలోఇటిక్యాల మండలం కేంద్రంలో వివిధ గ్రామాలలో చాగపురం,సాబాద్ గ్రామం నుండి ఎన్నికల శంఖారావం పూరించిన. ముఖ్య నాయకులను కలిసి ప్రచారం ప్రారంభించిన. అలంపూర్ శాసన సభ్యులు అభ్యర్థి డాక్టర్ వియం అబ్రహం. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి డా వియం అబ్రహం మాట్లాడుతూ కచ్చితంగా బీ ఫామ్ మనకే వస్తుంది. ఎవ్వరూ కూడా అధైర్య పడవద్దు. తెలంగాణకు పర్యాయపదం ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. గెలిచేది బీఆర్ఎస్ పార్టీనే యుద్ధానికి బీఆర్ఎస్ సైనికులు సన్నద్ధం అవ్వాలి. మాతో పాటు గడ గడపకు మ్యానిఫెస్టోను చేర్చే బాధ్యత బీఆర్ఎస్ శ్రేణులదే. కెసిఆర్ కి వ్యతిరేకంగా ఏకమవుతున్న శత్రువుల నాటకాలకు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి. కాంగ్రెస్ హామీలు నీటిమూటలే అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిదులు మరియు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి, యువజన విభాగం సమ్మేళనం విజయవంతం అయ్యేందుకు కృషి చేయండి...!

రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):



నవంబర్ 6న వేములవాడ పట్టణంలో నిర్వహించబోయే బి.ఆర్.ఎస్ పార్టీ విద్యార్థి, యువజన విభాగం సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ సూచించారు. గురువారం వేములవాడ పట్టణంలోని బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు నివాసంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు పుల్కం రాజు అధ్యక్షతన వేములవాడ పట్టణ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వినోద్ కుమార్ మాట్లాడుతూ 6వ తేదీన నిర్వహించే ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ తో పాటు మరికొంత మంది ప్రముఖులు హాజరుకానున్నారని, ఈ క్రమంలో ఈ సమ్మేళనానికి పెద్ద ఎత్తున యువకులు, విద్యార్థులు తరలివచ్చేలా చూడాలని దిశానిర్దేశం చేశారు. అట్లాగే వేములవాడ మున్సిపల్ లో కొన్ని చిన్న చిన్న సమస్యలు ఉన్నప్పటికి గతంతో పోలిస్తే ఎంతో అభివృద్ధి చెందిందని, ఇటీవలే రాజన్న ఆలయం ముందు రోడ్డు విస్తరణ కొరకు రూ.35 కోట్లు మంజూరయ్యాయని, రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తీసుకువచ్చి వేములవాడ పట్టణాన్ని, దేవాలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసే బాధ్యత బి.ఆర్.ఎస్ పార్టీ తీసుకుంటుందని, రాబోయే ఎన్నికల్లో పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు గెలుపు కొరకు అందరూ కలసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు, మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి లతో పాటు బి.ఆర్.ఎస్ పార్టీ కౌన్సిలర్లు,కో-అప్షన్ సభ్యులు, వార్డ్ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఇంటి ఇంటికి బొట్టు కార్యక్రమం



జనగామ/పాలకుర్తి/ నవంబర్ 02/ అక్షరం న్యూస్/
తెలంగాణ రాష్ట్రంలో వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కు ఓట్లు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఇంటింటికి బొట్టు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించిన జడ్పిటిసి పుస్కూరి శ్రీనివాసరావు. గ్రామం లో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేణులతో కలిసి నినాదాలు చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అడిగారు. ఓట్ల కోసం ఇండ్ల ముందుకు వచ్చిన బిఆర్ఎస్ బృందానికి జనాలు అపూర్వ స్వాగతాలు పడుతున్నారని, ప్రతి ఒక్కరూ దయాకర్ రావు కారు గుర్తుకు ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో పార్టీ ఎన్నికల పరిశీలకుడు పుల్లూరి అశోక్ కుమార్ మండల ఇంచార్జి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ పార్టీల అధ్యక్షులు పోశాల వెంకన్న, గుగులోత్ ధర్మ వెంకన్న, పెండ్లి మనోహర్, ఎంపిటిసి గుగులోత్ వసంత జుమ్మిలాల్, సర్పంచ్ లు గుగులోత్ వాలు నాయక్, బానోత్ మహేందర్ నాయక్, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల కో - ఆర్డినేటర్ మల్లేష్ గర్వందుల, నాయకులు సంపతి శ్రీపాల్ రెడ్డి, ఉరుమడ్ల రాజన్న,పుర్మ రఘుపాల్ రెడ్డి, గ్రామ రైతు కో ఆర్డినేటర్ గర్వందుల మధు,తంగేళ్ళపల్లి యాకయ్య ఉప సర్పంచ్ వార్డ్ సభ్యులు కొరిపెల్లి రామిరెడ్డి,దయ్యాల సుధాకర్, తాళ్లపెల్లి యాకయ్య, పార్టీ నాయకులు నాయకులు గర్వందుల వీరాస్వామి, దిండిగాల వెంకన్న, తాళ్ళపల్లి సోమయ్య, తాళ్లపల్లి దుబ్బ యాకయ్య, వంగాల సోమయ్య, తాళ్లపల్లి సమ్మయ్య, ఏర్పుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు మౌనం వీడండి,

### -జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ రితిరాజ్.



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలో
మహిళలు మౌనం వీడండి, నిర్భయంగా తమ పై జరిగే వేదింపులను పోలీస్ షీ టీమ్స్ కు జోగుళాంబ గద్వాల్ జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలియజేయండి. అనంతరం మహిళలు, యువతులు తమ పై జరిగే వేదింపులకు సంబందించి ఎలాంటి సమస్యలు ఉన్న మౌనం వీడి నిర్భయంగా పోలీస్ షి టీమ్స్ కు తెలియజేయాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. గద్వాల్ డిఎస్పీ పి వేంకటేశ్వర్లు పర్యవేక్షణలో నడిచే షీ టీమ్స్ పనితీరును గత నెలకు సంభందించిన వివరాలనూ ఒక ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ తెలియజేశారు. గత నెల రోజులకు సంబందించి బాధితుల నుండి షి టీమ్ కు 09 ఫిర్యాదులు అందగా వాటిలో 7 పెట్టీ కేసులు,02 ఎఫ్ఐఆర్ కేసులు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ఎక్కడైనా,ఎప్పుడైనా అమ్మాయిలు,మహిళలను వేధించే ఆకతాయిలకు జోగుళాంబ గద్వాల్ షీ టీమ్స్ పోలీసులు వారికి కళ్లెం వేస్తున్నారు అని తెలిపారు. జిల్లా లో బస్టాండ్‌లు,రైల్వే స్టేషన్లు,పాఠశాలలు,కాలేజీలు, బహిరంగ ప్రదేశాలలో మఫ్టీలో తిరుగుతూ డెకాయ్ ఆపరేషన్లు చేస్తున్నారు. మహిళలను వెంబడిస్తూ వేధించే పోకిరీల చేష్టలను సాక్ష్యాధారాలతో సహా పట్టుకొని న్యాయస్థానంలో హాజరు పరుస్తున్నా ఎస్పి తెలిపారు.

## నేడు బీఆర్ఎస్‌లోకి
# కాసాని జ్ఞానేశ్వర్

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
తెలంగాణ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ బీఆర్ఎస్‌లో చేరనున్నారు. శుక్రవారం ఉదయం 11.30 గంటలకు సీఎం కేసీఆర్ సమక్షంలో కండువా కప్పుకోనున్నారు. తెలంగాణ ఎన్నికల్లో తెలుగు దేశం పోటీ చేయవద్దని చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కాసాని ఆ పార్టీ అధ్యక్ష పదవికి, పార్టీకి రాజీనామా చేశారు. తెలుగుదేశం పార్టీ ఉండగా.. ఉన్న పార్టీని కాదని మరొక పార్టీని ఎన్నికల్లో గెలిపించాలనే లక్ష్యంతో చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ తన పదవికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధ్యక్షుడికి లేఖ కూడా రాశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్, సీఎం కేసీఆర్ నాయకత్వంలో అయితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే ఉద్దేశంతో బీఆర్ఎస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. ముదిరాజ్ సామాజిక వర్గంలో పట్టున్న నేతగా కాసాని జ్ఞానేశ్వర్‌కు గుర్తింపు ఉన్నది.

## బీఆర్ఎస్‌ను ఓడించడం
# ఎవరితరం కాదు

**ఎమ్మెల్సీ కవిత**

భోదన్, నవంబర్2 (అక్షరం న్యూస్)
రాజకీయంగా సీఎం కేసీఆర్‌ను కొట్టాలంటే మరో కేసీఆరే పుట్టాలని.. బీఆర్ఎస్‌ను ఓడించడం ఎవరితరం కాదని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. బోధన్‌లో జరిగిన మహా యువగర్జన సభలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో యువత ముందునడిచిందని, ఎత్తిన పిడికిలి దించకుండా ఉద్యమించారని గుర్తు చేశారు. నాకేందని అనుకుంటే దేశానికి స్వతంత్రం వచ్చేది కాదన్నారు. తెలంగాణ సైతం వచ్చేది కాదని, ఆ క్రమంలో ఎన్నికలు వచ్చాయి కాబట్టి బాధ్యత తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించాలని కోరారు. ఇంటింటికి వెళ్లి ప్రతి గుండెను తట్టి ఓట్లు వేయించాలన్నారు. అభివృద్ధిపై ఆశ ఉన్న యువకులు కదలాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ యువ విభాగం బాధ్యతను తీసుకోవాలని సూచించారు.

%రాష్ట్రంలో కేసీఆర్ పథకం చేరని ఇల్లు లేదన్నారు. ప్రతి ఇంటి నుంచి పార్టీకి ఓట్లు వేయించాలన్నారు. బోధన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి పీ సుదర్శన్ రెడ్డిని గెలిపించడంతో ప్రజలకు ఏ మాత్రం లాభం లేదన్నారు. షకీల్‌ను 50వేలపైగా మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అభ్యర్థి సుదర్శన్ రెడ్డి గెలిస్తే పొద్దు పొడుసుడు ఉందని, కేవలం పొద్దుగూకుడే ఉంటుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయంలో భారీ నీటి పారుదలశాఖ మంత్రిగా పనిచేసిన సుదర్శన్ రెడ్డి కేవలం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ధనయజ్ఞానికి సహకరించారు తప్పా బోధన్ ప్రాంతానికి చుక్క నీరు కూడా తేలేదని విమర్శించారు.

ఆయన సొంత గ్రామం సిర్నపల్లిలో చెరువుకు షకీల్ రూ.53 లక్షలతో మరమ్మతు చేయించారు తప్పా.. ఆయన రూపాయి తీసుకురాలేదన్నారు. బీజేపీ అభ్యర్థి మోహన్ రెడ్డి స్వగ్రామయంలో చెరువులను షకీలే బాగు చేయించారన్నారు. ఈ ప్రాంత అభివృద్ధికి సీఎం కేసీఆర్ రూ.17కోట్ల నిధులు ఇచ్చారని తెలిపారు. సుదర్శన్ రెడ్డి గ్రామానికే రూ.7కోట్లు ఖర్చు చేశామని వివరించారు. తెలంగాణ ఉద్యమ నినాదమైన నీళ్లు, నిధులు, నియామకాలను సంపూర్ణంగా అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. రైతుబంధు రాని ఇల్లు లేదని స్పష్టం చేశారు. బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణలో అదే స్ఫూర్తితో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.

## శ్రీహరికోటకు 'స్కైరూట్' రాకెట్

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**

టీ హబ్ కేంద్రంగా మొదలైన 'స్కైరూట్' సొంతంగా రాకెట్ ప్రయోగాలను సంబంధించిన యంత్ర పరికరాలను రూపొందిస్తున్నది. తాజాగా విక్రమ్-1 పేరుతో ప్రయోగించే రాకెట్ కోసం యంత్ర భాగాలను నగరంలోని తమ పరిశోధన కేంద్రంలో ప్రయోగానికి సిద్ధం చేసింది. ఈ మేరకు నగరంలో 10 మీటర్ల పొడవుతో రూపొందించిన మొదటి దశ కంపోజిట్ మోటార్ (కలామ్ 1200)ను శ్రీహరికోటకు తరలించింది. ఇప్పటికే కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ విక్రమ్-1 రాకెట్ లాంచ్ వెహికిల్‌ను పరిశీలించి వెళ్లారు. అదేవిధంగా నాలుగు రోజుల కిత్రమే సుమారు రూ.225 కోట్ల నిధులు స్కైరూట్‌కు సమకూరాయి. హైదరాబాద్ కేంద్రంగా ఏరోస్పేస్ స్టార్టప్‌గా సేవలను ప్రారంభించిన స్కైరూట్ అటు ప్రయోగాలు చేయడంలోనూ కొత్తగా నిధుల సమీకరణలోనూ సత్తా చాటుతున్నది.

## దళిత మహిళను రేప్ చేసి..ముక్కలుగా నరికి
## బీజేపీ పాలిత యూపీలో ఘోరం



లక్నో, నవంబర్ 2: బీజేపీపాలిత ఉత్తరప్రదేశ్‌లో దళితులకు, మహిళలకు రక్షణ లేకుండా పోతున్నది. గురువారం బాందాలో దారుణం చోటుచేసుకున్నది. దళిత మహిళపై కొంతమంది లైంగికదాడికి తెగబడటమేగాక, అనంతరం ఆమెను ముక్కలుగా నరికి పాశవికంగా హత్య చేశారు. గిర్వాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుందని పోలీసులు వెల్లడించారు. 'ఫ్లోర్ మిల్ శుభ్రం చేయడానికి రాజ్‌కుమార్ శుక్లా ఇంటికి వెళ్లిన దళిత మహిళ (40) తిరిగి రాకపోయే సరికి, ఆమె కూతురు అక్కడి వెళ్లింది. ఇంట్లో ఓ గదిలో నుంచి ఆమె అరుపులు విని లోపలికి వెళ్లి చూసింది. కొంతసేపటి తర్వాత గది తలుపులు తెరిచిచూసే సరికి.. మూడు ముక్కలైన తన తల్లి శరీరాన్ని చూసి హతాశురాలైంది' అని స్టేషన్ పోలీస్ అధికారి సందీప్ తివారీ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి రాజ్‌కుమార్, అతడి సోదరులు బావు శుక్లా, రామకృష్ణ శుక్లాలను నిందితులుగా పేర్కొంటూ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేశారు. ఈ కేసులో ఇప్పటివరకు ఎవర్నీ అరెస్టు చేయలేదని, నిందితులు ముగ్గురు పారిపోయారని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై విపక్ష ఎస్పీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ట్విట్టర్ (ఎక్స్)లో స్పందిస్తూ, 'బాందాలో జరిగిన ఈ ఘటన మనసు తీవ్రంగా కలిచివేసింది. ఉత్తరప్రదేశ్ మహిళలు ఆందోళన, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు' అని అన్నారు.

## శికామసుందరీదేవిగా రాజశ్యామల

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
రాష్ట్ర శ్రేయస్సు కోసం సీఎం కేసీఆర్ చేపట్టిన రాజశ్యామల సహిత సుబ్రహ్మణ్యేశ్వర యాగం శాస్త్రోక్తంగా కొనసాగుతున్నది. ఎర్రవల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రమంతా రాజశ్యామల అమ్మవారి మూల మంత్రాలతో మార్మోగుతున్నది. గురువారం రెండోరోజు యాగశాలలో రాజశ్యామల అమ్మవారు శికామసుందరీ దేవి అలంకరణలో దర్శనమిచ్చారు. అమ్మవారి అవతారానికి పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్ర స్వాములు ప్రత్యేక హారతులు ఇచ్చారు. సీఎం కేసీఆర్ దంపతులు రాజశ్యామల యంత్రాని కి, సుబ్రహ్మణ్య షడావరణ యంత్రానికి పూజ లు చేశారు. పండితులు 11సార్లు శూలినీ దుర్గ కవచ పారాయణం చేశారు. సర్వలోక సంరక్షణార్థం ఇంద్ర సూక్త హోమం, నవగ్రహ సూక్తహోమం కూడా నిర్వహించారు. షడావరణ సహిత మూల మంత్రాలతో సుబ్రహ్మణ్య కవచ యాగం చేపట్టారు. ఉదయాన్నే యాగశాలకు చేరుకున్న కేసీఆర్ దంపతులు.. పీఠాధిపతులు స్వరూపానందేంద్ర, స్వాత్మానందేంద్రలతో కలిసి యాగశాల చుట్టూ ప్రదక్షిణ చేశారు. స్వరూపానందేంద్ర స్వామి స్వహస్తాలతో సాగిన రాజశ్యామల చంద్రమౌళీశ్వరుల నిత్య పీఠార్చనకు హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



# నామినేషన్ల స్వీకరణకు సర్వం సిద్ధం

**గ్రేటర్ కార్పొరేషన్ కార్యాలయంలో తూర్పు నియోజకవర్గ నామినేషన్లు**
**10 వరకు అభ్యర్థుల నుంచి స్వీకరణ**
**ఉదయం 11 నుంచి 3 గంటల వరకు సమయం**
**ఏర్పాట్లను పరిశీలించిన ఆర్వో రిజ్వాన్ బాషా, డీసీపీ బారి**

వరంగల్, నవంబర్ 2: ఎన్నికల్లో ప్రధాన ఘట్టమైన నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభం కానున్నది. వరంగల్ తూర్పు నియోజకవర్గ నామినేషన్లు వరంగల్ కార్పొరేషన్ కార్యాలయంలో స్వీకరించనున్నారు. గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా తూర్పు రిటర్నింగ్ అధికారి కావడంతో బల్దియాలోని ఆయన చాంబర్‌లో నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో నామినేషన్ల ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో 20 సీసీ కెమెరాలు అమర్చారు. బారికెడ్లను ఏర్పాటు చేశారు. నామినేషన్లు స్వీకరించే చాంబర్‌కు వెళ్లే దారిలో ప్రత్యేకంగా గేట్లు ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఆర్వో కార్యాలయంగా ఉన్న కార్పొరేషన్ ఆఫీసులో ఎన్నికల కంట్రోల్ రూమ్, వివిధ అనుమతుల మంజూరు కోసం సువిధ సెల్, ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ప్రత్యేకంగా ఎక్స్‌పెండిచర్ సెల్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై నిరంతర నిఘా పెట్టేందుకు ప్రత్యేక బృందాలను నియమించారు. ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు, వీడియో బృందాలను ఏర్పాటు చేశారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ అంతా రిటర్నింగ్ అధికారి కార్యాలయం బల్దియా నుంచి పర్యవేక్షించనున్నారు.

సమయం ముగిస్తే తిరస్కరణ
ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నుంచి నామినేషన్లను నేటి నుంచి ఈ నెల 10వ తేదీ వరకు స్వీకరించనున్నారు. ఉదయం 11 నుంచి 3 గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. నామినేషన్ వేసే అభ్యర్థితో కేవలం నలుగురిని మాత్రమే అనుమతించనున్నారు. సమయం ముగిసిన తర్వాత ఎలాంటి నామినేషన్లను అనుతించమని రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ బాషా తెలిపారు. ఒక అభ్యర్థి రెండు చోట్ల మాత్రమే పోటీ చేసే అవకాశం ఉంటుందని, నాలుగు సెట్ల నామినేషన్లు మాత్రమే వేయాలని సూచించారు. అభ్యర్థులకు నామినేషన్ల సమర్పణ సులువుగా ఉండేందుకు ఐదు కౌంటర్లతో హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేశామని ఆర్వో తెలిపారు. సిబ్బంది అవగాహన కోసం మాక్ నామినేషన్ల ప్రక్రియను నిర్వహించారు.



ఏర్పాట్లను పరిశీలించిన ఆర్వో
నామినేషన్ల స్వీకరణ నేపథ్యంలో కార్పొరేషన్ కార్యాలయంలో ఏర్పాట్లను రిటర్నింగ్ అధికారి షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ బారితో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నామినేషన్లు వేసే చాంబర్ నుంచి 100 మీటర్ల దూరంలో బారికేడ్లను ఏర్పాటు చేయాలని వారు అధికారులకు సూచించారు. అలాగే, మీడియా పాయింట్ ఏర్పాట్లపై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి రూ. 40 లక్షలకు మించి ఖర్చు చేయడానికి వీలులేదన్నారు. ఎన్నికల ఖర్చుపై అభ్యర్థి డిక్లరేషన్ సమర్పించాలన్నారు. సెంట్రల్ జోన్ డీసీపీ బారి మాట్లాడుతూ నామినేషన్లు వేసే అభ్యర్థులు అరగంట ముందే కార్యాలయానికి రావాలన్నారు. చివరి నిమిషం వరకు వేచి చూసే ధోరణి సరికాదన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, డీపీఆర్వో అయూబ్ అలీ, ఏసీపీ బోనాల కిషన్, తహసీల్దార్ ఇక్బాల్, వెంకటేశ్వర్లు, ఎన్నికల డీటీ మధుసూదన్ పాల్గొన్నారు.

## ఇక వాయిస్‌తోనే యూపీఐ
## పేమెంట్స్.. ఎలాగంటే..?!




డిజిటల్ పేమెంట్స్‌లో కీలకంగా మారిన యూపీఐ పేమెంట్స్ మరింత తేలిక కానున్నాయి. అందుకోసం భారతీయ రిజర్వు బ్యాంక్ (ఆర్బీఐ) పలు చర్యలు తీసుకుంటున్నది. ఇంతకుముందే వాయిస్ కమాండ్ ఆధారిత పేమెంట్స్ ప్రారంభిస్తామని ఆర్బీఐ ప్రకటించింది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి 'వాయిస్ ఆధారిత యూపీఐ పేమెంట్స్' విధానం అమల్లోకి రానున్నట్లు సమాచారం. ఈ విషయమై బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లకు నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ) ఉత్తర్వులు జారీ చేసింది. 'హలో! యూపీఐ' ఫీచర్ వచ్చే ఏడాది మార్చి నెలాఖరుకల్లా మొబైల్ యాప్స్‌ల్లో అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొంది.
డిజిటల్ పేమెంట్ ప్లాట్‌పామ్స్‌ను ప్రజలకు మరింత చేరువ చేయడానికే 'హలో! యూపీఐ' ఫీచర్ తెస్తున్నట్లు ఈ మేరకు బ్యాంకులకు పంపిన మార్గదర్శకాల్లో తెలిపింది. బ్యాంకు ఖాతాలో బ్యాలెన్స్ ఎంక్వయిరీ మొదలు కొత్త యూజర్ల చేరిక, లావాదేవీలు, ఫిర్యాదుల పరిష్కారం వరకూ ప్రతిదీ సంభాషణ ద్వారా జరిగేలా యాప్‌ల్లో మార్పులు తేవాలని పేర్కొంది. ఇప్పటికే అందుబాటులో ఉన్న యాప్స్‌లో మార్పులు తేవాలని సూచించింది.

గత సెప్టెంబర్' జరిగిన గ్లోబల్ ఫిన్ టెక్ ఫెస్ట్-2023'లో ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ మాట్లాడుతూ 'హలో ! యూపీఐ'తోపాటు యూపీఐ, యూపీఐ లైట్ ఎక్స్, ట్యాప్ అండ్ పే, బిల్ పే కనెక్ట్ వంటి ఫీచర్లు తెస్తున్నట్లు ప్రకటించారు. 'హలో!యూపీఐ%--% ఫీచర్ సాయంతో తమ యూజర్లు వాయిస్ కమాండ్‌తో లావాదేవీలు పూర్తి చేసే ప్రక్రియ త్వరలో అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం క్యూఆర్ కోడ్ స్కాన్, కీప్యాడ్ ద్వారా ఎంటర్ చేసి లావాదేవీలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే.

## ఐదేండ్లు నేనే సీఎం



**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
వచ్చే ఐదేండ్లు తమ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని, తానే సీఎంగా కొనసాగుతానని కర్ణాటక సీఎం సిద్ధరామయ్య స్పష్టంచేశారు. కర్ణాటక కాంగ్రెస్‌లో 'సీఎం కుర్చీలాట' మొదలైందన్న వార్తల నేపథ్యంలో ఈ మేరకు ఆయన గురువారం మీడియాతో మాట్లాడారు. రెండున్నరేండ్ల తర్వాత ముఖ్యమంత్రిని మారుస్తారన్న వార్తలను కొట్టిపారేశారు. మరో ముగ్గురు డిప్యూటీ సీఎంలను నియమించనున్నారన్న వార్తలపై స్పందించిన సిద్ధరామయ్య.. ఈ విషయం ఎవరు చెప్పారంటూ మీడియాను ఎదురు ప్రశ్నించారు. సిద్ధరామయ్య వ్యాఖ్యలపై డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ స్పందించారు. సీఎం మార్పు గురించి ఇకపై మాట్లాడబోనని చెప్పారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడుతానని వెల్లడించారు.

## పోలింగ్‌కు ముందు
# సరిహద్దులు మూసేయండి

కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్
ఎన్నికలకు సిద్ధం : సీఎస్



**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాల సరిహద్దులు పోలింగ్ తేదీకి ముందే మూసివేయాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్‌కుమార్ ఆదేశించారు. గురువారం ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల సీఎస్‌లు, డీజీపీలతో వర్చువల్‌గా మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులను ఆయన సూచించారు. ఎన్నికలు జరుగనున్న రాష్ట్రాల్లో ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ తెలంగాణలో జరుగబోయే ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధంగా ఉందని, శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని వివరించారు. రాష్ట్రంలో నిఘా పెంచామని, దీని ఫలితంగా రూ.385 కోట్ల మేర నగదు జప్తు చేశారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని 17 సరిహద్దు జిల్లాల్లో 166 సరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సరిహద్దు రాష్ట్రాలతో సమన్వయం కోసం డీజీపీ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. 28వ తేదీ నుంచి పోలింగ్ జరిగే 30వ తేదీ వరకు రాష్ట్రంలో డ్రైడేగా ప్రకటించినట్టు చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా ప్రశాంతంగా ఉన్నాయని, సాధారణ నేర కార్యకలాపాలు కూడా తగ్గుముఖం పట్టాయని డీజీపీ అంజనీకుమార్ వివరించారు. ఈ వీసీలో తెలంగాణ సీఈవో వికాస్‌రాజ్, ఎక్సైజ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ సునీల్‌శర్మ, అదనపు సీఈవో లోకేశ్ కుమార్, జాయింట్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్, రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, హోం ప్రిన్సిపల్ సెక్రటరీ జితేందర్, అదనపు డీజీ మహేశ్ భగవత్, జీఏడీ సెక్రటరీ వీ శేషాద్రి, సీఆర్‌పీఎఫ్ ఐజీ చారు సిన్హా, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీపీఎం ఒంటరి పోరు

**17 స్థానాల్లో పోటీకి నిర్ణయం**
**బీజేపీని ఓడించేందుకు బీఆర్ఎస్‌కు మద్దతిస్తాం: తమ్మినేని వీరభద్రం**

**హైదరాబాద్, నవంబర్ 2 (అక్షరం న్యూస్):**
అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలని సీపీఎం నిర్ణయించింది. మిర్యాలగూడ, వైరా స్థానాలపై తేల్చేందుకు తాము విధించిన డెడ్‌లైన్ ముగిసినప్పటికీ కాంగ్రెస్ స్పందిచకపోవడంతో 17 స్థానాల్లో ఒంటరిగా పోటీ చేయనున్నట్టు ప్రకటించింది. రెం డు, మూడు రోజుల్లో అభ్యర్థులను ప్రకటిస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. గురువారం ఆయన హైదరాబాద్‌లోని ఎంబీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. వైరా విషయం లో భట్టి విక్రమార్క మాట మార్చారని పేర్కొన్నారు. రాష్ట్రంలో బీజేపీ ఒక సీటునూ గెలవొద్దని, ఆ పార్టీని ఓడించేందుకు కొన్నిచోట్ల బీఆర్ఎస్, మరికొన్ని చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. కమ్యూనిస్టుల్లేని శాసనసభ దేవుడు లేని దేవాలయం లాంటిదని వ్యాఖ్యానించారు. సీపీఐ పోటీ చేసే చోట తాము పోటీ చేయబోమని, ఆ పార్టీకే మద్దతిస్తామని స్పష్టం చేశారు.

సీపీఎం పోటీచేసే అసెంబ్లీ స్థానాలు
భద్రాచలం(ఎస్టీ), అశ్వారావుపేట(ఎస్టీ), పాలేరు, మధిర(ఎస్సీ), వైరా(ఎస్టీ), ఖమ్మం, సత్తుపల్లి(ఎస్సీ), మిర్యాలగూడ, నల్లగొండ, నకిరేకల్(ఎస్సీ), భువనగిరి, హుజూర్‌నగర్, కోదాడ, జనగామ, ఇబ్రహీంపట్నం, పటాన్‌చెరు, ముషీరాబాద్.



## రైతులు పండించిన పంటలకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఉంటుంది



జనగామ/పాలకుర్తి /నవంబర్02 / అక్షరం న్యూస్ /రైతులు పండించిన పంటకు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యానికి మద్దతు ధర ఉంటుందని తొర్రూరు సొసైటీ సీఈవో మాసంపల్లి రణధీర్ తెలిపారు. గురువారం మండలంలోని శాతాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏ ఈ ఓ పెద్దూరి శ్రావణి తో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రణధీర్ మాట్లాడుతూ ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే రైతులు తేమ శాతం లేకుండా చూడాలని సూచించారు. ధాన్యంలో తాలు ఉండకూడదని 15 శాతం మాచర్ల ఉండాలని తెలిపారు. మధ్య దళారీలను ఆశ్రయించి రైతులు మోసపోకూడదని తెలిపారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2203 బి గ్రేడ్ ధాన్యానికి 2183 రూపాయలు ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. తొర్రూర్ సొసైటీ ఆధ్వర్యంలో 5 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఐకెపి ఆధ్వర్యంలో 8 పాలకుర్తి సొసైటీ ఆధ్వర్యంలో 9 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని ఏపీఎం నరేందర్ పాలకుర్తి సొసైటీ సీఈవో సత్యనారాయణ రెడ్డిలు తెలిపారు. ఆరబెట్టిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు గోనెల ఉప్పలయ్య,గన్న శ్రీనివాస్, గన్న నరసింహ, ఐలేని ఆంజనేయులు, ఏనుగుతల వెంకటయ్య, బీరెల్లి కృష్ణ, బీరెల్లి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల కమీషనింగ్ డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలని..

### జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు




గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలో ఈవీఎంల కమీషనింగ్ మరియు డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. గురువారం అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డులో ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని ఆయా పోలింగ్ స్టేషనులకు ఈవీఎంల పంపిణీ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై మాట్లాడుతూ 10 టేబుల్ ఏర్పాటు చేసి ప్రతి టేబుల్ కు నాలుగు కుర్చీలు ఏర్పాటు చేయాలన్నారు. ఏఏ పోలింగ్ స్టేషనులకు ఎన్ని ఈవీఎంలు పంపిణీ చేస్తున్నారో వాటి వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. ఆయా రూట్లో బస్సులకు తగు పార్కింగ్ ఏర్పాటు చేసి బస్సుల ద్వారా చేరవేసేలా సీరియల్ నంబర్ ప్రకారం చేయాలన్నారు. ఈవీఎంల పంపిణీ పై జాబితా తయారుచేసి ఎన్నికల అధికారికి పంపాలన్నారు. ఎన్నికల సిబ్బందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్,మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆలంపూర్ తహసిల్దారు కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఆర్ ఓ కార్యాలయాన్ని పరిశీలించి నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్లపై మాట్లాడారు. అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ ఎన్నికలకు గాను నామినేషన్లు రేపటి నుండి ప్రారంభం అవుతున్నందున ఎన్నికల సిబ్బంది నామినేషన్లు స్వీకరించేందుకు పూర్తి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించే నామినేషన్ దాఖల్లో ప్రతి అభ్యర్థి ఫారం ఏ,బి తప్పులు లేకుండా నమోదు చేసి అఫిడవిట్ తో సహా సమర్పించాలన్నారు. నామినేషన్ పత్రాలు క్షుణ్ణంగా పరిశీలించి అభ్యర్థుల నుండి డిపాజిట్ నగదు స్వీకరించాలన్నారు. ప్రతి అభ్యర్థి చెక్ లిస్ట్ తనిఖీ చేసి ఏరోజుకారోజు నామినేషన్ రిపోర్టును పంపాలని ఆదేశించారు. నామినేషన్లు ముందుగా ఆన్లైన్ ద్వారా చేసి ఆర్ ఓ కార్యాలయం లో ఇవ్వాల్సిందిగా తెలపలన్నారు. ఒకవేళ పోస్టల్ ద్వారా ఆన్లైన్ నామినేషన్ పత్రాలు పంపితే వాటిని పరిశీలించి నామినేషన్లు అందిన తేది మరియు టైం నమోదు చేయాలన్నారు. చెక్ లిస్టు ప్రాపర్ గా చూసి ఇవ్వాలన్నారు. నామినేషన్ లో అఫిడవిట్, ఎక్కడ కూడా ఖాళీ గా ఉండకుండా పూర్తి గా చెక్ చేయాలనీ,బ్యాంక్ అకౌంట్ ముందే ఓపెన్ చేయాలనీ వారికీ తెలపాలన్నారు.ఆర్డీవో చంద్రకళ,ఎస్డిసి సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు మంజుల, వెంకటేశ్వర్లు,వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ మీడియా పై ప్రత్యేక నిఘా...!

- అభ్యంతరకరమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు
- వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్ హెచ్చరిక



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):

శాసనసభ ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియాలో అభ్యంతరకరమైన వివాదాస్పదమైన పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వేములవాడ రూరల్ సిఐ కృష్ణ కుమార్ హెచ్చరించారు. ఈ సందర్భంగా సి ఐ కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల గడువు దగ్గర పడుతున్న తరుణంలో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా ఎదుటివారిని రెచ్చగొట్టే విధంగా అభ్యంతరకరమైన పోస్టులు పెడుతున్నారని, ప్రత్యర్థి రాజకీయ పక్షాలను లక్ష్యంగా చేసుకొని కొన్ని వర్గాల మనోభావాలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన అన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ఫేస్ బుక్, వాట్సాప్ తదితర సోషల్ మీడియా లలో ఏ రకమైన అభ్యంతరకరమైన పోస్టులు పెట్టిన తక్షణమే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని స్పష్టం చేశారు.

ఎన్నికల సందర్భంగా తప్పుడు ప్రచారాలను చేయవద్దని, శాంతి భద్రతలు రెచ్చగొట్టే విధంగా ప్రసంగాలు చేసే వారి పైన కూడా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా జరిగే విధంగా ప్రతి ఒక్కరు బాధ్యతతో వ్యవహరించి సహకరించాలని వేములవాడ రూరల్ సి ఐ కృష్ణ కుమార్ విజ్ఞప్తి చేశారు.



## బీజేపీ గడపగడపకు ప్రచారం

- బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ బిడ్డే ముఖ్యమంత్రి
- బీజేపీ అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి

కొడకండ్ల, నవంబర్02(అక్షరం న్యూస్):

భారతీయ జనతా పార్టీ పాలకుర్తి నియోజకవర్గం అభ్యర్థి లేగా రామ్మోహన్ రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలోని నర్సింగాపురం,రంగా పురం గ్రామాలలో గడపగడపకు తిరిగి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబ పాలన, నియంతృత పాలన,అవినీతి పాలన అంతం చేయాలంటే అది బిజెపితోనే సాధ్యమవుతుందని అన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందినయి అంటే కేంద్రంలోని నరేంద్ర మోడీ ఇచ్చిన నిధులతోనే తప్ప రాష్ట్ర ప్రభుత్వం నిధులు కాదని కావున ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలని గ్రామ ప్రజాప్రతినిధులకు పిలుపునివ్వడం జరిగింది.తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తే ఒక బీసీ బిడ్డ ముఖ్యమంత్రి అవుతాడు కావున ఈ గ్రామంలో ఉన్న బీసీలంతా ఏకమై బిజెపి పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటేశ్వర్,జిల్లా కార్యదర్శి మొడపల్లి సోమన్న,మండల అధ్యక్షులు పులిగిల్ల ఉపేందర్,జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ రాజశేఖర్ గౌడ్,ముంజాల శ్రీనివాస్,సాయి, పనస రాములు,పవన్ రెడ్డి,చిట్టి మల్ల రమేష్, కప్పల నాగయ్య,పాల్, బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టే

### స్టేషన్ ఘనాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి



జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్), నవంబరు 2:

ఒక్కసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదించి అవకాశమిస్తే ..అభివృద్ధికి బంగారు బాటలు వేయడానికి అం కిత భావంతో కృషి చేస్తానని స్టేషన్ ఘన్పూర్ బీఆర్ఎస్ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని రామన్నగూడెం, కోడూరు, కన్నాయిపల్లి, గబ్బెట, శివాజీనగర్, కంచనపల్లి గ్రామాల్లో గురువారం నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాల్లో కడియం శ్రీహరి పాల్గొని మాట్లాడారు. అంతకు ముందు అన్ని గ్రామాలలో ప్రజలు డప్పు చప్పుళ్లు, కోలాటాలు, బతుకవ మ్ములతో కడియం శ్రీహరికి ఘన స్వాగతం పలికారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ కు గెలిపించుకుంటే తెల్లరేషన్ కార్డుఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం, రూ.15 లక్షల ఆరోగ్య రక్ష. పేద మహిళలకు సౌభాగ్యలక్ష్మి ద్వారా నెలకు రూ.3 వేలు. ఆసరా పెన్షన్లను 5 సంవత్సరాలలో రూ.5016కు పెంచడంతో పాటు రూ.400లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తుతో పాటు రైతు బంధు, రైతు భీమా, పేదలకు కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్లు అందిస్తున్న సిఎం కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. ఎమ్మెల్యేగా మీకు సేవ చేసుకునే భాగ్యం కల్పించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ కు ఓటేస్తే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టేనని, కరెంటు కష్టాలు, మోటార్లు కాలిపోవడం, పంటలు ఎండిపోవడం, అభివృద్ధిలో పదేళ్లు వెనకకు పోతామని ఎద్దేవ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బొల్లం అజయ్ మణికంఠ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వారాల రమేష్, మారజోడు రాంబాబు, వై.కుమార్ గౌడ్, పోకల శివకుమార్, లోనే శ్రావణ్, ఎండి. రంజాన్, పొన్నం జనార్ధన్.సాయివిజయ్ రెడ్డి, నర్సింగం, జోగు గట్టయ్య, శివరాత్రి కొంరయ్య, గవ్వాని విజయ నాగేశ్వర రావు, కేమిడి రమ్యరాజు, బొల్లపల్లి సరోజన, మడ్లపల్లి సునీత. దొనికెల రమాదేవి, తిప్పారపు రమ్య, మమత, గొరిగె రవి, భాస్కర్, జోసఫ్, ప్రభాకర్,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతున్ని కుటుంబానికి రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి ఆర్థిక సహాయం

మహబూబాబాద్ జిల్లా/గంగారం/ నవంబర్ 2(అక్షరం న్యూస్) గంగారం మండల కేంద్రమైన కామారం కు చెందిన పెనుక శంకర్ రావు బుధవారం నాడు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి మృతుని కుటుంబానికి ఇరవై వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు బిఆర్ ఎస్ పార్టీ వారి కుటుంబ సభ్యులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని చెప్పారు ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఈసం కాంతారావు (గ్రామ పెద్దలు మాణిక్య రావు ఈసం రామారావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా గంజి జైపాల్ రెడ్డి..!

### నియామక పత్రాన్ని అందజేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ - 02 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టనానికి చెందిన గంజి జైపాల్ రెడ్డికి జిల్లా కాంగ్రెస్ కార్యదర్శిగా నియామకం జరిగింది వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ గురువారం నియామకం పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా జైపాల్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శీనన్న గెలుపు కోసం సహాయ శక్తులకు కృషి చేస్తానని వారన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, నాయకులు చిలక రమేష్, కూరగాయల కొమరయ్య, పాత సతి లక్ష్మి, కనికరపు రాకేష్, నాగుల రామ గౌడ్, అడగట్ల అనిత, సూగురి సుధాకర్, గుర్రం తిరుపతి, తోటలహరి బుజ్జభారతి, తదితరులు ఉన్నారు.

## సిపిఐ కార్యకర్తలు సంయమనం పాటించాలి

- కాంగ్రెస్ తో కొలిక్కిరాని పొత్తులు
- 4న సిపిఐ నియోజకవర్గ స్థాయి కౌన్సిల్ సమావేశం
- హాజరుకానున్న సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి
- సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులుఆదరి శ్రీనివాస్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 2(అక్షరం న్యూస్) కాంగ్రెస్ పార్టీతో సిపిఐ పార్టీ పొత్తులు కొలిక్కి రాని సందర్భంలో సిపిఐ కార్యకర్తలు సంయమనం పాటించాలని ఆ పార్టీ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ కోరారు. గురువారం నాడు ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ రాజ్యాంగాన్ని కాపాడుట కోసం దేశ వ్యాప్తంగా వామపక్ష, ప్రజాతంత్ర,లౌకిక శక్తుల ఏకీకరణ తో సిపిఐ ఇండియా కూటమిలో భాగస్వామ్యం కలిగి ఉన్నదని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న 5 రాష్ట్రాల ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా ఎన్నికలు ఉన్నందున దేశంలో బిజెపిని, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించేందుకు సిపిఐ తో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో పొత్తు పెట్టుకొనేందుకు ముందుకు వచ్చినదని తెలిపారు. సిపిఐ,కాంగ్రెస్ జాతీయ, రాష్ట్ర నాయకత్వంతో సంప్రదింపులు జరిపి సిపిఐ నాయకత్వం రాష్ట్రంలో సిపిఐ కి 4స్థానాలు కావాలని కాంగ్రెస్ ముందు ప్రతిపాదనలు పెట్టినందున సీట్ల కేటాయింపు విషయంలో కాంగ్రెస్ కాలయాపన చేస్తుందని,సిపిఐ కోరిన స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను ఏకపక్షంగా ప్రకటించిందని,పొత్తు ధర్మాన్ని విస్మరిస్తే లక్ష్యం దెబ్బతింటుందని ఆ దిశగా కాంగ్రెస్ ఆలోచించాలని, పొత్తుల విషయం ఇంకా పూర్తి స్థాయిలో ఓ కొలిక్కి రానందున సీపీఐ నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్ కోరారు. సిపిఐ పార్టీ తీసుకునే నిర్ణయానికి నాయకులు, కార్యకర్తలు కట్టుబడి ఉండి సిపిఐ శ్రేణులు పనిచేయాలని ఉద్దేశంతో నవంబర్ 4 న హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి సింగిరెడ్డి అమరుల భవన్ (సిపిఐ) కార్యాలయం లో నియోజకవర్గ స్థాయి జిల్లా కౌన్సిల్ సభ్యుల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి హాజరుకానున్నట్లు తెలిపారు.

## జోరందుకున్న కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### కాంగ్రెస్ 6 గ్యారంటీలను ప్రజలకు వివరించిన గజ్జల సురేష్



హనుమకొండ/భీమదేవరపల్లి/ నవంబర్ 2 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం జోరందుకుంది. గురువారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గజ్జల సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా గజ్జల సురేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం పార్లమెంట్లో పోరాడిన పొన్నం ప్రభాకర్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే ఖచ్చితంగా అమలు చేస్తుందని తెలిపారు.మహాలక్ష్మి స్కీమ్ కింద మహిళలకు ప్రతి నెలా రూ. 2,000 సాయం చేస్తూ,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం. రూ.500కే వంట గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు.రైతుభరోసా %--% రైతులు, కౌలు రైతులకు ఏటా రూ. 15,000 పంట పెట్టుబడి సాయం,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000 సాయం,వరి పంటకు ప్రతి క్వింటాల్‌కు రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గృహజ్యోతి %--% ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇండ్లు %--% ఇల్లు లేనివారికి ఇంటి స్థలంలో నిర్మాణానికి రూ. 5 లక్షల సాయం,ఉద్యమకారుల కుటుంబాలకు 250 చ.గజాల స్థలం కేటాయించనున్నట్లు తెలిపారు.యువ వికాసం %--% విద్యార్థులకు రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతీ మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. చేయూత %--% నెలకు రూ. 4,000 చొప్పున పింఛను. రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా సౌకర్యం కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అందించే 6 గ్యారంటీల ద్వారా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధించనున్నట్లు స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు కాంగ్రెస్ పార్టీతోనే అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పవన్, రాహుల్, రాజ్ కుమార్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కు సంబంధించిన సమస్యల కై కంట్రోల్ రూం...

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాజర్షి షా



మెదక్ బ్యూరో, అక్టోబర్ 02(అక్షరం న్యూస్):

మెదక్ జిల్లా వరి ధాన్యం కొనుగోలు 2023 -2024 కు సంబంధించిన కంట్రోల్ రూం ను జిల్లా రైతులు ఉపయోగించుకోవాలని తెలిపారు. జిల్లా వరి ధాన్య కొనుగోలుకు 2023-24 కు సంబదించిన సమస్యల పరిష్కారానికై కంట్రోల్ రూమ్ ను సమీకృత కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్లు రమేష్, వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభిచారు. కంట్రోల్ రూమ్ ప్రతి రోజు ఉదయం. 8.00 గం.ల నుండి సాయంత్రం 6.00 గ%శీ%.ల వరకు అందుబాటులో ఉంటుందని మరియు కంట్రోల్ రూమ్ ఫోన్ నెంబర్. 9281103685 మరియు జిల్లా సహకార శాఖ కార్యాలయం సిబ్బంది, జిల్లా గ్రామీణబివృద్ది శాఖ కార్యాలయం సిబ్బంది మరియు లారి ట్రాన్స్పోర్ట్ సిబ్బంది ఇట్టి కంట్రోల్ రూమ్ నందు అందుబాటులో ఉంటారని ఇట్టి సేవలను రైతులు వినియోగించుకొని ధాన్యం కొనుగోలు విషయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన పై నంబర్ కు ఫోన్ చేసి సమస్యను పరిష్కరించుకోవచ్చని తెలియజేయడం జరిగింది. ఇట్టి కంట్రోల్ రూమ్ ప్రారంభ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారిసి యెచ్. బ్రహ్మారావు, మేనేజర్, సివిల్ సప్లీస్ హరికృష్ణ యం.డి. సాదిక్ హుస్సేన్, డిప్యూటీ తహసిల్దార్ (సివిల్ సప్లీస్) తదితరులు పాల్గొన్నారు.

# కౌలు రైతులను మోసం చేసిన పయనిర్ సీడ్ ఆర్గనైజర్ బోయినపల్లి సంపత్ రావు

- ఎకరానికి 18 క్వింటాళ్లు దిగుబడి వస్తుందని ఆడ,మగ వరి సాగు చేపిచ్చిన ఆర్గనైజర్
- 18 క్వింటాళ్లు దిగుబడి రాకపోతే ఎకరానికి డెబ్బై వేయులు అగ్రిమెంట్
- ఎనిమిది నెలల తన చుట్టు తిప్పించుకొని డబ్బులు ఇవ్వను అని బెదిరింపు
- పెట్టుబడి లక్షరూపాయలు అయిందని లబోదిబో మంటున్న రైతు
- స్థానిక పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసిన పట్టించుకోని సబ్ ఇన్స్పెక్టర్

హన్మకొండ/ఎల్కతుర్తి/నవంబర్ 02 (అక్షరం న్యూస్) ఎల్కతుర్తి మండలం విరణరాయణపూర్ గ్రామానికి చెందిన నార్లాగిరి మహేందర్ పోయిన రబీలో సురారం గ్రామ శివారులో ఎల్కతుర్తి, సురారం సరిహద్దులో (సురారం పెట్రోల్ బంక్ పక్కన) నాలుగు ఎకరాలు కౌలు కు తీసుకొని వ్యవసాయం చేస్తున్నడు. రెండెకరాలకు వరి నారుమడి దున్నే సమయంలో 20-11-2022 నా బోయినపల్లి సంపత్ రావ్ గ్రామం సురారం ( ఆడ, మగ పయనిర్ సీడ్ ఆర్గనైజర్) వచ్చి ఎచ్ ఆర్ 86 ఆడ,మగ వరి ని పక్క పొలం రాజు సాగు చేస్తున్నాడు నారు మడి దున్నిండు. ఆడ వడ్లు ఎకరానికి 18 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. రాకుంటే ఎకరానికి 70,000 వెయిల రూపాయలు అగ్రిమెంట్ వుంది రాజుకు రాసి ఇచ్చిన ని



పక్క పొలం హే కదా సాగు చేయండి. అని విత్తనం వడ్లు ఇంటికి తీసుకొచ్చి మా ఇంట్లో వాళ్లందరికీ చెప్పిండు. ఆడ వడ్లు క్వింటాలుకు 6600/ రూపాయలు వుంటుందని చెప్పాడు. అతను చెప్పినట్టే నారు మడి నుండి నాటు, మందులు చల్లడం, పిచికారి చేయడం, కోత వరకు అతను చెప్పినట్టే చేశాను. రెండెకరాలకు దిగుబడి 16 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. అందులో కెళ్ళి 2 క్వింటాళు కట్ చేసి 14 క్వింటాళ్ల కు లెక్క చేసాడు. పంట దిగుబడి రాకపోతే అగ్రిమెంట్ వుందని అన్నారు కదా దాని ప్రకారం లెక్క చేయండి అంటే నేను ఇలానే కట్టిస్తా ఎమ్ చేస్తావో చేస్కో అని ఎనిమిది నెలలు తన ఇంటి చుట్టు తిప్పించుకొని నీకు ఒక్క రూపాయి కూడా ఇచ్చేది లేదు అని బెదిరింపులకు దిగుతున్నాడు.సాగు చేయడానికే లక్ష రూపాయల పెట్టుబడి అయింది. నాలాగే ఇంకా చాలా మంది రైతులను మోసం చేసాడు ఎవరికి పిర్యాదు చేయాలో తెలియక రైతులు ఫిర్యాదులు చేస్తాలేరు.

నారు మడి దున్నేటపుడు సంపత్ రావు వచ్చి అగ్రిమెంట్ వుందని చెప్పినపుడు నాతో రావుల రాజేంద్రప్రసాద్, కసరాజు రంజిత్, కంచు కమలాకర్, నాపక్క పొలం ఇదే వరి సాగుచేసిన రాజు విరి ముందే మాట్లాడిండు.

### స్థానిక పోలీసు స్టేషన్లో పిర్యాదు చేసి రెండు నెలలు అయిన పట్టించుకోని సబ్ ఇన్స్పెక్టర్

చిన్న, చిన్న ఫిర్యాదులు చేస్తేనే పట్టించుకొనే పోలీసులు ఒక కౌలు రైతు పిర్యాదు చేసి రెండు నెలలు దాటినా కనీసం ఆర్గనైజర్ ను పిలిసి మాట్లాడలేదు అంటేనే తెలుస్తుంది. పోలీసు వ్యవస్థ ఎలా వుందో ఇప్పటికైనా ఆర్గనైజర్ మీద చట్టపరమైన చర్యలు తీసుకొని రైతుకు న్యాయం చేయాలని రైతు కోరుతున్నాడు.

**మరో సంచికలో అతని వల్ల మోసపోయిన రైతుల వివరాలు........**

# గాడి తప్పుతున్న మద్నూర్ జూనియర్ కళాశాల వాతావరణం






మద్నూర్ / నవంబర్ 02 ( అక్షరం న్యూస్ – కామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ కళాశాల విద్యాలయాలకు నిధులు మంజూరు చేసి విద్యా నేర్చుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు , సౌకర్యాలు కల్పిస్తున్న ప్రిన్సిపాల్ యొక్క నిర్లక్ష్యం మూలంగా కళాశాల పరిస్థితి గాత్యంత్రం గా మారడం జరుగుతుంది. కామారెడ్డి జిల్లా రాష్ట్ర సరిహద్దు మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు, విద్యార్థిన్నిలకు నూతనంగా నిర్మించిన మరుగు దొడ్లు ( మూత్ర విసర్జనలు ) అందుబాటులో ఉన్న విద్యార్థులకు ఉపయోగంలోకి రాకుండా చేయడం జరుగుతుంది. ఈ మరుగు దొడ్లు, మూత్ర శాలలు ఉన్న వాటికీ విద్యార్థులకు వాడుకోకుండా ఉన్న కొందరు లెక్చరర్లు కేవలం అంత పెద్ద సదుపాయం కలిగిన మూత్ర శాలలు వాడుకోవడం జరుగుతుందని కొందరు కాలేజీ విద్యార్థులు తమ ఆవేదనలను వ్యక్త పర్చడం జరుగుతుంది . మద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 90 మంది అమ్మాయిలు, 100 వరకు అబ్బాయిలు ఈ కాలేజీలో ఉండి విద్యను అర్జించడానికి ప్రతి రోజు కాలేజీకి రావడం జరుగుతుంది. బాత్రూమ్ ల సౌకర్యాలు ఉన్న ఈ కాలేజీలో అమ్మాయిలు గాత్యంతరం లేకుండా వారి యొక్క బాధలు ఎవరికి చెప్పుకోలేక సిగ్గుతో తల దించుకొని అమ్మాయిలు కాలేజీ పక్కకు ఉన్న గోడ పక్కకు వ్యవసాయ భూములలో మూత్ర విసర్జనాలకు వెళ్లడం జరుగుతుంది. జాతీయ రహదారిపై నుండి వాహనదారులు , అక్కడ ఉన్నటువంటి వ్యవసాయ రైతులు అమ్మాయిలు వ్యవసాయ భూములలో మూత్ర విసర్జనలకు వెళ్తున్న దృశ్యలను చూసి అవక్కువుతున్నారు . విద్యా బుద్దులు నేర్పించాల్సిన ఈ విద్యాలయంలో లెక్చలర్లు సంస్కారాలు నేర్పించడం లేదా, అమ్మాయిలకు గాలికి వదిలేస్తున్నార అని చుసిన వారు సందేహాలు వ్యక్తం చేయడం జరుగుతుంది. ఈ జూనియర్ కళాశాలలో వయస్సుకు వచ్చిన అమ్మాయిలు ఉండటం వారికీ మూత్ర విసర్జన గదులు ఉన్న, కొన్ని దాంట్లో అసౌకర్యాలు ఉన్న వాటికీ మరమ్మత్తులు చేయకుండా అమ్మాయిలు అధిక శాతం వరకు పక్కకు ఉన్నటువంటి వ్యవసాయ భూములలో వెళ్లడం జరుగుతుంది. జూనియర్ కళాశాలలో అమ్మాయిలకు కలుగుతున్నటువంటి ఇబ్బందులు వారి యొక్క సమస్యలపై ప్రిన్సిపాల్ ను వివరణ కోరగా , మూడు మరుగు దొడ్లు (మూత్ర విసర్జన ) గదులు ఉన్నాయి , ఉన్న ఒక వాటిలో లెక్చరర్లు వాడుకోవడం జరుగుతుందని , ఇంకొక దాంట్లో నీటి సౌకర్యం లేదని , మరొక బాత్రూమ్ లో తలుపులు లేక లోపల వ్యర్థ మొక్కలు ఉండటం మూలంగా విద్యార్థులు వాటిని వాడుకోక పోవడం జరుగుతుందని ప్రిన్సిపాల్ మరియు అక్కడ ఉన్నటువంటి విద్యార్థులు, విద్యార్థినియులు తమ యొక్క బాధలను తెలియ జేయడం జరిగింది. కాలేజీ లో ఉన్నటువంటి సమస్యలను స్థానిక తహసీల్దార్ ముజీభోద్దిన్ దృష్టికి తీసుకోవెల్లిన సమస్యలు పరిష్కారం అయ్యటట్లు ప్రిన్సిపాల్ దృష్టికి తీసుకోవెల్లి కాలేజీ అమ్మాయిల యొక్క సమస్యలు కొలికి వచ్చే విధంగా చూడటం జరుగుతుందని తెలిపారు. తక్షణమే జిల్లా పాలక వర్గం సభ్యులు, జిల్లా విద్యా శాఖ అధికారులు రాష్ట్ర సరిహద్దు లో గల సమస్యలను పరిగణలోకి తీస్కొని సమస్యలు పూర్తి స్థాయిగా పరిష్కారం అయ్యే విధంగా చూడాలని పలువురు గ్రామ ప్రజలు , విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరుతున్నారు.

# బిజెపికి హుస్నాబాద్ నియోజవర్గంలో షాక్

- మూకుమ్మడి రాజీనామాలు చేసిన బిజెపి నాయకులు
- తన అనుచరులతో బహిరంగ ప్రకటన చేసిన బిజెపి జిల్లా నాయకులు ఊసకోయిల ప్రకాష్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 2 (అక్షరం న్యూస్) అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ హుస్నాబాద్ నియోజకవర్గంలో బిజెపి పార్టీకి షాక్ తగిలింది. బిజెపి జిల్లా నాయకులు ఊసకోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీకి చెందిన సుమారు 50 మంది నాయకులు ఆ పార్టీకి రాజీనామా ప్రకటించారు. ఈ సందర్భంగా ఊసకోయిల ప్రకాష్ మాట్లాడుతూ బిజెపి సిద్ధాంతాలు నచ్చక తన అనుచరులతో రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. బి ఆర్ ఎస్, బిజెపి పార్టీలు రెండు ఒకటే విధానాన్ని అవలంబిస్తున్నాయని పేర్కొన్నారు. లిక్కర్ కేసులో కవిత ను అరెస్టు చేయకపోవడం, రాష్ట్ర అధ్యక్ష పదవి మార్పు సరైంది కాదన్నారు. బిజెపి పార్టీ మీద తమకు నమ్మకం లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వానికి బిజెపి ప్రత్యామ్నాయంగా ఉంటుందని భావించి ఈ పార్టీలో



చేరాము. కానీ బిజెపి ఆస్థానం నుండి వైదొలిగిందని స్పష్టం చేశారు. నియోజవర్గ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేశామని, తమ కష్టానికి ప్రతిఫలం లేకుండా పోయిందని ఆరోపించారు. రాజీనామాలు చేసిన వారిలో బిజెపి జిల్లా నాయకులు ఊస కోయిల ప్రకాష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు గోపగోని లింగయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు మీస మహేష్, బొద్దుల సంపత్, మల్లారం, కొత్తపల్లి గ్రామాల ఉపసర్పంచ్ లు పాతపల్లి యాదగిరి, మేకల వెంకన్న, మండల కార్యదర్శి నేతుల మోహన్, బిజెపి మండల నాయకులు గరిగే శ్రీనివాస్, మహమ్మద్ వలి, తాళ్లపల్లి కిరణ్, గొల్లపల్లి రవీంద్ర చారి, రాజయ్య, పాపారావు, పూన రంజిత్, ఆనందం, చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి..

- బీఆర్ఎస్ పథకాలు ఇంటింటికి అందాయి



- మరోసారి ఆశీర్వదించండి
- నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా
- హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీష్

హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 2 (అక్షరం న్యూస్) హుస్నాబాద్ నియోజవర్గంలో జరిగిన అభివృద్ధిని గుర్తించి మూడోసారి తమను గెలిపించాలని హుస్నాబాద్ బి.ఆర్.ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని కొప్పూరు, గాంధీనగర్, మాణిక్య పూర్, రత్నగిరి, వంగర తో పాటు పలు గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో సంక్షేమ ఫలాలు అందని కుటుంబం లేదని, ఇది జగమెరిగిన సత్యం అని అన్నారు. ఇతర పార్టీ అభ్యర్థులు ఎన్నో మాయ మాటలు చెప్పి, ఓట్ల తర్వాత ప్రజలకు కనబడరని పేర్కొన్నారు. తాను చేసిన అభివృద్ధిని చూసి ఓట్లు వేయాలని ప్రజలను కోరారు. మరోసారి ఆశీర్వదించి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. అనంతరం బిఆర్ఎస్ మేనిఫెస్టో ను చదివి ప్రజలకు వినిపించారు. హుస్నాబాద్, హుజురాబాద్ నియోజకవర్గాల ఎన్నికల ఇంచార్జ ఇనుగాల పెద్దిరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు అనుమానాలు వద్దు అని, మళ్లీ మూడవసారి కెసిఆర్ ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవి కోసం పదిమంది పోటీలో ఉన్నారని ఎద్దేవా చేశారు. ఢిల్లీ పెత్తనాన్ని మన తెలంగాణ రాష్ట్రంలో చేద్దామనుకుంటే ఊరుకునేది లేదన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉందని, ఐకమత్యంతో హుస్నాబాద్ నియోజకవర్గంలో సతీష్ కుమార్ ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. భీమదేవరపల్లి మండలంలో మిగిలిన అన్ని పనులు పూర్తి చేయించే బాధ్యత తనదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ బిజెపి అభ్యర్థులను నమ్మితే మోసపోతారని పేర్కొన్నారు.

# నిన్న కాంగ్రెస్ నేడు బిఆర్ఎస్

- కెసిఆర్ మేనిఫెస్టోతో పార్టీ మార్పు
- బిఆర్ఎస్ లో చేరిన బోర్నపల్లికి చెందిన 20 మంది యువకులు



కరీంనగర్ జిల్లా బ్యూరో, హుజురాబాద్/నవంబర్ 2 (అక్షరం న్యూస్): కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని ఒక్కరోజు గడవకముందే హుజరాబాద్ లోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కొంతమంది యువకులు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి సమక్షంలో బుధవారం బిఆర్ఎస్ కార్యాలయంలో బిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తెలంగాణ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. తెలంగాణ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు జరుగు తున్నాయని, మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుందని అన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్ గడ్డమీద గులాబీ జెండా ఎగురుతుంది అని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశపెట్టిన కొత్త మేనిఫెస్టో తమను పార్టీలో చేరేలా చేసిందన్నారు. అలాగే కౌశిక్ రెడ్డి హుజురాబాద్ అభివృద్ధి కోసం మేనిఫెస్టో తయారు చేసుకొని, ఒక్క అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజల వద్దకు వెళ్లి అభ్యర్థించడం చూసి హుజురాబాద్ అభివృద్ధి కౌశిక్ రెడ్డి తోనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీలో చేరమన్నారు. బిఆర్ఎస్ లో చేరిన యువకులలతో పాటు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గందె శ్రీనివాస్, రవీందర్ రావు,


# తెలంగాణ ఉద్యమకారులు బిఆర్ఎస్‌లో చేరిక



జనగామ/పాలకుర్తి /నవంబర్ 02 / అక్షరం న్యూస్/ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడిన ఉద్యమ నాయకులు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గెలుపు కోసం మంత్రి సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో గురువారం చేరినారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషి చేసిన వారందరిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని తెలిపారు. బి ఆర్ ఎస్ పార్టీలో చేరిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం అధ్యక్షులు జీడి హరీష్, దేవరుప్పుల మండలం, రామోజీ గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు మేడ నర్సయ్య మేడ ఎలేందర్, లకావత్ తండా గ్రామ అజ్మీర భూక్య, అజ్మీర సుమన్, సీతతండా గ్రామ రాజశేఖర్, ప్రకాష్, వెంకన్న, దేవుని గుట్ట తండా గ్రామ కాంగ్రెస్ నాయకులు ధారావత్ పాత్తి, భీమా, కిషన్, యాదగిరి, బిచ్య, యాదగిరి తదితరులు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# ఎమ్మెల్యే ఎన్నికల నామినేషన్ల భద్రత ఏర్పాట్లు పై పోలీస్ వారి విజ్ఞప్తి..!





రాజన్న సిరిసిల్ల /వేములవాడ, నవంబర్ – 02 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో ఈరోజు నుండి ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మొదలు కానున్న నేపథ్యలో వేములవాడ మండల పరిషత్ అవరణ లోని వేములవాడ తహశీల్దార్ కార్యాలయంలో నామినేష్లను ఏర్పాటు చేశారు..అయితే మండల పరిషత్ బయట పాత సెస్ ఆఫీస్ నుండి తెలంగాణ చౌక్ వరకు ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నాం 3 గంటల వరకు పై అధికారుల సూచనల మేరకు రోడ్ బ్లాక్ చేయడం జరుగుతుంది. పై ప్రాంతం లో ఎన్నికల నామినేష్ల దృష్ట్యా 144 సెక్షన్ అమలులో ఉంది, కావున పట్టణ ప్రజలు సహకరించాలనీ. నాగేంద్ర చారి,వేములవాడ డిఎస్పీ , పేరుక.కరుణాకర్, వేములవాడ టౌన్ సీఐ తెలియజేశారు.

## కాంగ్రెస్ పార్టీ లో కనీస గుర్తింపు లేదు

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బొల్లెపల్లి కృష్ణ**



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 2 :జనగామ జిల్లా కేంద్రంలో డాక్టర్ వృత్తిలో ఉంటూ ప్రజలకు ఎన్నో వైద్య సేవలు అందిస్తూన్న కూడా ప్రజలకు ఇంకా సేవ అందించాలనే కాంక్షతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సూచన మేరకు కాంగ్రెస్ పార్టీలో చెరి స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని తట్టి లేపుతూ కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపిన తనకు టికెట్ ఇవ్వక పొగా,కాంగ్రెస్ పార్టీ పెద్దలు కనీస గౌరవం కూడా ఇవ్వక పోవడం చాలా బాధాకరం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ బోల్లపల్లి కృష్ణ అన్నారు. గురువారం మండలంలోని కోమల్ల గ్రామంలో తన స్వగృహంలో ఏర్పాటు ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఉన్న నమ్మకంతో తన సొంత ఖర్చులతో స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పర్యటించి కాంగ్రెస్ బలోపేతం కొరకు పాటుపడ్డ తనకు కార్యకర్తలు అండగా ఉన్న ఉన్న కూడా సర్వేల ఆధారంగా టికెట్ కేటాయిస్తామని అన్న పార్టీ పెద్దలు,టికెట్ ఇవ్వకపోగా, పార్టీ నాయకత్వం కనీసం పిలిచి మాట్లాడే పరిస్థితిలో కూడా లేరని అయన ఆవేదన వ్యక్తం చేసారు.తన పరిస్థితి ఇలా ఉంటే సామాన్య కార్యకర్తల పరిస్థితి ఎలా ఉంటుందో చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు.త్వరలో కార్యకర్తలతో మాట్లాడి తదుపరి తన కార్యాచరణను ప్రకటిస్తానని అయన తెలిపారు. ఈ సమావేశంలో భేతి జైపాల్ రెడ్డి, బత్తిని ఎల్లా గౌడ్, ఉమా ఠాగూర్, అయ్యప్ప శ్రీను, శ్రీకాంత్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు విలాసాగర్ విద్యార్థిని ఎంపిక



కరీంనగర్ జిల్లా బ్యూరో,02 నవంబర్ (అక్షరం న్యూస్):

రాష్ట్ర సాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్ జి ఎఫ్) వాలీబాల్ అండర్ -14 పోటీలకు బోయిన్ పల్లి మండలం విలాసాగర్ హై స్కూల్ విద్యార్థిని సంపంగి స్పందన ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోలగం శ్రీనివాస్, పి ఇ టి తోకల మధుకర్ రెడ్డి తెలిపారు. కరీంనగర్ జోనల్ స్థాయి పోటీలు సైదాపూర్ మండలం ఆకునూరు హైస్కూల్ ఆవరణలో ఇటీవల జరిగిన వాలీబాల్ పోటీలలో సంపంగి అత్యంత ప్రతిభ కనబరచడంతో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనాట్లు వారు చెప్పారు. ఈ సందర్భంగా సంపంగి స్పందన పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజిరెడ్డి, శోభరాణి, వెంకట హనుమాన్ ,సురేందర్ రెడ్డి, మదుసూధన్ , జోష్ణరాణి,ప్రకాష్ ,రాధిక ,మోహనకృష్ణ, వసుంధర, జూ.అ షఫీయోద్దిన్ తదితరులు ఘనంగా గురువారం సన్మానించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా మరింత మేలుకోలు నేర్చుకోని జాతీయ స్థాయిలో రాణించాలని వారు కోరారు.

## ఘనంగా ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు




కొడకండ్ల, నవంబర్02(అక్షరం న్యూస్):

ఎన్ఎస్ యూఐ రాష్ట్ర అధ్యక్షులు బలుమూరి వెంకట్ జన్మదిన వేడుకల సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గం ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు దేశగాని హర గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు కోల నరేష్ సమక్షంలో కొడకండ్ల మండల కేంద్రంలో భారీ ఎత్తున కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వనం మోహన్,కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొమ్మెర బోయిన మహేందర్ యాదవ్, కొడకండ్ల మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ధర్మారపు బిక్షపతి, కొడకండ్ల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీ వర్ణ,డైరెక్టర్ గోసంగి శ్రీను,వీర్య నాయక్,జవాజి అశోక్, బోయిని పరుశురాములు మరియు వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభం...

**ముఖ్యఅతిథిగా డాక్టర్ చామకూర భద్రారెడ్డి...**



అక్షరంన్యూస్, దమ్మాయిగూడ:

మేడ్చల్ జిల్లా, దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలోని దుబాయ్ బిల్డింగ్ ఎదురుగా ఉన్న సత్యం ఎంక్లూవ్ వెంచర్ లో బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల కార్యాలయాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి తనయుడు దమ్మాయిగూడ ఇన్చార్జి భద్రరెడ్డి. అనంతరం బూత్ కమిటీల సమావేశం ఏర్పాటు చేసి రాబోయే ఎన్నికల్లో ఏ విధంగా ప్రజల ముందుకు వెళ్లాలి అనేదానిపై చైర్మన్, కౌన్సిలర్లు,కోఆప్షన్ సభ్యులు, భూత్ కమిటీ సభ్యులు, అందరం కలిసి ఏకతాటిపై నిలబడి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మంత్రి మల్లారెడ్డి సారును అత్యధిక మెజార్టీతో గెలిపించె దిశలో అందరం కలిసికట్టుగా పయనించాలని పలువురు పేర్కొన్నారు. కార్యక్రమంలో చైర్మన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి సంపలబోల్ హరి గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ నరేష్, మహిళా నాయకులు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో పోలీస్ బెటాలియన్ ఫ్లాగ్ మార్చ్



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 2 (అక్షరం న్యూస్):

తెలంగాణ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో ప్రజలకు ధైర్యం నూరిపోసేందుకు ఓటు హక్కును నిర్భయంగా వేసేందుకు ఉపకరించేలా గురువారం ముల్కనూర్ ఎస్సై సాయిబాబు ఆధ్వర్యంలో భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ తదితర గ్రామాల్లో ఎల్కతుర్తి ఎస్ఐ రాజకుమార్ తో కలసి పోలీస్ స్పెషల్ బెటాలియన్ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామాలలోని వీధుల్లో పోలీస్ బలగాలు సంచరించాయి. ఈ సందర్భంగా ఎస్సై సాయిబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని, ఓటు విషయంలో ప్రజలను ఎవరైనా వేదింపులకు గురిచేస్తే వెంటనే 100 కు లేదా భారత ఎన్నికల సంఘం ప్రవేశ పెట్టిన సివిజిల్ యాప్ ద్వార సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎఫ్ కమాండర్ రాకేష్ న్యాగి, పోలీస్ సిబ్బంది ఏఎస్ఐ సంపత్, కానిస్టేబుళ్లు మోహన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి



జనగామ జిల్లా/ రఘునాథపల్లి /( అక్షరం న్యూస్) నవంబర్ 2 : అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి విద్యుత్ ను అంతరాయం లేకుండా ప్రజలకు నిరంత రాయంగా అందించేందుకు కృషి చేయాలనీ ఎస్ ఈ వేణుమాధవ్ అన్నారు. గురువారం రఘునాథపల్లి సబ్ డివిజన్ పరిధిలో సిఎండి గోపాలరావు ఆదేశాల మేరకు విద్యుత్ ఉద్యోగులతో కలిసి సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు విద్యుత్ నిరంతరాయంగా అందించేందుకు ఉద్యోగులు పరస్పరం సహకారంతో పని చేయాలని అన్నారు. విద్యుత్ ఉద్యోగుల కృషి ఫలితంగా ట్రాన్స్ఫార్మర్ల ఫెయిల్యూర్స్ తగ్గాయని అన్నారు. విద్యుత్ బకాయిలు సకాలంలో వసూలు చేసి సంస్థ అభివృద్ధికి తోడ్పాటున అందించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఏ ఓ జయరాజ్, డి ఈ ఆపరేషన్స్ జనగామ లక్ష్మీనారాయణ్ రెడ్డి, ఏడిఈ టెక్నికల్ తిలక్, ఏడిఈ ఆపరేషన్స్ రఘునాథపల్లి మనోహర్ రెడ్డి, ఏ ఏ ఓ హనుమంతు, ఏ ఈ రాహుల్, సబ్ ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్ఎండి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన కమిషనర్



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 02 (అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లాలోని మానకొండూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గల ఎల్.ఎం.డి పోలీస్ స్టేషన్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ఆకస్మిక తనిఖీచేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గల సమస్యాత్మక, సున్నితమైన పోలింగ్ కేంద్రాల వివరాలు తెలుసుకున్నారు.గతంలో ఎన్నికల సమయంలో గొడవలు చేసిన లేదా అల్లర్లను సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసి ఓటర్లను ప్రభావితం చేసే వ్యక్తులపై పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని వారిని సంబంధిత అధికారుల ఎదుట బైండోవర్ చేయడంతో పాటు వారి కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. అనంతరం రేణికుంట టోల్ ప్లాజా వద్ద గల స్టాటిక్ సర్వేలెన్సు టీం ఆధ్వర్యంలో గల చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. విధుల్లో ఉన్న సిబ్బందికి పలు సూచనలు చేశారు.వాహన తనిఖీల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు.అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు.ఎట్టి పరిస్థితుల్లో ఏ వాహనాన్ని విడిచిపెట్టకుండా ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు.అక్రమ తరలింపులను గుర్తించినట్లయితే సీజ్ చేసే సమయంలో వీడియోగ్రఫీ చేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసిపి తాండ్ర కరుణాకర్ రావు, తిమ్మాపూర్ ఇన్స్పెక్టర్, ఇంద్రసేనారెడ్డి, ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## చెరువు శిఖం భూమిని కాపాడండి మహాప్రభో...

**- ఉప్పరపల్లి గ్రామస్తుల ఆవేదన...**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 2/అక్షరం న్యూస్:-కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలోని ఊర చెరువు శిఖం భూమి కబ్జా జరగకుండా కాపాడాలంటూ గ్రామస్తులు గురువారం నాడు ఆందోళనకు దిగారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శిఖం భూమిని గ్రామంలోని ఓ కుల సంఘం వారు కబ్జా చేయడానికి ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.శికం భూమి గ్రామానికి ఉపయోగపడాలే కానీ,ఒక కుల సంఘానికి ఎలా కేటాయిస్తారని నిలదీశారు.భూమి అన్యాక్రాంతం అవుతుందని రెవెన్యూ అధికారులకు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు.చెరువు శికం భూమిని అధికారులు ఎలా దారాదత్తం చేస్తారని ప్రశ్నించారు.చెరువు శిఖం భూములు వ్యవసాయానికి తప్ప ఎలాంటి నిర్మాణాలు చేయకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు స్పందించి ఉప్పరపల్లి గ్రామంలో గల శిఖం భూమిని అన్యాక్రాంతం కాకుండా కాపాడాలని ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మెట్టురవీందర్,యాస వెంకట్ రెడ్డి,ఏర్పుల శ్రీ నాథ్,కొమ్మనబోయిన రంజిత్,యానాల శ్రీనివాస్,యానాల భిక్షం,సోమసారయ్య,ఏర్పుల కొమురయ్య,ఏనుగుల మధుకర్,ఆవులసంతోష్,నవీన్, యాకాంబరం,ఆవుల నవీన్,రాకేష్ తోట బిక్షపతి,కెంచ స్వామి తదితరులు పాల్గొన్నారు....



## పట్టణ అభివృద్ధికిఎమ్మెల్యే చేసిందిశూన్యం

**కాంగ్రెస్ అభ్యర్థి : మదన్మోహన్**

కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 2/అ క్షరం న్యూస్: ఒక సంక్షేమ పథకాన్ని కూడా సరిగా అమలు చేయని ఎమ్మెల్యే జాజాల సురేందర్ కు ఓటు అడిగే అర్హత లేదని ఎ ల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మద న్మోహన్ అన్నారు గురువారం సాయంత్రం ఎల్లారెడ్డి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకు లు కార్యకర్తలతో కలిసి గాంధీ చౌక్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం గాం ధీజీ చౌక్ వద్ద ఏర్పాటుచేసిన సభలో మా ట్లాడుతూ ఎల్లారెడ్డి చుట్టుపక్కల ఉన్న కా మారెడ్డి గజ్వేల్ సిరిసిల్ల బాన్సువాడ నియో జకవర్గాలు ఎంతో వేగంగాఅభివృద్ధి చెందా యని ఎల్లారెడ్డి మాత్రం అభివృద్ధికి అమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ఆ పార్టీ అభ్య ర్థి జాజాల సురేందర్ ను ఎల్లారెడ్డి నియోజ కవర్గ ప్రజలు బంగాళాఖాతంలో కలపడం ఖాయమని అన్నారు. పోలీసులనుఅడ్డం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నా యకులను ఇబ్బందులకు గురి చేస్తే సహిం చేదిలేదని ఆయన హెచ్చరించారు.నెల రో జుల్లోఎమ్మెల్యే పదవిపోవడం ఖాయమని ఎల్లారెడ్డి ప్రజలు భారీ మెజారిటీతో తనను గెలిపిస్తారని ఆయన ధీమా వ్యక్తంచేశారు ఎల్లారెడ్డి పట్టణంలో కనీస వసతులు డ్రై నేజీ నిర్వహణ వ్యవస్థ సరిగ్గా లేదని ఎల్లా రెడ్డి పట్టణాన్ని ప్రత్యేక చొరవతో అత్యధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని ఈ సం దర్భంగా ఆయన హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే కు డబ్బు మీద ఉన్న ప్రేమ ఎల్లారెడ్డి పట్టణ అభివృద్ధిపై లేదని పేర్కొన్నారు ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్త లుపట్టణప్రజలుభారీసంఖ్యలోపాల్గొన్నారు

## అర్ధరాత్రి బ్రిడ్జి పైనుంచి దూకిన యువకుడు..

**కుటుంబ సమస్యల కారణమే అంటు వాట్సప్ లో స్టేటస్ పెట్టిన యువకుడు**

**రేణికుంట బ్రిడ్జి పై నుండి వాగులోకి దూకిన వైనం**



కరీంనగర్, తిమ్మాపూర్ నవంబర్ 02 (అక్షరం న్యూస్)

కుటుంబ సభ్యులు మందలించారని ఓ యువకుడు తిమ్మాపూర్ మండలంలోని రేణికుంట గ్రామం రాజీవ్ రహదారిపై ఉన్న బ్రిడ్జి పై నుండి బుదవారం రాత్రి సమయంలో మోయతుమ్మెద వాగు(బ్యాక్ వాటర్) లోని దూకి గల్లంతు కాగా అతడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గన్నేరువరం మండలం ఖాసీంపేట గ్రామానికి చెందిన సందెబోయిన లక్ష్మయ్య - మంజుల దంపతులకు అభిలాష్, శ్రీహర్ష ఇద్దరు కుమారులు. పెద్ద కుమారుడు అభిలాష్ (22) గతంలో ఉపాది కొసం దుబాయ్ వెళ్ళి వచ్చి ఇంటి వద్దే ఉంటున్నాడు.బుధవారం పోలం పనుల విషయంలో అబిలాష్ ను తండ్రి మందలించడంతో బుధవారం మద్యాహ్నం ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయలుదేరి తిమ్మాపూర్ మండలం కొత్తపల్లికి చేరుకున్నాడు.రాత్రి వరకు కొత్తపల్లిలోనే గడిపిన అభిలాష్ తన సెల్ ఫోన్లో నాకు ఎలాంటి ప్రాబ్లమ్స్ లేవని, లవ్ ఎఫైర్లు లేవని, అప్పులు కూడా లేవని, ఫ్యామిలీ ప్రాబ్లమ్స్ ఉన్నాయని అందుకే ఈ డిసీజన్ తీసుకుంటున్ననని ఫ్రెండ్స్, ఫ్యామిలీ ఫిల్ కావద్దని. చింటు మమ్మి, డాడి జాగ్రత్త బై అని స్టేటస్ పెట్టాడు.కొద్ది సేపటికే బుధవారం రాత్రి 10 గంటల సమయంలో అభిలాష్ తన వెంట తెచ్చుకున్న ద్విచక్ర వాహనాన్ని, తన చెప్పులను రేణికుంట బ్రిడ్జి వద్ద వదిలేసి బ్రిడ్జి పై నుండి మోయతుమ్మెద వాగులోనికి దూకాడు.బ్రిడ్జి పై నుండి వెలుతున్న ఓ వాహనదారుడు చూసి టోల్ గేట్ వారికి సమాచారం అందించాడు.వారు ఎల్ఎండి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఎల్ఎండి ఎస్సై ప్రమోద్ రెడ్డి వాగులో గల్లంతైన అభిలాష్ కోసం గజ ఈత గళ్ళతో గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి ఎక్కువ కావడం, మోయతుమ్మెద వాగులో భారీగా నీరు ఉండటంతో చీకటిలో గాలింపు చర్యలకు ఆటంకం కలిగింది.తిరిగి గురువారం ఉదయం నుండి రాత్రి వరకు కూడా గజ ఈతగాళ్ళతో గాలింపు చర్యలు చేపట్టినప్పటికి అభిలాష్ అచూకి లభించలేదు. తిరిగి శుక్రవారం తెల్లవారుజాము నుండే గాలింపు చర్యలు ప్రారంభించనున్నట్లు సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. అభిలాష్ అచూకీ లభించకపోవడంతో అతడి కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

## కాంగ్రెస్,బీజేపీ పార్టీల నుండి బి.ఆర్.యస్.పార్టీలోకి చేరికలు...

- **బి.ఆర్.యస్. పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ మాజీ వైస్ ఎంపీపీ.**
- **కాంగ్రెస్ పార్టీని నమ్మే రోజులు పోయాయి - ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.**



హనుమకొండ /పరకాల/ నవంబర్ 02, అక్షరం న్యూస్.

పరకాల నియోజకవర్గంలోని నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామంలో యాదవ సంఘంకు చెందిన కాంగ్రెస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బి.ఆర్.యస్.పార్టీ లోకి చేరడం జరిగింది. అదేవిధంగా పరకాల మండలం కామారెడ్డిపల్లి గ్రామంలోని కాంగ్రెస్ , బీజేపీ పార్టీ నుండి నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో వారి నివాసం నందు బి.ఆర్.యస్.లో చేరడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారి మాట్లాడుతూ బి.ఆర్.యస్.పార్టీ మీద ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని,కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అందించారని,మరోసారి కూడా ప్రజలందరూ బి.ఆర్.యస్.పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలన లో ఎదుర్కొన్న కష్టాలను తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల కష్టాలు తీర్చారని అన్నారు.పార్టీ లో చేరిన వారిలో కొంగంటి తిరుపతి ( మాజీ వైస్ ఎంపీపీ పరకాల) , సామాజి చంద్రమౌళి , కొంగంటి రవీందర్ ,సామాజి భాస్కర్ ,కొంగంటి రఘు , కొంగంటి పెద్ద సాంబయ్య , ధోనీకి రాజలింగం తదితరులు ఉన్నారు. కామరెడ్డిపల్లి నుండి చిర్ర సారంగపాణి ( సీనియర్ కాంగ్రెస్ లీడర్ ) , పిల్లల అనిల్ (ఓబీసీ బీజేపీ మండల నాయకులు) , సిహెచ్.రాజేందర్ ( బీజేవైయం గ్రామ పార్టీ అధ్యక్షుడు), యువకులు అజయ్, శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రవీణ్, అనిల్, జోగేశ్వర్, హరీష్, సునీల్, సాయి, శ్రీనివాస్, రమేష్,దహీం పాషా తదితరులు చేరారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బి.ఆర్.ఎస్.నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ ఉమ్మడి జిల్లాలో 10 నియోజకవర్గాల్లో ఎనిమిది స్థానాలు ఖరారు

- **పెండింగ్‌లో సంగారెడ్డి, సిద్దిపేట**
- **6 సీట్లు బీసీలకే.. విధాత, మెదక్ ప్రత్యేక ప్రతినిధి:**

మెదక్ బ్యూరో నవంబర్ 2( అక్షరం న్యూస్):

ఉమ్మడి మెదక్ జిల్లాలో బీజేపీ గురువారం ప్రకటించిన 3వ జాబితాలో 4 స్థానాలకు ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించింది. 10 అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను ఇప్పటివరకు 8 స్థానాలకు ఆపార్టీ అభ్యర్థులను ఖరారు చేసింది. ప్రకటించిన స్థానాల్లో బీసీలకు పెద్దపీట వేసింది. తాజా జాబితాలో జహీరాబాద్ - రామచంద్ర రాజనర్సింహ, నారాయణ్ ఖేడ్ - సీనియర్ జర్నలిస్ట్ సంగప్ప, ఆందోల్ - మాజీ మంత్రి బాబు మోహన్ ను ప్రకటించారు. మెదక్ నియోజకవర్గానికి బీఆర్ఎస్ నుండి నిజాంపేట్ జడ్పీటీసీ గా గెలిచిన పంజా విజయ్ కుమార్ ఇటీవల బీజేపీలో చేరారు. ఈటెల రాజేందర్ ద్వారా ఆయన మెదక్ టికెట్ సాధించారు. మహారాష్ట్ర మాజీ సీఎం అశోక్ చౌహాన్ ఇక్కడ ఆరుగురు అభ్యర్థులు పోటీ పడ్డా, చివరకు సీనియర్లను కాదని ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన విజయ్ కుమార్ కు బీజేపీ అధిష్టాన వర్గం టికెట్ కేటాయించింది. మెదక్ నియోజకవర్గంలో అత్యధికంగా ముదిరాజ్ లు ఉండడం, బీఆర్ఎస్, కాంగ్రెస్ లో ఓసీ వర్గానికి చెందిన పద్మా దేవేందర్ రెడ్డి, రోహిత్ రావు పోటీ చేస్తుండడంతో, బీజేపీ పంజా విజయ్ కుమార్ వైపే మొగ్గుచూపింది. మెదక్ స్థానం నుంచి మాజీ మంత్రి కరణం రాంచందర్ రావు కోడలు పరిణిత, నందు జనార్ధన్ రెడ్డి, నందా రెడ్డి, న్యాయవాది రాజశేఖర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ ఆశించారు. ఇదిలా ఉండగా పంజా విజయ్ కుమార్ బీఆర్ఎస్ లో ఎమ్మెల్సీ షేర్ సుభాష్ రెడ్డి వర్గంగా కొనసాగారు. ఇటీవల బీజేపీలో చేరారు.




ఇప్పటి వరకు 8 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ఖరారు చేయగా, అందులో 6 సీట్లను అత్యధికంగా బీసీలకు కేటాయించింది. 2 జహీరాబాద్ ఎస్సీ, రామచంద్ర నర్సింహ, ఆందోల్ ఎస్సీ - మాజీ మంత్రి బాబు మోహన్ కు కేటాయించారు. గజ్వేల్ లో సీఎం కెసిఆర్ పై ఈటెల రాజేందర్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. దుబ్బాక సిట్టింగ్ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ పడుతున్నారు. పటాన్ చెరువు కు మాజీ ఎమ్మెల్యే నందీశ్వర్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గానికి మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్, మెదక్ కు పంజా విజయ్ కుమార్, నారాయణ్ ఖేడ్ లో సంగప్పకు కేటాయించారు. ఇంకా సిద్దిపేట, సంగారెడ్డి లో బీజేపీ అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది.

నాలుగు కొత్త ముఖాలు జిల్లాలో బీజేపీ ప్రకటించిన 8 మంది అభ్యర్థుల్లో నలుగురు అభ్యర్థులు అసెంబ్లీకి పోటీలో మొదటి సారి బరిలోకి దిగుతున్నారు. మురళి యాదవ్, సంగప్ప, పంజా విజయ్ కుమార్, రామచంద్ర రాజనర్సింహ తొలిసారి అసెంబ్లీ బరిలో ఉంటున్నారు. ఈటెల రాజేందర్, బాబూమోహన్, రఘునందన్ రావు, నందీశ్వర గౌడ్ అసెంబ్లీలో అడుగు పెట్టిన కొత్త వ్యక్తులనే రంగ్లోకి దించారు.

# రఘునాథపల్లిలో గడప-గడపకు కాంగ్రెస్ విస్తృతంగా ప్రచారం



జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్) నవంబర్ 2 :

రఘునాథపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగాగడపగడపకు సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాలను విస్తృతంగా ప్రచారం చేశారు స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇంద్రను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు మాట్లాడుతూ దళితుల పక్షపాతి అని చెప్పు కునే బిఆర్ఎస్ ఎమ్మెల్యే మండల కేంద్రంలో ఎంతోమ ంది అర్హులైన దళితులు ఉండగా కేవలం బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులకు మాత్రమే దళిత బంధువులు ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని అన్నారం. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ పథకాలు అందుతాయని అన్నారు, మండల కేంద్రంలోని చుట్టుపక్కల గ్రామాల యువకులు ఉపాధి లేక పట్టణానికి రోజువారి కూలీ పనిచేయటానికి వెళ్తున్నారు తెలంగాణ వస్తే వారి బతుకులు బాగుపడతాయని ఆశపడ్డారు కానీ వారికి నిరాశ ఎదురయింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అసంఘటిత కార్మికులకు లబ్ధిచేకూర్చే విధంగా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు .ఈ కార్యక్రమంలోరఘునాథపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి , ఎంపీటీసీ పేర్నే ఉషా రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఇబ్రహీం పాష, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నీలం యువరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మినుముల వెంకటరెడ్డి, మినుముల యాదవ రెడ్డి,గ్రామ పార్టీ అధ్యక్షుడు కదారి రవి, పాష,రంగు రాజు, గుండె వెంకటయ్య,దినేష్ ఎడ్లఅజయ్, అభినవ్, శాగ శ్రీనివాస్, షాద కుమార్ ,కదారి ఐల మల్లేష్ ,కదారి ఐలయ్య, కదారి అఖిల్, సింగారపు యాదగిరి, కొయ్యడి ఇస్తారి, కదారి ఆంజనేయులు, కదారి ఆంజనేయులు ,బొట్ల చంద్రయ్య, ఆరూరి గాలయ్య, షాగా మహేష్, నీలంలడ్డు కుమార్, కదారి కుమార్, గొల్లూరి సంపత్, వాతల మనోజ్, నాలికపల్లి గణేష్, తిప్పారపు సాయికిరణ్, ఆదిత్య కనుకుంట్ల సుమన్ గ్యార కార్తీక్ వాతల సందీప్ ఊరేగి ఉదయ్ చింతా మహేందర్, భామండ్ల పెల్లి మనోజ్, బిర్రు సాయికిరణ్,బిర్రు శశికిరణ్,గొల్లూరి రాజు,కనకం నితిన్,బిర్రు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పది సంవత్సరాలుగా దాడులకి గురవుతున్న కుటుంబానికి ప్రాణహాని..





**ఐపియస్ అధికారి అండగా ఉంటాను అని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది**

గద్వాల్ జిల్లా/రాజోలి మండలం/నవంబర్02/అక్షరం న్యూస్:-మండల పరిధిలోపది సంవత్సరాలుగా దాడుల కి గురవుతున్న కుటుంబానికి ప్రాణహాని ఐపియస్ అధికారి అండగా ఉంటాను అని హామీ ఇచ్చినట్లు తెలుస్తోంది. అనంతరం జోగులాంబ గద్వాల జిల్లా పెద్ద తండ్రాపాడు గ్రామానికి చెందిన వృధా దంపతులపై పలుమార్లు దాడులు చేసిన పట్టించుకోని అధికారుల పై గద్వాల జిల్లా నూతన ఎస్పీ రితిరాజ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

అలగే విచారణ చేపట్టి జరిగిన సంఘటనల ఆధారంగా అన్ని రకాల చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

వివరాల్లోకి వెళితే రాజోలి మండలం పెద్ద తాండ్రపాడు గ్రామానికి చెందిన జాషువ జెయమ్మ అనే దంపతులపై అదే గ్రామానికి చెందిన చిన్న మరేన్న సుధాకర్ కుటుంబీకులు మరియు దొరబాబు భీమన్న అనోక్ అనే వ్యక్తులు అనేక సార్లు దాడులు చేసి అరాచకాలకు పాల్పడిన దుండుగులను అరెస్ట్ చేయాలని ఉన్నత అధికారులుకు అనేక సార్లు మొరపెట్టుకున్నా విశయం నాడు పత్రికలు మీడియా ఛానెల్ ద్వారా ప్రచురించిన ప్రస్తావన విదితమే, అయిన కూడా నిందితులను సిక్షలు విధించక పోవడంతో తమకు న్యాయం జరగక పొగ వారి కుటుంబానికి రక్షణ కల్పించాక పోవడంతో ఈ మధ్య కాలంలో జాషువ కుమారుడు సందీప్ అనే ఇద్దరు వ్యక్తులపై పొలంలో కాపు కాసి అతి దారుణంగా కర్రలతో ఆయుధాలతో దాడి చెసి హత్యచేసెందుకు ప్రయత్నించారు.

ఇలా అనేక సార్లు దాడులు జరిగిన పలు మార్లు స్థానిక అధికారులకు పై అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోక పోవడంతో అలాగే ఈ అమాయక వృధా దంపతులకు ఎవరు అండగా లేకపోవడంతో గతంలో 26/6/2020 తేదిన విరి ఇంటి స్థలం పై దాడి చేసి అక్కడ బౌండరీ వేసిన సిమెంట్ స్థంబాలు ఇనుప తీగలను ధ్వంసం చేసి వీరిని తీవ్రంగా గాయపరిచారు. సిసి నెంబర్ 81/2020 పిట్టీ కేసు నమోదు చేశారు. అలాగే 24/7/2020,తేదిన పొలంలో వేసిన పంట చెరిపి దాడి చేయగా 66/2020 ట్రేస్ పాస్ కేసు నమోదు చేశారు. వీరిపై ఇన్ని కేసులు వున్నప్పటికీ వారిని అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపక పోవడంతో ఇంకా రెచ్చిపోయిన దుండుగులు చివరికి తండ్రి కొడుకులను 12/9/2023 తేదిన హత్య చేసేందుకు ప్రయత్నం చేశారు. ఎఫ్ఐఆర్ నెంబర్ 7/9/2023.నమోదు చేశారు. అయిన కూడా నేటికీ ఆ కుటుంబాన్ని వదిలిపెట్టం పొలంలోకి వస్తె ఈ సారి నరికి చాంపుతం అంటూ వారి పొలాలు సాగు చేసేందుకు ట్రాక్టర్ లను మనుషలను పంపకుండా బెదిరింపులకు పాల్పడుతున్నారు నేటికీ వారి పొలాలు బీడు గా మారి భయంతో బిక్కు బిక్కు మంటూ బ్రతుకుతున్నారు.

వీరిపై దాడి చేసే వ్యక్తులకు గత నేర చరిత్ర కలిగి వుంది అందుకే విరు కబ్జాలకు పాల్పడుతూ దాడులు చేస్తున్నారు. భర్తను కన్న కొడుకుని కళ్ళ ముందే కొట్టి దాడి చేసిన సంఘటన చూసిన జేయమ్మ,భయంతో గుండె దడతో తల్లడిల్లి చావుబతుకుల మధ్య హాస్పిటల్ తల్లడిల్లుతుంది. ఐదు సెంట్ల భూమి కోసం అక్రమంగా కబ్జా చేసుకునేందుకు. తెల్ల కాగితాలపై విరి సంతకాలు పోర్జరి చేసి నకిలీ పత్రలు సృష్టించి ఇంత దారుణంగా దాడులు చేస్తున్నారు.

50 ఏళ్లుగా సాగు చేసుకుంటన ఈ కుటుంబంపై పలుమార్లు దాడి చేసిన వ్యక్తులపై పిర్యాదు చేసిన కేసులు నమోదు కాకుండ లోకల్ రాజకీయ నాయకుల అండతో తప్పించుకుంటూ పదే పదే దాడులు చేస్తున్నారు. 15/4/2019 తేదిన వృధా దంపతులపై తీవ్రంగా కొట్టి రక్త గాయాలు అయినట్టు మెడికల్ సర్టిఫికెట్స్ ఉన్నపటికీ కేసు నమోదు చేయలేదు. 20/11/2022.తేదిన ట్రాక్టర్ తో పంట చెరిపి జాషువ ను ఊరులో నడి రోడ్డు మీద అందరూ చూస్తుండగా ఇదే వ్యక్తులు దాడి చేశారు. అప్పుడు పిర్యాదు చేసితే ఇచ్చిన అక్నాలెడ్జ వెంట్. నెంబర్. %GW/RAJ,JBGL% /20112200231 మళ్ళీ 28/05/2023. తేదిన జాషువ ను పొలంలో కొట్టాగ అక్కడ వున్న మహిళ కూలీలు విడిపించారు అతని వెన్నెముకకు దెబ్బతగిలి నట్టు మెడికల్ సర్టిఫికెట్స్ ఇచ్చారు అలాగే వారు చేసిన పిర్యాదు అక్నల్జ మెంట్నెం బర్. %JW/RAJ.. JBGL%/28 0523/ 00100. ఇన్ని దాడులు చేసిన విటిపైన ఒక్క కేసు కూడా నమోదు కాలేదు, వీరికి ప్రైవేట్ కేసులు వేసుకునే శక్తి లేదు అవగాహన లేదు. ఇన్ని దాడులు జరిగిన విచారణ చేస్తూ వీరికి జరిగిన నష్టం సృష్టంగ తెలిసినప్పటికీ కూడా రాజకీయ వత్తులకు లొంగీ గట్టి కేసులు కట్టలేదు ఒక వేళ కట్టిన అవి పిట్టి కేసులు కట్టడం వల్ల చట్టాలు చుట్టలుగా వాడుకుంటూ ఈ కేసులు మాకు ఏమి కావు అంటూ అమాయక కుటుంబంపై అనేక సార్లు దాడులకు పాల్పడి అరాచకం సృష్టిస్తున్నారు. విరు పడుతున్న కష్టాలు బాధలు వర్ణతితం. ఆ క్రూర రాక్షసుల బయనికి ఊరులో ఒక్కరూ కూడా బాధితులకు సపోర్ట్ చేయడం లేదు,కనీసం సాక్ష్యం చేపెందుకు కూడా ముందుకు రావడం లేదు అందుకే పోలీస్ వ్యవస్థ ఆ కుటుంబానికి రక్షణ గా నిలిచి న్యాయపరంగా కాకుండా అక్రమంగా దాడులు చేసిన వ్యక్తులు మళ్ళీ స్థలం పొలం లోకి వెళ్లకుండా వారి పై నమోదు అయిన కేసుల ఆధారంగా బైండవర్ కేసులు నమోదు చేసి హత్య ప్రయత్నం చేసిన నేరస్తులను 307 సెక్షన్ కింద రిమాండ్ కు పంపాలి రౌడీ షీట్ ఓపెన్ చేయాలి లేదంటే ఎన్నికల సమయం లో గ్రామం లో మరొకసారి పెద్ద యెత్తున దాడి చేసే అవకాశం ఉందని అని ప్రాణ బయంతో ఎస్పీ గారికి ఆ కుటుంబ సభ్యులు పిర్యాదు చేశారు.వెంటనే స్పందించిన ఎస్పీ. రితిరాజ్ మరియు డిఎస్పి వెంకటేశ్వర్లు విచారణ చేసి తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామూ అలాగే ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## జఫర్‌గడ్ మండల ఎన్నికల సమన్వయ కమిటీ...

**- కన్వీనర్ గా తీగల కరుణాకర్ రావు...**



జనగామజిల్లా/జఫర్‌గడ్/ నవంబర్02/అక్షరం న్యూస్: భారత రాష్ట్ర సమితి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ మండల ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్లను బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి గురువారం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఇందులో భాగంగా జఫర్‌గడ్ మండలం ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ గా క్లస్టర్ ఇంచార్జి, పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ రావును నియమించారు.ఈ సందర్భంగా పిఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్ మాట్లాడుతూ..స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడానికి కృషి చేస్తానని తెలిపారు.నాపై నమ్మకంతో నాకు జఫర్ గడ్ మండలం ఎన్నికల సమన్వయ కమిటీ కన్వీనర్ గా నియమించిన బీఆర్ఎస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి,నా నియామకానికి సహకరించిన జఫర్ గడ్ ముఖ్య నాయకులకు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జఫర్ గడ్ బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి...

**- పిఎసిఎస్ సీఈవో బాలస్వామి..**



బచ్చన్నపేట/నవంబర్02/ అక్షరం న్యూస్:

ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని బచ్చన్నపేట పిఎసిఎస్ సిఈఓ బాలస్వామి అన్నారు. గురువవారం బచ్చన్నపేట మండలంలోని కేసిరెడ్డిపల్లిలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఈవో అజయ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏ గ్రేట్ వరి ధాన్యాన్ని క్వింటాకు గరిష్టంగా రూ.2203, కనిష్టంగా రూ.2183 అందిస్తోందన్నారు. వ్యాపారులు దళారులను నమ్మి మోసపోకుండా రైతులు తమ ధాన్యాన్ని కేంద్రాల్లోనే విక్రయించాలని కోరారు. నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ఇమ్మడి యాకమ్ రెడ్డి, భాస్కర్ గౌడ్, రమేష్ గౌడ్, అజయ్ రెడ్డి, మల్లవరం ఎల్లారెడ్డి, బాపిరాజు, చల్ల అనిల్ రెడ్డి, బందేల లింగారెడ్డి, సుదర్శన్ రెడ్డి, మల్లారెడ్డి, బద్దిపడగ వేణు, రిక్కల బాల నరసింహారెడ్డి, ఇమ్మడి మహేందర్ రెడ్డి, చల్ల నర్సిరెడ్డి హమాలీ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బీజెపిని నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

**కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న బిజెపి మండల ప్రధాన కార్యదర్శి :కుర్మ సాయిబాబా**



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 2/అక్ష రం న్యూస్: బీజేపీ మండలప్రధాన కార్యద ర్శి కుర్మ సాయిబాబా ఎల్లారెడ్డి పిఏసీఎస్ డైరెక్టర్ నాగంగోపికృష్ణ మాజీ సర్పంచ్ కుర్మ పాపయ్య లతో కలిసి గురువారం బీజెపి పార్టీని వీడి సుమారు 500 మంది తన అ నుచరులతో ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రె స్ అభ్యర్థి మదన్ మోహన్ రావు సమక్షం లో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు వీరికి కాంగ్రెస్ కండువా కప్పి సాధారణంగా ఆయన పార్టీ లోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ బీఆర్ఎస్ పార్టీలు ఒ క్కటేనని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో దోచు కోవడంతప్ప అభివృద్ధి సాధించిందేమీలే దని అన్నారు ఎమ్మెల్యేజాజల తన స్వంత లాభం కోసమే బిఆర్ఎస్ పార్టీలో చేరారని తన సొంత ఆస్తులు పెంచుకొన్నారే తప్ప నియోజకవర్గ ప్రజలను ఏనాడు పట్టించు కోలేదని కాంగ్రెస్ అభ్యర్థి మదన్ మోహన్ ను గెలిపిస్తే నియోజక వర్గం రాష్ట్రంలోనే నెంబర్1గా నిలుస్తుందనిఅన్నారు కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి నియోజకవర్గ అభ్యర్థి మద న్ మోహన్ మాట్లాడుతూ ఎమ్మెల్యే తన స్వార్థం కోసం ఆలోచించే వ్యక్తి తప్ప జ నాలకోసం పరితపించే నాయకుడు కాదని బీఆర్ఎస్ బీజేపీ కలిసి జనాలను మోసం చేస్తున్నాయనిఅన్నారు.కాంగ్రెస్ పార్టీ అధి కారంలోకి వచ్చిన వెంటనే కర్ణాటక తరహా లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలుతదితరు లు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ పార్టీలోకి యువకుల భారీ చేరికలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 2/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మునిసిపల్ పరి ధిలోని 4వ వార్డ్ బాలాజీనగర్ తండా 10 వ వార్డ్ మరియు అడవి లింగాల గ్రామాని కి చెందిన సుమారు100 మంది యువకు లు గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో కి చేరారు ఎమ్మెల్యే బీఆర్ఎస్అభ్యర్థిజాజా ల సురేందర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జాజాల సు రేందర్ స్థానికంగా ఉండి ఆయన చేపడు తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై బీ ఆర్ఎస్ పార్టీ లోకి చేరినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ కుడు ముల సత్యనారాయణ జడ్పిటిసి ఉషా గౌ డ్ టిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకుడు మార్కెట్ కమిటీ డైరెక్టర్ వహబ్ తదితరు లు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొ న్నారు.

# బీఆర్ఎస్ పార్టీ ప్రచార హెూరు ఏజెన్సీలో జోరందుకుంది

**ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతికి అడుగడుగునా బతుకమ్మలతో మహిళలు ఘన స్వాగతం..**



ములుగు జిల్లా/ ఏటూరునాగారం/నవంబర్ 2/అక్షరం న్యూస్

బీఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన గ్రామస్తులు పార్టీ కండువా కప్పుకుని పార్టీలో చేరి ప్రచారంలో పాలుపంచుకుంటున్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం డివిజన్ పరిధిలోని రోహిర్, శంకరాజుపల్లి, ముళ్లకట్ట, రాంపూర్, చల్పాక తదితర గ్రామాలలో ప్రచారాలు నిర్వహించిన ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతికి మహిళలు బతుకమ్మలతో ఎదురై ఘన స్వాగతం పలికారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన యువకులు పార్టీ కండువా కప్పుకొని పార్టీలో చేరి ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి వెంట ఇంటింటి ప్రచారంలో కదం తొక్కుతున్నారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగజ్యోతి మీడియాతో మాట్లాడుతూ.. ఏటూరునాగారం మండలంలోని ఏజెన్సీ గ్రామాలలో ఏ గ్రామానికి ప్రచారానికి వెళ్లిన అడగనా మహిళలు బతుకమ్మలతో ఎదురై ఘన స్వాగతం పలుకుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ యే ముఖ్యమంత్రి అవుతాడని వీర తిలకం దిద్దుతూ విజయకేతనం ఎగరవేస్తున్నారన్నారు. ప్రచారంలో ఇంటింటికి తెలుసుకున్న సమస్యలను ఏ విధంగా పరిష్కరించాలో రెండు దఫాలు ఎమ్మెల్యే గా చేసిన సీతక్క ఏమి చేయలేదని ప్రజల నుండి వివక్షత ఎదురవుతుందన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా పని చేసి ఇంకా నాకు చేత కావట్లేదు నేను ప్రతిపక్షంలో ఉన్న అంటూ ఏదైనా ప్రభుత్వం చేసిన పని అయితే దానిని తన ఖాతాలో వేసుకోవటం ఏదైనా పని జరగకపోతే ప్రభుత్వం తప్పిదమని ఆరోపించడం పరిపాటన్నారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తానని గ్రామాలలోని ప్రజలు హామీ ఇస్తున్నారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో బీఆర్ఎస్ ప్రభుత్వం పెట్టిన పథకాలను వివరించారు. తెలంగాణ రాక ముందు బీఆర్ఎస్ పార్టీ నుండి జడ్పిటిసి, ఎంపీటీసీలను గెలిపించిన ఘనత ఏటూరునాగారం ప్రజలకు ఉందన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఏటూరునాగారం మండలం నిజంగా కంచుకోటన్నారు. ఈ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అధికార యంత్రాంగాన్నంత అందుబాటులో ఉంచుతూ 15 రోజులపాటు దగ్గరుండి నిత్యవసర సరుకులు అందించి ఆర్థికంగా బాగోగులు చూసుకున్నారన్నారు. ఏటూరునాగారం ప్రజలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న పథకాలను గుర్తించి అభివృద్ధికి బాటలు వేస్తారన్నారు. నవంబర్ 30వ తారీఖున నాలుగు గంటల లోపు మీ అమూల్యమైన ఓటును కారు గుర్తుకు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు. మూడు మండలాల ఇంచార్జ్. మెట్టు శీను. జిల్లా కో ఆప్షన్ సభ్యురాలు. వలియాబి సలీం. మండల అధ్యక్షుడు గడదాసు సునీల్. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు. కర్ర రవీందర్. కూనూరు మహేష్. ఏటూరునాగారం ఎంపీపీ విజయ. తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో బిఆర్ఎస్ షాక్



ఖమ్మం జిల్లా /ఖమ్మం టౌన్ / నవంబర్ 2 అక్షరం న్యూస్ :/

ఖమ్మం లో బిఆర్ ఎస్, షాక్ తగిలింది. ఖమ్మం నగర తొమ్మి దోవ డివిజన్ బిఆర్ యస్ కార్పొరేటర్ జాన్ బి,నాగుల్ మీరా ఖమ్మం అసెంబ్లీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ జాన్ బి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో మైనార్టీలకు న్యాయం జరగలేదు అని అన్నారు. తుమ్మల గెలుపు కోసం శక్తివంచన లేకుండా పనిచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మరియు నగర అధ్యక్షుడు మహమ్మద్ జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

**తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**



కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 02,/ అక్షరం న్యూస్

ఎన్నికల నియమ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోబడునని తిమ్మాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. చిగురుమామిడి మండలం బొమ్మనపల్లి గ్రామంలోని దర్గా వద్ద ఎన్నికల నియమావళి పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఎలక్షన్ కోడ్ అమలులోకి ఉన్నందున రాజకీయ పార్టీలు ప్రజలు ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రవర్తించిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎన్నికలు అయ్యేంతవరకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేసులపాలై ఇబ్బందులు కావద్దని తెలిపారు. 2023 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై బి రాజేష్, పోలీస్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలి




కరీంనగర్ /చిరుమామిడి/ నవంబర్ 02 /అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీమండల ప్రధాన కార్యదర్శి, ఇందుర్తి గ్రామ ఎన్నికల ఇంచార్జ్ మంకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయగా సమావేశానికి ముఖ్య అతిథులుగా టిఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు మామిడి అంజయ్య, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత హాజరై వారు మాట్లాడుతూ... ప్రతి కార్యకర్త ఒక సైనికుడు వలె పనిచేసి శాసనసభ ఎన్నికల్లో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు అన్నారు. గ్రామ సమన్వయ కమిటీ బూత్ అధ్యక్షుల తో సమావేశం ఏర్పాటు చేసి, శనివారం ఇందుర్తి గ్రామంలో జరిగే ఎమ్మెల్యే సతీష్ కుమార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి సభ్యులు సాంబారి కొమురయ్య, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్.కె సిరాజ్, ఉప సర్పంచ్ తోట సతీష్ రైతు బందు సమితి సభ్యులు చింతపుల అంజయ్య, మాజీ ఎంపీటీసీలు ఆకుల మొగిలి, వార్డు సభ్యులు చెల్పూరి విష్ణుమాచారి, సుధగొని శ్రీను, ఆకుల శ్రీను , నాయకులు మారెళ్ళ చంద్రయ్య, కుట్ల చంద్రయ్య,అందే పోచయ్య, కంది రాజశేఖర్ రెడ్డి, భీమర లక్ష్మణ్,అందే పరుశురాములు బుర్కి ప్రభాకర్, సుతారి రవి, మమత, అంబటి మోహన్, తిరుపతి, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పార్టీలకు పాతరా...జంపింగ్ ల జాతరా...!!

- **జంపింగ్ లీడర్ల తీరుపై జనం ఉమ్మేస్తున్న వైనం...**
- **స్వలాభం కోసం పార్టీలు మారుతూ.. విలువలు కోల్పోతున్న నాయకులు...**
- **పూటకో పార్టీ మారుతూ.. తెగ హల్ చల్ చేస్తున్న కొందరు లీడర్లు...**
- **జంపింగ్ లీడర్లతో ఓటు బ్యాంకు పెరుగుతుందనీ భావిస్తున్న ఆయా పార్టీలు...**
- **పార్టీలు మారే లీడర్లు చెబితే మేమెట్ల ఒట్టేస్తం అని ఫుల్ క్లారిటీతో ఉన్న జనం...**
- **విద్యా,వైద్యం పూర్తిస్థాయిలో ఉచితమంటున్న పార్టీ వైపు మొగ్గు చూపుతున్న ప్రజలు...**



మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 2/అక్షరం న్యూస్:-నమ్మిన సిద్ధాంతాలు.. రాజకీయ విలువలు.. ఆత్మాభిమానంతో కూడుకున్న దృక్పథాన్ని రాజకీయ నాయకులు వదిలేస్తున్నారు. స్వలాభం,అధికారం,డబ్బే పరమావధిగా పార్టీలు మార్చుతూ తమ వ్యక్తిగత విలువలను దిగజార్చుకుంటున్నారు. కప్పల తక్కెడను మరిపిస్తూ రోజుకొక పార్టీలోకి జంప్ అవుతున్నారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో కొనసాగిన పార్టీ ఫిరాయింపులు ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో సైతం కొనసాగుతున్నాయి. ఈ నెల రోజుల వ్యవధిలో సుమారు వెయ్యి నుంచి రెండు వేల మంది కేసముద్రం మండలంలో పార్టీలు మారారు. సేవా దృక్పథంతో రాజకీయాల్లోఉన్నామంటూనే అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారం కోసం పార్టీ మార్చాలని ఏనాడు ఆలోచనచేయని నాయకులు ఎన్నికల నేపథ్యంలో వ్యక్తిగత లబ్ధికే పెద్దపీత వేస్తూ పార్టీలను ఫిరాయిస్తున్నారు. కాంగ్రెస్,బిజెపి,బిఆర్ఎస్ పార్టీలలోనీ నాయకులు ఓ పార్టీ నుండి మరోపార్టీలోకి వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం జంపింగ్ లకు పాల్పడుతున్నారు. మరికొందరునాయకులైతే పొద్దున ఒక పార్టీలో,మధ్యాహ్నం ఒక పార్టీలో,రాత్రికి ఒక పార్టీలో తిరుగుతూ హల్చల్ చేస్తున్నారు. మండల కేంద్రంలో, గ్రామాల్లో నాయకులు చెప్పినవారికే ఓటు వేయాలనే పరిస్థితులు కనిపించవు కాని నాయకులను తమ పార్టీలో చేర్చుకుంటే గ్రామాల్లో ఒక చర్చ ప్రారంభమవుతుందన్న ఆలోచనతో పలు పార్టీల నాయకులు ఇలా కప్పదాట్లు వేస్తున్న నాయకులకు ప్యాకేజీలు సమర్పించుకుంటున్నారు. డబ్బులు,పదవులు ఎరవేసుకుంటూ ఆపరేషన్ ఆకర్ష్ నిర్వహిస్తున్నారు. దీంతో ప్రధాన పార్టీల్లో రోజు వందల సంఖ్యలో నాయకులు చేరుతున్నట్లు ఆయా పార్టీల నాయకులు ప్రకటించుకోవడమే గాక

కండువాలు తెగ కప్పేస్తున్నారు. ప్రాంత అభివృద్ధిని గాలికి వదిలేసి వ్యక్తిగత లబ్ధికోసమే పార్టీలు మారుస్తున్న నాయకుల తీరును ప్రజలు ఒక కంట కనిపెడుతూనే ఉన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత బలమైన ఆయుధమైన ఓటుతో ఇలాంటి నాయకులకు తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధమవుతున్నారు. ఎన్నికల మేనిఫెస్టో లో విద్యా వైద్యం పూర్తిస్థాయిలో ఉచితంగా అందిస్తామని చెబుతున్న ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది..

# ప్రపంచకప్‌లో భారత్ మరో ఘన విజయం

- **ముంబై వన్డేలో శ్రీలంకపై 302 పరుగులతో గెలుపు**
- **భారత్ బౌలర్ల ధాటికి కుప్పకూలిన లంక బ్యాటర్లు**
- **ఛేదలనో చతికిల పడి కుప్పకూలిన లంక**
- **వరుసగా ఐదుగురు బ్యాటర్లు డకౌట్**



ముంబై,నవంబర్2అక్షరం న్యూస్

వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా జోరు కొనసాగించింది. శ్రీలంకతో జరిగిన వన్డేలో శ్రీలంక బొక్కబోర్లా పడింది. 357 పరుగుల భారీ ఆధిక్య స్కోరును ఛేదించే క్రమంలో శ్రీలంక బ్యాటర్లు కుప్పకూలారు. కేవలం 55 పరుగులకే కుప్పకూలింది. భారత బౌలర్ల ధాటికి ఒక్కొక్కరే పెవిలియన్ చేరి, చెత్త రికార్డును మూటకట్టుకున్నారు. దీంతో వరుసగా ఏడో మ్యాచ్‌లోనూ గెలిచి అధికారికం గా సెమీస్ బెర్త్ ఖరారు చేసుకుంది. దీంతో వరుసగా వన్డే ప్రపంచకప్‌లలో నాలుగోసారి సెమీస్‌లో అడుగు పెట్టింది. 2011, 2015, 2019 ప్రపంచకప్‌లలోనూ సెమీస్ చేరిన భారత్.. ఇప్పుడు 2023లోనూ సెమీస్ బెర్త్ కైవసం చేసుకుంది. గురువారం ముంబై వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో 302 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. 358 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకను టీమిండియా బౌలర్లు హడలెత్తించారు. ఆసియా కప్ ఫైనల్‌ను రిపీట్ చేశారు. బుమ్రా తొలి బంతికే వికెట్ తీయగా మరో ఎండ్‌లో సిరాజ్ ఆసియా కప్ ప్రదర్శనను రిపీట్ చేశాడు. వీళ్లిద్దరికి మహ్మద్ షమీ కూడా తోడవ్వడంతో శ్రీలంక పరిస్థితి దారుణంగా తయారైంది. ఈ ప్రపంచకప్‌లో ఆడుతున్న మూడో మ్యాచ్‌లోనే షమీ 5 వికెట్లతో చెలరేగడంతో 19.4 ఓవర్లలోనే 55 పరుగులకు ఆలౌటైంది. ముఖ్యంగా శ్రీలంక బ్యాటర్లలో ముగ్గురు మాత్రమే డబుల్ డిజిట్ స్కోరు చేశారు. బౌలర్ కాసున్ రజిత (14) చేసిన పరుగులే అత్యధికం కావడం గమనించాల్సిన విషయం. బౌలర్ మహీష్ తీక్షణ 12 పరుగులు, ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్ 12 పరుగులు చేశారు. మొత్తం ఐదుగురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. ఓపెనర్లు నిశాంక, కరుణరత్నె అయితే గోల్డెన్ డకౌట్ అయ్యారు. అంతకుముందు టీమిండియా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 358 పరుగుల టార్గెట్‌ను ఉంచింది.

వన్డే ప్రపంచకప్ ఆసక్తికరంగా సాగుతోంది. ముఖ్యంగా టీమిండియా జోరుతో కనిపిస్తోంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో విజయాలు సాధించిన రోహిత్ సేన గురువారం ముంబై వేదికగా శ్రీలంకతో జరుగుతున్న మ్యాచ్‌లోనూ విజయం దిశగా సాగుతోంది. 358 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంకకు టీమిండియా బౌలర్లు చుక్కలు చూపించారు. దీంతో ఓపెనర్లు నిశాంక, కరుణరత్నె ఇద్దరూ పరుగుల ఖాతా తెరవకుండానే పెవిలియన్ బాట పట్టారు. ఈ క్రమంలో ఈ మ్యాచ్‌లో శ్రీలంక చెత్త రికార్డు సాధించింది. వన్డేల్లో ఓ ఇన్నింగ్స్‌లో గోల్డెన్ డక్ అయిన 4వ జంటగా నిశాంక-కరుణరత్నే జోడీ నిలిచింది. గతంలో జింబాబ్వే ఓపెనర్లు పీట్ రింకే-టెర్రీ డఫిన్ 2006లో వెస్టిండీస్‌పై గోల్డెన్ డకౌట్ అయ్యారు. అలాగే శ్రీలంక ఓపెనర్లు తిరుమన్నె-దిల్షాన్ 2015లో ఆఫ్ఘనిస్తాన్‌పై గోల్డెన్ డకౌట్ అయ్యారు. దీంతో ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచారు. న్యూజిలాండ్ ఓపెనర్లు మార్టిన్ గప్తి?ల్, కొలిన్ మున్రో 2019లో వెస్టిండీస్‌పై గోల్డెన్ డకౌట్ కావడంతో మూడో స్థానంలో కొనసాగుతున్నారు. తాజాగా టీమిండియాపై శ్రీలంక ఓపెనర్లు నిశాంక-కరుణరత్నె కూడా గోల్డెన్ డకౌట్ అయ్యారు. అంతకుముందు టీమిండియా టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 357 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 358 పరుగుల టార్గెట్‌ను ఉంచింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609